
సూక్తులు

# లోకోక్తి ముక్తావళి అను తెలుగు సామెతలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్ధికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# లోకోక్తి ముక్తావళి

అను

# తెలుగు సామెతలు

( షుమారు 3400 )


సంపాదకులు:

**విద్వాన్ పి. కృష్ణమూర్తి**

ఆంధ్రోపాధ్యాయుడు: వెస్లీ బాలికోన్నత పాఠశాల

సికిందరాబాద్, (దక్కన్)



ప్రకాశకులు:

ది మోడరన్ పబ్లిషర్సు (రిజిష్టర్డు)

తెనాలి

1955

# విన్నపము

"సామెతలు ప్రసంగానికి దీపాలు" ప్రసంగిస్తూ ఒక్క సామెతను ప్రయోగించామంటే ఆ ప్రసంగానికి అందమును, కాంతిని దెచ్చును. సామెతలో శ్వని ఉంటుంది. సమయోచితముగ ప్రపంచములో ఒక సామెతను వాడామంటే, పాలలో పంచదార కలిపినట్లుండును.

"సామెతలు" ఆడవాళ్ళ సొత్తు. చాలా సామెతలు స్త్రీలే కల్పించి యుందురని నా నమ్మకం. లోకంలో కూడా సాధారణముగ సామెతలు ఆడవాళ్ళ నోటనుండే ఎక్కువగ వస్తూఉంటై. అందులో చదువురాని ముసలమ్మలకు ఎక్కువగ వచ్చును. వారికి చదువురానిలోటు సామెతలు పూర్తి చేయును. ("*A Proverb is the wit one and the wisdom of many*") చదువుకున్న వానికంటె చాకలవాడు మేలు కదా!

"సామెతలు" సూత్రప్రాయముగ చిన్న చిన్న వాక్యాలుగ ఉంటవి. సంఘములో నుండే సామెతనుబట్టి సంఘములోని అభిరుచులను తెలుసుకొనవచ్చును. ఇవి ఒక జాతియొక్క నాగరికతను చెప్పకనే చెప్పుచుండును. ఒక్కొక్క సామెతకు ఒక్కొక్క వ్యాసము రచించవచ్చు. ఇవి చెవి ఇంపుగనుండి మన పూర్వులయొక్క అనుభవములను తెలియచేయు అమృత గుళికలు. ఇట్టివి యితర భాషలకంటె మన తెలుగు భాషలో ఎక్కువగ నుండి యున్నవి. ఇవి మానవుని జీవితంలో నుండే సర్వవిషయములకు సంబంధించియుండును. కావున సామెతలు పండితులకు పామరులకు పెట్టని భూషణములు.

నాకు బాల్యమునుండి "సామెతలన్న" అభిరుచి మెండు. ఇందుకు కారణము, నన్ను నా యింటనుండి అల్లారుముద్దుగ పెంచి పెద్ద వానినిగ చేసిన నా మేనత్త యే కారణము. ఆమె తరచుగ మాటమాటకు సామెతలను ఉపయోగించుచుండెడిది. ఇంటివారల ఆమెను సామెతల పుట్టయని చెప్పినను అతిశయోక్తి లేదు. ఆమె యొక్క అనుగ్రహమువలన నాకు కూడా బాల్యము నుండి సామెతలు అలవడినవి.

తర్వాత వాటిని గ్రంథ రూపమున ప్రకటింపవలయునని కోరిక గలిగి 1939 సంవత్సరములో కొంతమంది మిత్రుల సహాయముచేయ నుద్దేశించితిని. కాని దైవము ప్రతిఘటించ ఆ ప్రయత్నము అంతటితో విరమించవలసినవాడ నైతిని. కాని అప్పటినుండి వాటియందుండు వ్యామోహముచే, కాకతాళీయ న్యాయముగ లభించు సామెతలను సేకరించుచుంటిని. ఈ మధ్య శ్రీయుత పిశిపాటి కృష్ణమూర్తిగారి స్నేహఫలను (వెదకబోవు తీగె కాళ్ళకు దగిలె " నన్నట్లు ") లభించినది. వారితో ప్రసంగవశమున ఈ విషయము ముచ్చటించగ, వారు కూడ అదే మనోరథముగలిగి, వారిచే చిరకాలముగ సమకూర్చబడిన సుమారు 3400 సామెతలను, అడుగుటయే తడవుగ నా కిచ్చి నాచే సంపాదింపబడిన కొలది సామెతలతో నిమిత్తము లేకుండగ నే వారిచ్చిన వాటినే ముద్రించి లోకమునకు అందియ్యవలసినదిగ చెప్పి ప్రోత్సాహించిరి. వారియొక్క సహాయ సంపత్తితో నేటికైనను ఈకార్యమునందు కృతకృత్యుడ నైనందుకు నే నెంతయు ధన్యుడను. అడిగిన మాత్రమున నే తనచే సంపాదింప బడిన సామెతలను నా కిచ్చిన శ్రీయుత పిశిపాటి కృష్ణమూర్తిగారికి నా ధన్యవాదములు.

" తెలుగు సామెతలు " సముద్రమువలె అంతులేనన్ని ఉన్నవని నేను భావించుచున్నాను. ఈ చిన్ని పొత్తమును ఆధారము చేసుకొని ముందు తరములవారు వాటిని యింకా విపులీకరించి, వీలైనన్ని ఎక్కువగ క్రోడీకరించి, లోకకల్యాణకారు లగుదురుగాక !

ప్రమాదవశమున సంభవించిన అచ్చు తప్పులను బుధులు మన్నించెదరుగాక !

తెనాలి,
7—8—1955.

ఇట్లు,
పిల్లలమర్రి లక్ష్మీనారాయణ
ప్రకాశకులు.

# తెలుఁగు సామెతలు (Telugu Proverbs)

సంస్కృతమున "లోకోక్తులు" "న్యాయములు" అనువానిని, తెలుఁగున "సామెతలు" అందురు. లోకోక్తి యనగాఁ విశేషలోకానుభవముగల పెద్దల మాట. ఇవి తక్కువ పదములలో నిమిడియున్నను, వీనియందు విశేషార్థము గర్భితమైయుండును. ఇవి దేశీయపద సమ్మిళితములై యుండి జనులయాచార వ్యవహారములు, నాగరికతమనోభావములుసాంఘికాదిపరిస్థితులుమున్నగువానిని ప్రకటించును. ఈసామెతలను, చదివినను, విన్నను నీతిబోధకముగనుండుటయే గాక ప్రాపంచికజ్ఞానమును గూడ వృద్ధిపరచి, యానందదాయకముగ నుండును. ఎరిక్ పార్ట్రిడ్జి "Eric Partridge" "అనుమహానీయుఁడు ఒకయాంగ్లవార పత్రికలో లోకోక్తి పఠనమునుగూర్చి ఇట్లు నుడివెను"

"In the potted wisdom of the world's proverb literature, there is shrewdness, Commonsense, good sense and at times a penetrating profundity, humour and wite beneficent satire and expedient salvation",

ఇట్టిలోకోక్తిక విజ్ఞానము ప్రపంచమందెల్లెడలను, సార్వజనీనకముగా వ్యక్తీకరణమునందు భేదమున్నను, ఒకే భావముగలదైయున్నది. ఏలయన మానవజాతిని—ప్రాచీనమైనదగుగాక ... అధునాతనమైనదగుగాక ... అనుసరించియుండి ప్రధానధర్మము అగుఆహార, నిద్రా, భయశోక, క్రోధారాగాదులు పరిసరముల ప్రభావమువల్లగాని, నాగరికతవల్లగాని, ఎప్పటికిని మార్పుచెందకయుండును. చూడుడు—

(a) "One day a guest, two days a guest, the third day a nuisance" (Urdu).

(b) "Guests and fish stink on the third day" (Montenegrin)

(c) "Fresh fish and new-come guests smell in three days" (English)

(d) "After three days, a woman, a guest and the rain become" very tiresome. (Latin)

"విందైనా మూఁడునాళ్ళు, మందైనా మూఁడునాళ్ళే" (తెలుగు)

ఇట్టి సాదృశ్యావ బోధకములగు సామెతలెన్నోకలవు.

ఇట్టి సాదృశ్య భావమునకు, భిన్న దేశీయుల పరస్పర సంబంధము గాక, మానవ మానసిక ప్రవృత్త్యైక్యతకూడ ముఖ్యకారణమని చెప్పవచ్చును.

డా॥ సెల్విన్ చాంపియను Dr.Selvin Champion యనునాతఁడు లోకోక్తియనునిట్లునిర్వచించినాఁడు A proverb is a racial aphorism, which has been or still is in common use conveying advice or counsel invariably camouflaged figuratively disguised in metaphor or allegory.

ఈ మహానీయుఁడు Racialproverbs" అను గ్రంథం 186 [illegible] నుండి సామెతలనేరికూర్చి నట్లు తెలియుచున్నది. ([illegible])
Earl Russell అనునాయనవీనినిగూర్చి The wit of one man but the wisdom of many అనినుడివెను. సుమారు రెండువేలయేండ్ల క్రిందట లోకోక్తులను సంగ్రహించుటకు ప్రయత్నించిన వారిలో ప్రథముఁడని చెప్పఁదగిన అరిస్టాటల్ Aristotle అను వేదాంతి లోకోక్తులనుగూర్చి Fragments of an elder wisdom (అనగా) ప్రాచీనకాలపు జ్ఞానమునకు సంబంధించిన ఖండములు) అని నుడివెను. ఇట్లే పలువురు పలువిధములుగా ఈ సామెత నిర్వచనమును వివరించియున్నారు.

(a) Proverbs are the daughters of daily experience.
(b) Proverbs are the echoes of experience.
(c) Proverbs are the wisdom of ages.
(d) A proverb is condensed popular wisdom.

(e) Proverbs are the words of the wise and their dark sayings.

(f) All good sense of the world runs into proverbs.

(g) Maxims are the condensed good sense of Nations

(h) A man's life is often built on a proverb.

(i) A proverb is an intense expression of a condensed idea-one pithy line more pregnant than many a windy volume.

(j) He gave good heed and sought out and set in order many proverbs.

(k) What are proverbs but the paople's voice?

(l) Proverbs are old and common sayings, which briefly and forcibly express some practical truth or the result of observation and experience.

(m) Proverbs may be regarded as the gems of language, not only in the sense that they are bright and of universal currency but also in the mystery of their composition, as being a work of ages, a secret birth

ఇవి ఒక సామెతను సూచించుచున్నవిగాని, ఒక భావమును వ్యక్తపరచి, మనుష్యులకు ప్రేరణను కల్పించి కార్యోన్ముఖులగా ప్రోత్సహించునుగా నున్నవి. కావున దీనిని ప్రాస్తావికముగా సందర్భోచితముగా సంగ్రహపరచుచున్నాము, గ్రంథకర్తలందరు దీనిని ప్రయోగించిరి, ఎంతో దీర్ఘముగా చెప్పవలసిన యంశమును సూటిగా సరళముగా సూక్ష్మముగా, సునిశ్చితముగా తెలియజేయునదగును, చూడుడు- ఒకడు ఒకానొక సందర్భమున ఏమి చేయుటకు తోచక ఆశ్చర్యపడి, కార్యక్రమమును కర్తవ్యమించ లేకున్నప్పుడు "మనస్సుండిన మార్గముండును" (where there is will, there is a way) అని చెప్పినచో వానికి కొంత ప్రోత్సాహము కలిగి కార్యాచరణమును కర్తవ్యమించవచ్చును.

లోకోక్తుల ప్రాచీనత యుండుట గురించి వాని సంఖ్యాప్రమాణమును గమనింపుడు.

(అ) జర్మనీ భాషలో సుమారు 2,25,000 సామెతలును,

(ఆ) ఫిన్నిష్ ,, ,, ,, ,, 1, 000, 000 ,, ,,

(ఇ) రష్యన్ ,, ,, ,, ,, 60, 000 లకు పైబడిన సామెతలును

(ఈ) స్వీడిష్ ,, ,, ,, ,, 30, 000 లకు పైబడిన సామెతలు ఉన్నట్లు తెలియుచున్నది.

పైవానితోబాటు అధిక సంఖ్యా లోకోక్తి సంగ్రహణము ఆంధ్రభాషకును అబ్బినది. భాషాస్వర పేటికలు స్వర్గీయ డా|| చిలుకూరి నారాయణరావు M, A, Ph D, గారు ఈ మధ్య "నేను విజయవాడలో నాదే లక్షవ సామెతను కాగితము పైకెక్కించి గృహప్రవేశము కల్పించినాను" అని వ్రాసికొన్నారు. నిజముగా వారిజన్మ చరితార్థ మైనదని చెప్పవలసినదే ఆంధ్ర భారతి కపూర్వాలంకారము సిద్ధించినది. అది కాలముననే ఆంధ్రుల యదృష్టవశమున నది గ్రంథరూపమును పొందనని యాశించుచున్నాను

ఇంతవరకు, నే నెరిగినంతవరకు ఈ క్రింది గ్రంథములు ప్రకటింపబడి యున్నవి.

(1) సంస్కృత లోకోక్తులు– సాహిత్యభూషణ నందిరాజు చలపతిరావుగారు

(2) తెనుగు సామెతలు ,, ,, ,,

(3) సంస్కృత లోకోక్తులు (న్యాయములు సహా)—డా|| చి|| నారాయణ రావుగారు

(4) లోకోక్తిముక్తావళి — దక్షిణామూర్తిగారు

(5) సంస్కృత న్యాయములు— స్వ॥ మేడేపల్లి వేంకట రమణా చార్యుల వారు

(6) ,, — తెనాలి మోడరన్ పబ్లిషర్స్ ప్రచురణము (2 భాగములు)

(7) ,, —స. నూ. శాస్త్రిగారు (వారి తత్సమ చంద్రిక కనుబంధముగ,

(8) లౌకిక న్యాయాంజలిః— Col. G. A. Jacob. ఆంగ్లవివరణముతో 3 భాగములు

(9) భువనేశదత్త లౌకిక సాహస్రి—

(10) నందిరాజు చలపతిరావుగారి "ఉపన్యాస దర్పణము" నందు మూఁడు ప్రకరణములుగ సామెతలు, లోకోక్తులు, న్యాయములు ఉదాహృతములు.

(11) తెలుగు సామెతలు-ఆంగ్లానువాదముతో-వావిళ్ళవారు సుమారు 1100

12) ,, C. L. S. వారు 200 మాత్రం

(13) ఆంధ్ర లోకోక్తి చంద్రిక— C. L. S. వారు ఆంగ్లవివరణముతో సుమారు 3000.

(14) తెలుఁగు సామెతలు — Ramulu's series సుమారు 1000.

(15) Telugu Proverbs from Hyderabad — C. L. S. (Selected by J. G. Bennett)

(16) సుభాషిత రత్నాకరము (న్యాయములు, తెనుఁగు సామెతలు మొ)

(17) న్యాయముక్తావళి & జాతీయమంజరి

} మునునూరి వేంకట శాస్త్రిగారు.

(18) సర్వవిషయసంగ్రహములో రెండు ప్రకరణములుగ తెనుఁగుసామెతలు సంస్కృత లోకోక్తులు ఉదాహృతములు.

(19) Vade Mecum—దాను కేశవరాయ రచితము—తెనుఁగుసామెతలు సమానార్థకములగు ఆంగ్ల సామెతలతోసహా ఒక ప్రకరణముగనున్నది.

(20) 500 Parallel English & Telugu Proverbs—Ramulu' Series.

కొన్ని వ్యవసాయక సంబంధములు (Agricultural) కొన్ని పౌరాణికగాథాసంబంధములు (Puranic allusions) కొన్ని నీతి బోధకములు (Morals) కొన్ని వివాహాది సాంఘికాచారములు (Social customs) మరికొన్ని కథాంశములుగాను, (Relating to Storiess కొన్ని లోకానుభవ లోకజ్ఞానబోధకములుగను (Common sense& human experience) మున్నగు వివిధ వర్గములుగ నున్నట్లు గ్రహింపవచ్చును.

శ్రీ J. G Bennett దొరగారు సమకూర్చినవానివి

(1) సమాన భావోక్తులు (of comparisons)

(అ) ఈతకుమించిన లోతులేదు, గోచికిమించిన దారిద్ర్యములేదు.

(ఆ) ఆశ దోషమెఱుఁగదు, పూటకూళ్ళమ్మ పుణ్యమెఱుఁగదు.

ఇతరము లనేకము లుండవచ్చును. నేను చూచినవి ఇవిమాత్రమే. విజ్ఞులు కడమవాని నెఱిఁగింతురుగాక !

ఈ సామెతలను వస్తుస్వభావమునుబట్టి అనేకవర్గములుగా విభజింపవచ్చును.

ఇట్లు

సంపాదకుడు

శ్రీ సద్గురవే నమః

# తెనుఁగు సామెతలు

## అ

1 అంగటి వీధిలో అబ్బా అంటే ఎవరికి పుట్టినావురా కొడకా అన్నట్టు

2 అంగటి వీధిలో ఆలిని పడుకోబెట్టి వచ్చేవారు పోయేవారు దాటిపోయినా రన్నట్టు

3 అంగట్లో అన్నీ వున్నవి అల్లుని నోట్లో శనివున్నది.

4 అంగిట బెల్లము ఆత్మలో విషము

5 అంగట్లో బెల్లము గుళ్ళోలింగానికి నైవేద్యము

6 అంగిట విషము మున్నాలికను తియ్యదనము

7 అంటక ముట్టక దేవరకు పెడుతున్నాను. ఆశపడకండి బిడ్డలారా, ఆవలికి పొండి అన్నదట

8 అంటా ముట్టరాని అగ్రహారము

9 అంటూ సంటూ ఆసాది వానిది రట్టూరవ్వా గంగానమ్మది

10 అంటూ సంటూ లేని కోడలి దాని మేనమామ కొడుకు చిక్కుడు చెట్టుక్రిందికి పోయి పక్కలు యెగరవేసినాడట

11 అండలేనివూళ్లో ఉండదోషము, ఆశలేని పుట్టేంట అడుగ దోషము.

12 అంతకు నోచి పుట్టినావురా! అవుసల త్రోరివాడా!

13 అంతమాత్రమూ కొడకా చెవులు పట్టుకొనితడవేవుఅన్నట్టు

14 అంతమాత్రం వుంటే దొంతులతో కాపురంచెయ్యనా

15 అంత్యనిష్ఠురముకన్న ఆదినిష్ఠురమే మేలు

16 అందని పూవులు దేవునకు అర్పణము

17 అందని మానిపండ్లకు ఆశపడ్డట్టు

18 అందని మ్రానిపండ్ల కర్రులు జాచుట

19 అందము చిందినట్టు నాగరకము నష్టమైనట్టు

20 అందములో పుట్టిన గంధపుచెక్క ఆముదముతో పట్టినట్టు

21 అందరికి నేను లోకువ నాకు నంబిరామాయ లోకువ

22 అందరికి శకునముచెప్పేబల్లి కుడితి తొట్టిలో పడినదట

23 అందరూ అందలమెక్కితే మోసేవారు యెవరు?

24 అందరూ వకయెత్తు అగస్త్యుడు ఒక యెత్తు, అతని కమండలము ఒక యెత్తు.

25 అందరూ శ్రీవైష్ణవులే బుట్టెడు రొయ్యలు ఎగిరిపోతున్నై

26 అందానికి పెట్టినసొమ్ము ఆపదకు అడ్డంవస్తుంది.

27 అందానికి రెండుబొండలు ఆటకు రెండుతాళాలు

28 అందినజుట్లు అందకున్న కాళ్ళు

29 అందులో పసలేదు, గంజిలో వార్చుమన్నట్లు

30 అంధునకు అద్దము చూపినట్లు

31 అంబటికి ఆశ మీసాలకు ఆశ

32 అంబటియేరు వచ్చినది అత్తా అంటే కొలబుర్ర నాచేతిలో ఉన్నది కోడలా అన్నదట

33 అంబలి తాగేవారికి మీసాలు యెగబట్టేవారు కొందరా.

34 అందము చందము లేనివాడు సందెకావలి పోయినాడు

35 అకట వికటపు రాజ, అవివేక ప్రధాని, చాదస్తపు పరివారము

36 అక్కన్న మాదన్నగార్లు అందలమెక్కితే సాటిసరప్ప చెరువుకట్ట యెక్కినాడట

37 అక్క మనది అయితే బావ మనవాడా ?

38 అగడ్తలోపడ్డ పిల్లికి అదే వైకుంఠము

39 అగస్త్యభ్రాత

40 అగ్నికి జల్లదనము వచ్చినట్లు

41 అగ్నిలో నొకకాలును గంధములో నొకకాలును ఉంచి తగవు తీర్చినట్లు

42 అగ్నిలో మిడుత పడ్డట్లు

43 అగ్నికి వాయువు సహాయమైనట్లు

44 అగ్ని శేషము, ఋణశేషము, వ్రణశేషము, శత్రుశేషము, నుంచరాదు.

45 అగ్నిహోత్రమునకు పోయిన సోమిదేవమ్మ ఆరునెలల గర్భముతో వచ్చినది.

46 అగ్నిహోత్రములో ఆజ్యము పోసినట్టు

47 అచ్చం తిరుమణిధారి అయితే పుల్ల పట్టడంలోనే తెలుస్తుంది

48 అచ్చి పెండ్లి బుచ్చి చావుకు వచ్చినది

49 అచ్చివచ్చిన భూమి అడుగడేచాలు

50 అక్కైతే కందిపప్పు యిక్కైతే పెసరపప్పు

51 అక్కైతే వైద్యకట్నం ఇక్కైతే వైతరణి గోదానం

52 అట్టుపిట్ట ఆసాదివానిది రట్టురవ్వ గంగానమ్మది.

53 అట్లు వండే ఆమెకు అరవైఆరుగురు అందియ్యాలి

54 అట్లు వండే ఆమెకు ఆర్గురు అమర్చవలెను

55 అడకత్తిలోని పోక

56 అడగనేరను వూడ్చి పెట్టమన్నట్టు

57 అడ్డగోడమీంది పిల్లి

58 అడవికాచిన వెన్నెల

59 అడవి యుసిరికాయకు సముద్రపు ఉప్పుకు సంబంధం

60 అడవిలో నక్కలకు గోత్ర్వాలాజ్ఞా ?

61 అడిగినగాని అమ్మయైనా పెట్టదు

62 అడిగేవానికి చెప్పేవాడు లోకువ

63 అడియాశ పోడియాశ దుఃఖానకు కారణం

64 అడుగులోనే హంసపాదము

65 అడుసు త్రొక్కనేల? కాలు కడుగనేల?

66 అడుసులో నాటిన స్తంభము

67 అడ్డంపడితే గడ్డంలోతు

68 అడ్డగోడమీద పిల్లి

69 అడ్డాగోడామీద ఆదిరోటేవుండాది, అతడువస్తే ఖావుఖానా ముంగిట్లోయేమో మూలుగుతూవుండాది మూలాఉన్న మునగాకర్ర లావుకనా.

70 అడ్డెడుతవ్వెడు బియ్యంయిచ్చి అమ్మా నీ ప్రసాదమన్నట్టు.

71 అతడువుంటే మంగలవాణ్ణి అయినా పిలచును.

72 అతిరహస్యం బట్టబయలు

73 అత్తకొట్టినకుండ అడుగోటికుండ. కోడలు కొట్టినకుండ కొత్తకుండ.

74 అత్తగారి సాధింపు.

75 అత్తచచ్చిన ఆరుమాసములకు కోడలికంట నీరువచ్చినదట.

76 అత్త చస్తే కోడలు ఏడ్చినట్లు.

77 అత్త చేపట్టిన కోడలు ఔసులవాడు చేపట్టిన బంగారం.

78 అత్త చేసిన పనులకు ఆరళ్లు లేవు.

79 అత్తతో చెప్పి అప్పు అనిపించలేదుగాని లంకించడానికి బ్రహ్మాకొడుకు.

80 అత్తపేరుపెట్టి కూతుర్ని కుంపటిలో వేసినట్లు.

81 అత్తమంచి వేముల తీపూ లేదు.

82 అత్తలేనికోడ లు తమరాలు, కోడలు లేనిఅత్త గుణవంతు రాలు.

83 అత్తవల్ల దొంగతనమున్నా మగనివల్ల రంకున్నా నేర్చుకొన్నట్లు.

84 అత్తవారింటి సుఖము మోచేతి దెబ్బవంటిది.

85 అత్తసొమ్ము అల్లుడు ధారపోసినట్లు.

86 అత్తా వకరింటికోడ లే.

87 అత్యాశ నిత్యానాశనం.

88 అత్తిపండు పగులగొట్టితే అన్నీ పురుగు లే.

89 అత్తి పూచినట్లు

90 అదంత్రునికి ఆశపెట్టరాదు. బలవంతునికి చోటుయివ్వరాదు

91 అదికుమ్ము, ఇదిదుమ్ము, వదరా పందిట్లోకి.

92 అదుగో అంటే ఆరు నెలలు

93 అద్దెకువచ్చిన గుర్రాలు అగడ్తలు దాటునా ?

94 అదే పతకమైతే మనం బ్రతకమా

95 అదేమిరెడ్డీ వంగివంగి నడుస్తావంటే ఎప్పటికాలు అట్టట్టే అన్నాడట.

96 అదే పూరయితే కోళ్లు కుయ్యవా ?

97 అదృష్టం కలిసివస్తే ఆలు పెండ్లామవుతుంది.

98 అదృష్టంచాలని ఆడబిడ్డను అక్కరలేని అల్లునికిచ్చి అమా వాస్యా ఆదివారంనాడు ఆర్ద్రానక్షత్రాన అతి వైభవంగా వివాహం జరిపినట్లు.

99 అద్దముమీాద పెసరగింజ పడ్డట్లు

100 అద్దములోని ముడుపు

101 అద్దె పేరంటము, సిద్ది మురికి

102 అధమునికి ఆలి అయ్యేకంటే బలవంతునికి బానిస అయ్యేది మేలు.

103 అధిక ఆషాడం

104 అధికాశ లోకదారిద్ర్యము

105 అని అనిపించుకోవాలా అత్తగారు

106 అనుమానము ప్రాణసంకటము.

107 అనువుగానిచోట అధికుల మనరాదు.

108 అన్నంపెట్టితే అరిగిపోతుంది చీరయిస్తే చిరిగిపోతుంది వాతపెట్టితే కలకాలం వుంటుంది.

109 అన్నంపెట్టినవారి యింటికి కన్నం పెట్టును.

110 అన్నచోరవేగాని అక్షర చోరవలేదు.

111 అన్నదీక్షయేగాని అక్షరదీక్షలేదు.

112 అన్నప్పుడల్లా ముద్దుపెట్టుకోనిచ్చే ముగ్ధయెవరు.

113 అన్నమదముంటే అన్నిమదాలు వుంటవి.

114 అన్న దేవరసన్నగిల్లితే అన్ని సన్నగిల్లుతవి.

115 అన్నము లేకపోతే వరిఅన్నం బట్టలేకపోతే పట్టుబట్ట.

116 అన్నరసముకన్న ఆదరణ రసము మేలు.

117 అన్నానికి ఆవశ్యకత పనికి మీా అదృష్టం పరగడుపున పని చెప్పకు పంటే లేపకు.

118 అన్నాలన్నీ సున్నాలు, అప్పాలన్నీ కప్పాలు.

119 అన్యాయపురిలో ఆలీ మొగుడికి రంకు.

120 అన్ని బాండాల నీళ్ళు నీవే తాగరా అయ్యల్లా.

121 అన్ని యిచ్చినవాడు అక్కడుండగ ఒకటిచ్చినవాడు పెచ్చు అడిగెనట

122 అన్నియు తెలిసినవాడు లేడు. యేమియు తెలియని వాడు లేడు.

123 అన్నియునున్న ఆకు అణగి యుండును. ఏమియు లేని ఆకు ఎగిరిపడును.

124 అన్నియునున్నవి అయిదవతనము లేదు.

125 అన్నిరుచులూ సరేగాని, అందులో ఉప్పు లేదు.

126 అపకారికైనా ఉపకారమే చెయ్యవలెను.

127 అప్ప అత్తవారింటికి వెళ్ళితే అప్ప యీారికలు నా యీారికలు నావే.

128 అప్పటి మాటలకు దుప్పటి యిచ్చినాను గాని, కలకాలము కప్పుకొనిచ్చినానా.

129 అప్ప వంక బావ చుట్టం, ఆళ్లవంక తిరగలి చుట్టము.

130 అప్పుమనదైతే, బావ మనవాడా!

131 అప్పు అదనుకు వచ్చునా?

132 అప్పు ఆకటికి వచ్చునా?

133 అప్పుదొరికితే వప్పుకూడదు.

134 అప్పు ముప్పు.

135 అప్పుయిచ్చినవాడు బాగు కోరును. తీసుకున్న వాడు చెడు కోరును.

136 అప్పు లేకపోతే ఉప్పుగంజిమేలు.

137 అప్పులున్న వారితో చెప్పులున్న వారితో పోకూడదు.

138 అప్పులేని గంజి దొప్పెడే చాలును.

139 అబద్ధమాడినా గోడ పెట్టినట్లుండవలెను.

140 అబద్ధాలకు అర్థంలేదు.

141 అబద్ధాల పంచాంగమునకు అరనైఘడియలు త్యాజ్యము.

142 అబ్బిగాడు చస్తే ఆ వంచనాదే యన్నాడట.

143 అబ్బితే సిగ అచ్చుకపోతే కాళ్ళు.

144 అబ్బురాన బిడ్డపుట్టెను గడ్డపార తేరా చెవులుకుట్టుతాను.

145 అభ్యాసము కూసువిద్య.

146 అభ్యాసము లేనిరెడ్డి అందలమెక్కితే అటూయిటూ అయిందట.

147 అభిషేకంచేసిన అగ్నివలె వున్నాడు.

148 అమర్చినదాంట్లో అత్తగారు వేలుపెట్టినది.

149 అమావాస్యకు అట్లు పున్నానికి బూరెలు.

150 అమావాస్యకూడు నిత్యం దొరకునా?

151 అమావాస్య ప్రొద్దుకు వంగలు కాచునా

152 అమ్మగా మిగిలిన మేక

153 అమ్మ గృహప్రవేశము, అయ్య స్మశానప్రవేశము.

154 అమ్మ చెడ్డచేటకు ముసుగు వకటా.

155 అమ్మ తాను పెట్టదు. తెమ్మకు తిననివ్వదు.

156 అమ్మదగ్గర కింద పడుకొన్నా ఒకటే అబ్బదగ్గర మేలపడు కొన్నా వకటే

157 అమ్మ పెట్టేనాలుగూ అప్పడే పెడితే చెయ్యనా.

158 అమ్మబోతే అడవి కొనబోతే కొరివి.

159 అమర్చిందానిమీద అత్తగారిచేయి.

160 అయితంపూడి ఉద్యోగం అయితేగియితే ఆరాపుల పాడి చేస్తే గీస్తే పెరుగూ పాలు మీవారికి పోస్తావా మావారికి పోస్తావా

161 అయితే అడుబిడ్డ, కాకుంటే మొగబిడ్డ.

162 అయితే ఆదివారం కాకుంటే సోమవారం.

163 అయితే ఆరుగ కాకపోతే కంది.

164 అయినపనికి చింతించేవాడు అల్పబుద్ధిగలవాడు.

165 అయినవారందరు ఆశ్రోవనుపోగా జంగాన్ని పట్టుకొని జాము ఏడ్చినాడు.

166 అయ్యకుదురవలె అమ్మకుదురవలె

167 అయ్యకు విద్యాలేదు, అమ్మకు గర్వములేదు.

168 అయ్యకు రెండుగుణములు తక్కువ, తనకు తోచదు, ఒకరు చెప్పిన వినడు.

169 అయ్యకు రెండో పెండ్లి అని సంతోషమే గాని అమ్మకు సవతిపోరని యెరుగడు.

170 అయ్యనీటు అడిగితీరదు, అమ్మ దంచుకొని త్రాగుచున్నది.

171 అయ్య దాసండ్లకు పెడితే అమ్మ జంగాలకు పెట్టినది.

172 అయ్య రాకుంటే అమావాస్య అట్టేవుంటుందా?

173 అయ్యరాజో శేతూ, వస్త్రాజో శింగామా.

174 అయ్య వాతపెట్ట బ్రె బ్రతకనా?

175 అయ్యవారిని చేయబోతే కోతి అయినట్లు.

176 అయ్యవారు అటికెంత, అయ్యవారి పెండ్లాము పుటికెంత పుటికె తీసుకపోయి మూలయింట్లో పెట్టితే నక్క ఎత్తుక పోయింది నారాయణా.

177 అయ్య సవాసేరు లింగం అరవీసెడు

178 అయ్యో అంటే ఆరు నెలల పాపంవస్తుంది.

179 అరచేతుక్క కరవనేరదు.

180 అరచేతికి పండ్లు వచ్చెట.

181 అరచేతి రేగిబంటికి అద్దముకావలెనా ?

182 అరచేతిలో ఉప్పుపెడితే ఆరు నెలలు తలచుకోవలెను.

183 అరచేతిలో వెన్నపెట్టుకొని నేతికి ఏడ్చినట్లు.

184 అరచేతిలో వైకుంఠం చూపుతాడు.

185 అరవ యేడుపు

186 అరవైయేండ్లయితే అరులుమరులు

187 అరవైయేండ్లస తర్వాత అమ్మా అన్నాడట

188 అరవై యేండ్లయినవి చదువుకోక మన్నుకొట్టుకుంటాగా అన్నాడట

189 అరవై వరహాలిచ్చినా అత్తవంటిది దొరకదు

190 అరిటాకువచ్చి ముంటిమీదపడ్డా ముల్లువచ్చి అరటిఆకు మీద పడ్డా, అరటిఆకుకే నష్టం

191 అరటిపండువలిచి చేతిలో పెట్టినట్లు

192 అరుంధతీ కనపడదు అద్ధానము కనపడదు అరవై వేల అప్పుమాత్రం కనపడుతున్నది

193 అరువంటే అరవై ఏనుగులను కట్టివేయమన్నట్లు

194 అర్థమూ ప్రాణము ఆచార్యాధీనమూ, తాళము దేహమూ నా ఆధీనము

195 అర్థములేనివాడు నిరర్థకుఁడు

196 అర్ధరాత్రివేళ అంకమ్మ సివాలు

197 అర్థరాత్రివేళ మద్దెల దరువు

198 అర్జున భర్జున పడేర పిడుగు అన్నాడట

199 అలవాటులేని ఔపోసనం చేయబోతే మూతిమీసాలన్నీ తెగకాలినవి

200 ఆలివిగాని ఆలిని చేసుకొని మురిగిచచ్చేరా ముండాకొడుకు

201 అవలక్షణములు గలవానికి అక్షతలఁ యిస్తే అవతలికిపోయి నోట్లో వేసుకొన్నాడట

202 అల్లి అడిగినది. ఇల్లి యిచ్చినది, మల్లి మాయం చేసినది

203 అల్లుడలిగితే కూతుర్ని తీసుకపోతాడు

204 అత్త ఎత్తుకొని తింటుంటే అల్లునికి మనుగుడుపా

205 అరే గడ్డితినే కోమటీఅంటే యేమోయి బెల్లంతినే సాయెబూ అన్నాడట; అట్లా అంటావేమి కోమటీ అంటే అతనికి అది వాడుక, నాకు యిది వాడుక అన్నాడట

206 అల్లుడికి నెయ్యీలేదు ఆయన తోటివారికి నూనెలేదు.

207 అల్లుడికి వండినఅన్నం కొడుకుకు పెట్టుకున్నట్లు

208 అల్లుని మంచితనము వేముల తీపియులేదు

209 అల్లుళ్లో మల్లుపెద్ద

210 అల్లునికి ఐశ్వర్యంవస్తే అర్ధరాత్రివేళగొడుగు తెమ్మన్నాట

211 అవధాన్లుగారు, ఆ కూర్చున్న వెధవావిడ తమరిభార్యా లేక తమ అన్నగారిభార్యా అంటే నామొఖానికి అంతమాత్రం కూడానా అన్నట్లు

212 అవసరదానికి ఆకులోపెట్టి నాకు నేలనుపెట్టి

213 అవివేకితో స్నేహముకన్నా వివేకితో విరోధము మేలు

214 అవ్వను పట్టుకొని వసంతమాడినట్లు

215 అవ్వ వడికిననూలు తాత మొలత్రాటికి సరి

216 అవ్వాకావలెను బువ్వా కావలెను

217 అవ్వా గుఱ్ఱము ఒకటి అయినట్లు

218 అశ్రద్ధపితర్లకు యేతాం తర్పణం

219 అసలు సోమిదేవమ్మ అందులో వేవిళ్ళు

220 అన్నదానం చేసే మహారాజులు అన్నీ సష్టైచేసినా వడ్డించేవాడి చెయ్యి వెనక్కే

221 అష్టాలనాడు బిడ్డలుగాని గష్టాలనాడు బిడ్డలా

222 అచ్చివస్తే హనుమంతుడిమోఱ అచ్చిరాకుంటే కోతిమోర

223 అవ్వ పేరే ముసలమ్మ

224 అల్లుడిని బలుపువాడు కొట్టితే బల్లుపుడిని బ్రహ్మకొట్టు తాడు

225 అరక అరిగితే గరిక విరుగును

226 అరణ్య రోదనము

227 అవలక్షణాలు గలవానికి అక్షతలు వేసే అవతలకుపోయి నోట్లో వేసుకొనెనట

228 అన్నీ తెలిసినవాడూ లేడు ఏమీ తెలియనివాడూ లేడు

229 అర్థము లేనివాడు వ్యర్థుడు

230 అల్లికాయలసందడిని పెండ్లి మరచినాడు

231 అశ్వత్థ ప్రదక్షిణము చేసి కడుపు పట్టిచూచుకొన్నదట

232 అంపబోయిన అల్లిసాహెబు పిలవబోయిన పీరుసాహెబు మాయమయ్యారు

## ఆ

233 "ఆ"అంటే అపశబ్దము, నారాయణ అంటే బూతుమాట.

234 ఆకలిఆకలి అత్తగారూ అంటే, రోకలిమింగ నే కోడలా అన్నదట.

335 ఆకలి ఆకాశమంత గొంతు సూది బెజ్జమంత

236 ఆకలి కాకుండా నీకు ఔషధమిస్తాను. నీయింట్లో చద్ది నాకు పెట్టు.

237 ఆకలికాని భోజనం ఆలిమీద లంజరికం.

238 ఆకలిగొన్న కరణం పాతకవిలె తీసినట్లు.

239 ఆకలిగొన్న బిచ్చగానికి వంటింట్లో వేయించిన ఉల్లిపాయల వాసనతగిలినట్లు.

240 ఆకలిగొన్నవానికి అనుష్టుప్ఛ్లోకాలతో పొట్ట నిండునా

241 ఆకాశమునకు వెండ్రుకకు ముడివేసెద నన్నట్లు.

242 ఆకాశ పంచాంగము.

243 ఆకాశమును గద్ద తన్నుకొనిపోయినట్లు.

244 ఆకాశ వర్తకుడు.

245 ఆకాశానికి నిచ్చన వేసేవాడు.

246 ఆకాశ రామన్న

247 ఆకుబోయి నూతపడితే వెతకబోయి యేడుగురు పడ్డారట.

248 ఆకును అందరు పోకను అందరు.

249 ఆకులు పట్టుదురు ఆడవాళ్లు, కల్లు వంచుదురు మగవాళ్లు

250 ఆగడవలు వేసినవి అత్తగారా అంటే, కొలబుర్ర నాచేతులోనే వున్నది కోడలా అన్నదట.

251 ఆగభోగాలు అక్కకుడిస్తే అంబటిపరకలు బావకుడిచినాడు

252 ఆచారం అదరిపడ్డది, దూపాత్రి తొళ్లిపడ్డది కొత్తకుండ తేరా నెత్తాళ్ళు వండుకుందాము.

253 ఆచారం ఆచారం అన్నంభొట్లా అంటే, పెద్దచెరువు కుక్కముట్టుకొన్నది అన్నట్లు.

254 ఆచారం ముందర, అనాచారం వెనక.

255 ఆచారానికి అంతములేదు, అనాచారానికి ఆదిలేదు.

256 ఆచార్యుని తలచి నిప్పులో చేయిపెట్టితే కాలదా?

257 ఆచార్యునికి ద్రోహంచేసినా, ఆత్మకు ద్రోహంచేయరాదు.

258 ఆటాతీరే పాటాతీరే, కోటలో రామరాజ్యం
259 ఆడదానిచేతి అర్థము, మగవానిచేతి బిడ్డ బ్రతకదు.
260 ఆడదానిబుద్ధి అపరబుద్ధి.
261 ఆడదాని మాట నీళ్ళమూట.
262 ఆడది బొంకితే గోడపెట్టినట్లు, మొగవాడు బొంకితే తడికె కట్టినట్లు
263 ఆడనేరక మద్దెలమీద తప్పుపెట్టినట్లు.
264 ఆడపిల్లను కన్నవారు ఐదుబిరుదులు తెగగొట్టుకోవలెను.
265 ఆడపెత్తనం తంబళి దొరతనం.
266 ఆడబోయిన తీర్థం ఎదురుగా వచ్చినట్లు
267 ఆడితప్పరాదు పలికి బొంకరాదు
268 ఆడినది ఆట పాడినది పాట
269 ఆడేకాలు పాడేనోరు ప్రూరకొండవు
270 ఆ తండ్రి కొడుకు కాదా ?
271 ఆ తురగానికి తెలివిమట్లు
272 ఆ తుష్టికి ఈ నష్టకి సరి
273 ఆత్మకు ద్రోహంచేస్తే అప్పుడే అడుగుతుంది
274 ఆత్మస్తుతి పరనింద, అర్థాపేక్ష, లేని మహానుభావుడికి నాకు డబ్బు శుద్ధశుంఠకు వాడికీడబ్బా ?
275 ఆత్మా రావే నూత పడదాం అంటే, ఆదివారంనాడు అందరము పడదాము అన్నదట
276 ఆపతిమొక్కులు సంపతి కుంట్లు
277 ఆ పప్పు యీనీళ్ళకు వుడకదు

278 ఆపస్తంబులా, ఆశ్వలాయనులా అంటే, ఆపస్తంబులమూ కాము, ఆశ్వలాయనులముకాము అప్పారావుగారి హర్గా ాలము అన్నాడట

279 ఆ బుర్రలో విత్తనాలే

280 ఆదివారము నాడందరము సోమవారమునాడు జోలి

281 ఆమంట ఈమంట బ్రాహ్మణార్థం కడుపుమంట

282 ఆమడలు దూరమైతే అంతఃకరణాలు దూరమా

283 ఆనూట అనిపింతామా మామగారు

284 ఆముదపు చేటేగాని బిడ్డ బ్రతకటము లేదు

285 ఆముదపు విత్తులు ఆణిడిముత్యాలు అగునా

286 ఆముదములో ముంచిన యేకువలెనున్నాడు

287 ఆయంతప్పితే గాయమంత సుఖములేదు

288 ఆయం తెలిసి వ్యయము చేయుము

289 ఆయన ముందర పోవతెను

290 ఆయనవుంటే విస్తరయినా కుట్టును

291 ఆరగించగా లేనిది అడుగుతే వస్తుందా

292 ఆరంభ శూరత్వము

293 ఆ రాటపు కదురు ఏ రాటానపెట్టినా బరబర

294 ఆర్భాటానకు ఆరుకుంపట్లు ఒకదుంపదాలి

295 ఆరుగకోసిన ముహూర్తాన్నే కందికూడా కొయ్యండి

296 ఆరునెల్లనుంచి వాయించినమద్దెల వోటిదా గట్టిదా అన్నట్లు

297 ఆరు నెలలు స్నేహము చేసిన వారు వీరగుదురు

298 ఆరు నెలలు సాము చేసి మూలనున్న ముసలిదాన్ని కొట్టి నాడట

299 ఆరెలమ్రాను క్రింద బారెలమ్రాను విరగబడ్డట్లు

300 ఆర్చేవారేగాని తీర్చేవారు లేరు

301 ఆర్చేవా తీర్చేవా అక్కరవస్తే మూలిగేవా

302 ఆలికి అన్నంపెట్టడం ఊరికి ఉపకారము

303 ఆలిని వల్లనివానికి యాలకూరలో ఉప్పుచాలదు

304 ఆలివంకవారు ఆత్మబంధువులు, తల్లివంకవారు, అగినవారు, తండ్రివంకవారు దాయాదులు

305 ఆలు కాదది వ్రాలు

306 ఆలువల్లిక అరవైయేండ్లు, మగనివల్లిక ముప్పైయేండ్లు, బాల్యప్రాయం పదియేండ్లు

307 ఆలూ మొగుడు మధ్య పోట్లాట అద్దంమీద పెసరగింజ వేసినంతసేపు

308 ఆలూ లేదు చూలూ లేదు కొడుకు పేరు సోమలింగం

309 ఆళ్లు కొత్తవిఅయితే తిరుగళ్లు కొత్తవా

310 ఆవగింజ అట్టెదాచి గుమ్మడికాయలు గుల్లకాసుగా యెంచేవాడు

311 ఆవగింజకు సందువుంటే అరవైగారెలు అప్పుడేతినవా

312 ఆవతిన్న అమ్మకు యేవ పారిందట

313 ఆలు గుణవంతురాలైతే మేలుకలుగును

314 ఆవలింతకు అన్నదమ్ములున్నారు గాని తుమ్ముకు తమ్ముడు లేడు

315 ఆనాలు ముద్దచేసినట్లు
316 ఆవు చేలో మేస్తే దూడగట్టున మేస్తుందా
317 ఆవుపాడి యెన్నాళ్లు, ఐశ్వర్యం ఎన్నాళ్లు, బర్రెపాడి యెన్నాళ్లు, భాగ్యం యెన్నాళ్లు
318 ఆవుల మళ్ళించినవాడు అర్జునుడు
319 ఆవులు ఆవులు పోట్లాడితే లేగలకాళ్లు విరుగుతవి
320 ఆశ ఆలిమీద ఆధారం చాప మీద
321 ఆశకు అంతం లేదు
322 ఆశ దోష మెరుగదు పూటకూళ్లమ్మ పుణ్యం యెరుగదు
323 ఆశపడి ఆరు లంఖణాలు చేస్తే ఆ వేళా జొన్న మెతుకు లేదా
324 ఆశ బోధిస్తున్నది, అవమానం బాధిస్తున్నది
325 ఆశ లేని కూటికి ఆకలి లేదు
326 ఆశ సిగ్గెరుగదు, నిద్ర సుఖమెరుగదు
327 ఆశ పాతరచ్చా, పడుగోచీ పాతలో, తూమెడు కట్టుకున్నాట్ట
328 ఆశోదిమాటల కర్థము లేదు, గుడ్డికంటికి చూపులేదు
329 ఆహారమందు వ్యవహారమందు సిగ్గుపడకూడదు
330 ఆసుకోనిదారం
331 ఆసుకో క్రోవివలె
332 ఆడుబిడ్డ సగము మగడు
333 ఆరుద్రవాన అరుదువాన
334 ఆశ్లేష వాన అరికాలు తేమ

335 ఆకలి రుచి యెరుగదు; నిద్ర సుఖమెరుగదు, వలపు సిగ్గెరుగదు

336 ఆగ్రహాన ఆనపెట్టుకున్నట్లు

337 కలిగొన్నవాడు యెంగిటికి వెఱవడు

338 ఆలు గుణవంతురాలైతే మేలు కలుగును

339 ఆవుల సాధుత్వము, బ్రాహ్మణుల పేదరికము లేదు

340 ఆశ లేనివారికి దేశమెందుకు

341 ఆకాశాన్ని చేతితో అందుకుంటా నన్నట్లు

## ఇ

342 ఇంగువ కట్టినగుడ్డ

343 ఇంటికి లక్ష్మిని, వాకిలికి చెప్పను

344 ఇంటిగుట్టు లంకకు చేటు

345 ఇంటింటికీ ఒక మట్టిపొయ్యి అయితే మాయింటికి మరి ఒకటి

346 ఇంటికన్నా గుడి పదిలం

347 ఇంటికి జ్యేష్ఠాదేవి పొరుక్కు (శ్రీ)మహాలక్ష్మి

348 ఇంటిదీపమని ముద్దుపెట్టుకుంటే మూతిమీసాలన్నీ తెగ కాలినవట

349 ఇంటి దేవర యీగిచస్తే పొలం దేవర గంపజాతర అడిగిందట

350 ఇంటిదొంగను యీశ్వరుడు పట్టలేడు

351 ఇంటినిండా కోళ్లున్నవి గాని కూసేటందుకు లేవు (ఒక్కటి లేదు)

352 ఇంటినుండి వెడలగొట్టగా దొందులుసవరించెనట

353 ఇంటిపేరు కస్తూరివారు ఇల్లు గబ్బిలాలవాసన

354 ఇంటిమీద రాయివేసి వీపువొగ్గేవాడు

355 ఇంటివాడు గొడ్డుగేదెఅంటే పొరుగువాడు పాడిగేదె అన్నట్లు

356 ఇంటివాణ్ణిలేపి దొంగచేతికి కర్రయిచ్చినట్లు

357 ఇంటివాను వేలుచూపిస్తే బైటవారు కాలుచూపుతారు

358 ఇంటివెనకాలకు వెళ్ళి యిల్లుముందుకు తెచ్చినట్లు

359 ఇంటిలో పాయసమున్నా మందలో పాలుకూడానా?

360 ఇంటిసొమ్ము ఇప్పపిండి పొరుగుసొమ్ము పొడిబెల్లము

361 ఇంట్లో పెండ్లి అయితే వాళ్లో కుక్కలకు హడావుడి

362 ఇంట్లో ఈగపులి బైటపెద్దపులి

363 ఇంట్లో ఈగలమోత బైట సవారీలమోత

364 ఇంతమందినోరలూ చావకపోతే నేనుమాత్రం చస్తానా నాకులక్కర లేదు

365 ఇక్కడ అక్కడవుంటే యీడేరిపోతావు నాయింటికిరావే నవిసిపోదువుగాని

366 ఇగిరిపోయిన చెంపలకు యిప్పనూనెపెట్టితే నాని దాని ముఖము నిగనిగలాడిందట

367 ఇచ్చకాలవారు ఉచ్చకాలవారు పొట్టకొరకు పొక్కులు పోసుతారు

368 ఇచ్చినవాడుదాత యివ్వనివాడుపాత

369 ఇంటిచక్కదనం యిల్లాలు చెప్పును

370 ఇచ్చినవాడే నొచ్చినవాడు చచ్చినవాడే అచ్చినవాడు
371 ఇచ్చిపుచ్చుకొని మొగుడిపీపెల్లా తడిమినట్లు
372 ఇచ్చివచ్చే నిష్ఠురముకన్నా ఇవ్వకవచ్చే నిష్ఠురంనయం
373 ఇచ్చుడువాడూ కాదు, చచ్చుడువాడూ కాదు పూట
పూటకు కూటికి వచ్చుడుగాడు
374 ఇచ్చుర్ల వసుపు వేసుకొంటే వికారము ముసలివానిని
చేసుకొంటే వొకారము
375 ఇచ్చేటప్పుడు కాముని పండుగ పుచ్చుకొనేటప్పుడు దీపా
వళి పండుగ
376 ఇచ్చేవానికి వ్రతము రద్దు చచ్చేవానికి మందూవద్దు
377 ఇచ్చేవాణ్ణి చూస్తే చచ్చేవాడైనా లేచును
378 ఇటుకలాడికి రవిక పెడితే కంపకుపెట్టి చింపుకొన్నదట
379 ఇత్యవులు కూయగా కోనంగుడేయగా అప్యేకదంతుడు
పున్నపుంసకమొక్క ఆడనమ్మా
380 ఇత్యర్గలు ఇగురు ఇతిభావాలు పులుసు
381 ఇదిగోపులి అంటే అదిగో తోక అన్నట్లు
382 ఇనప గుగ్గిళ్ళుగాని మినప గుగ్గిళ్ళుకావు
383 ఇన్నీ ఇన్నీ తిన్నమ్మ యిల్లు నాశనం చేసెనట
384 ఇరుము కరిగినచోట ఈగల కేమున్నది
385 ఇనుముతీట పేముపట్టిన చెయ్యి కూర కుండవు
386 ఇనుమునుగూర్చి అగ్నికి సమ్మెటపెట్లు
387 ఇనుము విరిగి తేఅతకవచ్చునుగాని మనసువిరిగి తేఅతకదు
388 ఇన్నాళ్లు బ్రతికి యింటి వెనుక చచ్చినట్లు

389 ఇప్ప పూవులకు వాసన వెతకవలెను

390 ఇరుగింటమ్మా పొరుగింటమ్మా మా యింటాయన గోడు చూడు

391 ఇనుపోటీల యిల్లు చెడును. వాతనొవ్వల వాళ్ళు చెడును

392 ఇనుసున కండెన పెట్టక పరమేశ్వరు బండియైన బారదు

393 ఇలిటప్రవాహము యింటికి చేటు కొమ్ములబర్రె కొట్టానికి చేటు

394 ఇల్లలుకగానే పండుగ అవుతుందా

395 ఇల్లాలు గుడ్డిదయితే ఇంటి కుండలకు చేటు

396 ఇల్లు కట్టిచూడు పెళ్ళి చేసిచూడు

397 ఇల్లు కాలబెట్టి జల్లెడతో నీళ్లు పోసినట్లు

398 ఇల్లు కాలి ఒకడేడుస్తుంటే ఒళ్ళు కాలి ఒకడేడ్చినట్లు

399 ఇల్లు కాలినా యిల్లాలు చచ్చినా గొల్లుమానదు

400 ఇల్లు కాలింది జగమయ్యా అంటే నా జోలె కప్పరా నాదగ్గనున్నది అన్నాట్ట

401 ఇల్లు కాలుచుండగా వాసాలు దూసుకున్నట్లు.

402 ఇల్లు గెలువలేనివాడు రచ్చ గెలుచుగా

403 ఇల్లు పడిపడి యింటివాసాలు లెక్కపెట్టినట్లు.

404 ఇల్లు తిరిగిరమ్మంటే యిలారం తిరిగివచ్చినట్లు.

405 ఇల్లు మింగే అత్తగారికి యుగంమింగే కోడలు.

406 ఇల్లు ఇరకాటం ఆలి మర్కటం

407 ఇల్లు యేడ్చే అమావాస్య, యిరుగుపొరుగూ యేడ్చే తద్దినం, వూరుపడేడ్చే పెండ్లి రేవు.

408 ఇల్లువిప్పి పందిరి వేసినట్లు.

409 ఇల్లు వెడలగొట్టగా విడుపులశృంగారం, మొగుడు వెళ్ళగొట్టగా ముత్తలశృంగారం.

410 ఇల్లువెడలిపోరా నంబీఅంటే నామాన్యం ఎక్కడ అన్నాట్ట

411 ఇల్లెక్కి కొరవితిప్పినట్లు.

412 ఇల్లెల్లాకొట్టితే తట్టెడు పెంకులు లేవు.

413 ఇల్లేతీర్థం, వాకిలేవారణాసి, కడుపే కైలాసం.

414 ఇవతలచేర, అవతలసొర, నడుమరామరాజ్యం.

415 ఇవ్వనిమొండికి విడువనిచెండి.

416 ఇషుంటారమ్మంటే యిల్లంతా చేసుకున్నట్లు.

417 ఇసుకతక్కిడి పేడతక్కిడి.

418 ఇస్తేవాయనం పుచ్చుకుంటే వాయనం.

419 ఇస్తేచెడేదిలేదు చస్తేవచ్చేదిలేదు.

420 ఇస్తేపెండ్లి ఇవ్వకపోతే పెటాకులు.

421 ఇంట్లోవస్తు బైటదస్తు

422 ఇంట్లో ఇల్లాలే లేదంటే పెండ్లామా అని పిలిచాడట.

423 ఇది చలమో ఫలమో!

424 ఇంటిపిల్లికి పొరుగింటి పిల్లితోడు.

425 ఇంట్లోలింగాకారం, దోవలోచక్రాకారం, యిక్కడ జడలాకారం, యెక్కడా అన్నాకారంలేదు అన్నాడట.

## ఈ

426 ఈ అంబటికేనా యిరవైనాలుగు నామాలు

427 ఈ కంటికే రెప్పలు దూరమా

428 ఈగకు యిలి పాముకు బలిపుట్టదు

429 ఈచేతచేసి ఆచేత అనుభవించినట్లు

430 ఈడ్పు కాళ్ళవానికి యిద్దరు భార్యలు ఒకతె యీడువ, ఒకతె ఏడువ

431 ఈతకు మించిన లోతు లేదు, గోచీకిమించిన దరిద్రము లేదు

432 ఈతగింజ యిచ్చి తాటిగింజ లాగేవారు

433 ఈతక్రింద పాలు త్రాగినా కల్లే అంటారు

434 ఈతముల్లు విరగదొక్కే కాలము

435 ఈదబోతే తాగనీళ్ళు లేవు

436 ఈన గాగాచి నక్కలపాలు

437 ఈదాడన్న గోదాడన్నట్లు

438 ఈదులకుపోయినవాడు యిల్లుకాలినా రాడు తాళ్ళలోకి పోయినవాడు తండ్రిచచ్చినా రాడు

439 ఈరుతీస్తే పేనువచ్చినట్లు

440 ఈనెల వడ్డీ వచ్చేనెల మొదలూ లేదు

441 ఈ పిల్లి ఆపాలు తాగదు

442 ఈవూరికి ఆవూరెంతో ఆవూరికి యీవూరూ అంతే

443 ఈయని మొండికి విడువని చెండి

444 ఈవూళ్లో పెద్దలు ఎవరంటే తాళ్ళు, దాతలు ఎవరంటే చాకళ్లు

## ఉ

445 ఉంగరాల చేతితో మొట్టితే నొప్పివుండదు

446 ఉంచేలిక్కి పోతేకొడవలి

447 ఉంటే వూరు లేకపోతే పాడు

448 ఉండనిస్తే పండుతుంది ఊడదీస్తే ఎండుతుంది

449 ఉండ లేకపోతే బండకొయ్య బొందను వేయుమన్నట్టు

450 ఉండేదానికి స్థలమిస్తే పండుకొనుటకు మంచమడిగినట్లు

451 ఉండిచూడు వూరిఅందం నానాటికిచూడు నా అందం

452 ఉట్టిమీద వెన్నవుండగా ఊరంతా వెన్నకోసం దేవులాడినట్లు

453 ఉండేదిగట్టు పోయిందిపొట్టు

454 ఉండేవల్లా వుండగా ఉపధ్యాయులవారి భార్యకు దడిబియ్యం

455 ఉండ్రాళ్ళు పిండివంటాకాదు వుండ ధాన్యముకాదు

456 ఉట్టికెక్క లేనమ్మ స్వర్గానికెక్కునా

457 ఉడకకే ఉడకకే ఓపుల్లిగడ్డ నీవెంత ఉడికినా నీకంపుపోను

458 ఉడకవే కుండా ఉగాదిదాకా అంటే నాకేమిపనిలేదు ఏరువాకదాక అన్నట్లు

459 ఉడికినమెతుకులు తిని వూళ్ళోఉండేవాణ్ణి నాకు యిత్తరులతో పనియేమిటి

460 ఉడతకు ఉడతాభక్తి

461 ఉడుతకేలరా ఊళ్ళోపెత్తనం

462 ఉడుముకు రెండునాలుకలు

463 ఉసుమును చంకబెట్టుకొని వూళ్లో ప్రవేశించినట్లు

464 ఉసుముపోయినా చెయ్యివస్తేచాలు

465 ఉడుకు జుర్రితే నోరు కాలుతుంది

466 ఉతికేవారికిగాని చాకలి వుతకడు

467 ఉత్తచెవికన్నా తాటాకుచెవి మేలు

468 ఉత్తచేతులు మూరవేసినట్లు

469 ఉత్తముండకన్నా అత్తముండమేలు

470 ఉత్తరకుమార ప్రతిజ్ఞలు

471 ఉత్తరంచూచి యెత్తరగంప

472 ఉత్తర ఉరిమినా పాము తరిమికరచినా తిరుగదు

473 ఉద్యోగం పురుషలక్షణం అదిపోతే అవలక్షణం

474 ఉద్యోగం పురుషలక్షణం అన్నాడు గొడ్డలితేరా నిట్రాడు నరుకుదాము

475 ఉన్నది ఒకకూతురు వూరెల్లా అల్లుళ్ళు

476 ఉన్నమాట అంటే వులుకు

477 ఉన్నమాట చెప్పితే వూరు అచ్చిరాదు

478 ఉన్నవాడు వూరికిపెద్ద, చచ్చినవాడు కాటికిపెద్ద

479 ఉపకారం అంటే వూరినుంచి లేచిపోయినట్లు

480 ఉపకారమునకు పోతే అపకారం వెంటనే వచ్చినది

481 ఉపనయనం నాటిమాట ఉండక మానదు

482 ఉపాధ్యాయులవారు ఉక్తం ఉక్తం

483 ఉపాధ్యాయులు ఏమి చేస్తున్నాడంటే తప్పులు వ్రాసి దిద్దుకుంటున్నాడు

484 ఉపాయం యెరగనివాణ్ణి ఊళ్ళో ఉండనివ్వకూడదు
485 ఉప్పులో ముప్పాతిక వుంటే ఉత్తముండైనా వంగుతుంది
486 ఉప్పునూనె ఊరకరాగా అలిసిగొట్టనా వశమా
487 ఉప్పు తిన్నవాడు నీళ్లు తాగుతాడు
488 ఉప్పువాడూ చెడె, పప్పువాడూ చెడె, తమలపాకుల వాడు తమాం చెడె
489 ఉభయపతితోటూ తిని గద్ధరికొను నీళ్ళుత్రాగి [illegible] హూ అంటావా ఉత్తమాశ్వమా ?
490 ఉభయ భ్రష్టత్వము ఉపరిసన్యాసము
491 ఉభయ బ్రష్టత్వ ఉప్పరి సన్యాసత్వము
492 ఉయ్యాలలో పిల్లనువుంచి వూరెల్లా తిరిగినట్లు
493 ఉరుకు ఉరుకుమనే వాడేగాని కూడా ఉరికేవాడు లేడు
494 ఉల్లిచేసిన మేలు తల్లి చేయదు
495 ఉల్లి పది తల్లుల పెట్టు
496 ఉల్లిపాయంత బలిజ ఉంటే వూరంతా చెరుస్తాడు
497 ఉల్లి ముట్టనిది వాసనరాదు
498 ఉల్లివుంటే మల్లి వంటలక్క
499 ఉసురువుంటే వుప్పు అమ్ముకొని బ్రతుకవచ్చు
500 ఉస్త్రికాయ ఊరనెంత అది నంజబెట్టనెంత
501 ఉల్లిగడ్డ తరిగితే వారికీనే దుఃఖము వచ్చును
502 ఉన్నవూరా, మున్న ప్రజా
503 ఉన్న శాంతం ఊడ్చుకపోయిందిగాని అసలు కోపమే లేదు

## ఊ

504 ఊచగల మగవాడు ఊరికిపోతే పెసరచేనుఅడ్డమాయెనట
505 ఊడుగవిత్తనంవంటివాఁడు
506 ఊదరగూ డెన్నాళ్ళు ఉద్యోగం బెన్నాళ్ళు
507 ఊరంతా న్యాగిముఖము దాసరి తాళ్ళముఖము
508 ఊపిరిపట్టితే బొజ్జనిండునా
509 ఊరంతాచుట్టాలు ఉట్టికట్టటానికి తావులేదు
510 ఊరంతా నాన్నకు వణికిస్తే నాన్న అమ్మకు వణికినట్లు
511 ఊరంతా వడ్లుయెండబెట్టుకుంటే నక్క తోక యెండబెట్టు
కున్నదట
512 ఊరకుంటు, అడవివేడి
513 ఊరంతాఉల్లి నీవెందు కేతల్లి
514 ఊరపిచ్చుకకు తాటికాయంత గూద
515 ఊరపిచ్చుకమీద తాటికాయ ఉంచినట్లు
516 ఊరపిచ్చుకమీద వాడివబ్రహ్మాస్త్రమా !
517 ఊరించి ఊరించి ఉగాదినాడు బూరిచ్చెనట
518 ఊరికంతకు ఒకత్రోవ ఉలిపికట్టెకు ఒకత్రోవ
519 ఊరికంతకు ఒకరోగముదైతే యెవరివద్ద అడుతుంది
520 ఊరికిపోయేవానికి లేకపోయినా, బహిర్భూమికి పోయే
వానికి భత్యము కట్టుమన్నట్టు
521 ఊరికి ఉపకారంగా భార్యకు చీరకొనిపెడతాను ఇంటికి
డబ్బుయివ్వండి అన్నాడట

522 ఊరిజబ్బు చాకలి యెరుగును, ఉద్యోగిజబ్బు బంట్రౌ
తెరుగును

523 ఊరికేవస్తే నాంవా డింకొకడున్నాడు

524 ఊరికే ఉండలేకపోతే ఉరిబెట్టుకో

525 ఊరిపిడుగువచ్చి వీరిసెట్టిని కొట్టుకపోయింది

526 ఊరిమీద నూరుపడ్డా, కరణంమీద కానుపడదు

527 ఊరివాడికి కాటిభయం పొరుగూరువాడికి నీటిభయం

528 ఊరివారిబిడ్డను నగరువారుకొట్టితే నగరివారిబిడ్డను నారా
యణ కొట్టుతాడు

529 ఊరుఉన్నది చిప్పఉన్నది

530 ఊరుఉస్తికాయంత సిద్ధాంతం తాటికాయంత

531 ఊరుపొమ్మంటున్నది కాడురమ్మంటున్నది

532 ఊరువిడచి పొరుగూరు వెళ్ళినా పూనినఖర్మం విడదు

533 ఊరువారి నడ్లపుణ్యాన మా అత్తముత్తిపుణ్యాన, నాకు
నేడు భోజన మమరింది అన్నాడట

534 ఊరేచేరవద్దు కొత్తాఅంటే గుర్రాన్ని ఎక్కడకట్టేసేది
అన్నాట్ట

535 ఊళ్ళోయేలే కుమారుడికన్నా ఉపాదానంయెత్తే పెని
మిటి మేలు

536 ఊరిపీడ పీరిశెట్టిని కొట్టినట్లు
537 ఊరి ముందుకువచ్చి నా పెండ్లాము బిడ్డలు యెట్లున్నా
రన్నాడట

## ఋ

538 ఋణమే ప్రణం
539 ఋణశేషం, ప్రణశేషం, అగ్నిశేషం, ఉంచకూడదు
540 ఋషిమూలము, నదీమూలము, స్త్రీమూలం విచారించ
కూడదు

## ఎ

541 ఎంగిలిచేత్తో కాకికైనావిదపదు
542 ఎంచబోతే మంచమంతా కంతలే
543 ఎంచి నేస్తే ఆరి తరుగునా
544 ఎండబడితే వుండబడుతుంది వుండబడితే వండబడుతుంది
వండబడితే తిండబడుతుంది తిండబడితే పండబడుతుంది
పండబడితే చీకటిపడుతుంది
545 ఎండుమామిడి టెంకలు ఒడిలోపెట్టుకొని ఎవరితాడు
తెంపటానికి వచ్చినావోయి వీరన్నా అన్నాడట
546 ఎంతదరో నరకడికి చేంత్రాడు వెదుకుతున్నాడు
547 ఎంతపొద్దుఉండగా లేచినా తుమ్మకుంటవద్దనే తెల్లవారింది
548 ఎంతచెట్టు కంతగాలి
549 ఎంతమంచిగొల్లకైనా ఇప్పకాయంత వెర్రివుంటుంది
550 ఎంతమంచి వందిఐనా అమేధ్యం తినకమానదు

551 ఎందుకుఏడుస్తావురా పిల్లవాడాఅంటే ఎల్లుండి మావాళ్ళు కొట్టుతారు అన్నాడట
552 ఎక్కడకట్టితేనేమి మనమందలో యీనితేసరి
553 ఎక్కడకొట్టినా కుక్కకు కాలుకుంటు
554 ఎక్కడనైనా బావాఅనవచ్చునుగాని వంగతోటదగ్గర బావాఅనకూడదు
555 ఎక్కడున్నావే కంబళీఅంటే వేసినచోటనేవున్నా వెంబళీ అన్నదట
556 ఎక్కడికిపోతావు కిథమ్మాఅంటే వెంటనేవస్తాను పదమ్మా అన్నదట
557 ఎక్కితే గుర్రపురౌతు దిగితే కాలిబంటు
558 ఎక్కినవానికి ఏనుగులొజ్జ
559 ఎక్కిపోయి పట్టిచూచి దిగివచ్చి రాళ్ళురువ్వినాడట
560 ఎక్కిరించబోయి వెలకిలబడ్డాడట
561 ఎక్కువఅంటే ఎద్దుకుకోపం దిగుఅంటే కుంటివానికికోపం
562 ఎచ్చులకు ఏలూరుపోతే తన్ని తలగుడ్డలాకున్నారట
563 ఎగదీస్తే బ్రహ్మహత్య దిగదీస్తే గోహత్య
564 ఎగరబోవుచు బోర్లబడి యీవుకు అచ్చిరాదన్నాడట్టు
565 ఎత్తుకతిన్నవాణ్ణి పొత్తులో పెట్టుకుంటే అంతాలీసిబొంతలో పెట్టుకొనెనట
566 ఎత్తుకొని తిన్నబోలె ఎదురుగావస్తే సంకనున్నజోలే సలాం చేసిందట
567 ఎత్తుపడ్డ గొడ్డు పులికి జడుస్తుంది

568 ఎదట అన్నదిమాట యెదాన పెట్టింది రాత
569 ఎదటఉన్నవాఁడు పెళ్లికొడుకు
570 ఎదటపొయ్యిమండితే తనపొయ్యిలోనీళ్ళు పోసుకున్నట్లు
571 ఎదురుపడ్డమ్మ ఎండిపోయినదట
572 ఎద్దుతన్నునని భయపడి గుఱ్ఱముచాటున దాగినాడట
573 ఎద్దుదున్నగా పిణుజు లోగిరించినదట
574 ఎద్దునడిగా గంతకట్టటం
575 ఎద్దునుకొద్దిలో కొనరాదు బట్టలు బారిలోకొనరాదు
576 ఎద్దునుజూస్తే ముద్దేగాని దున్నబోతే దుఃఖమువస్తుంది
577 ఎద్దునెక్కినవాఁడే లింగఁడు గద్దనెక్కినవాఁడె రంగఁడు
578 ఎద్దుపుండు కాకికిముద్దా
579 ఎద్దుఈనెనంటే కొట్టానగట్టమన్నట్టు
580 ఎద్దుయెండకులాగ దున్ననీడకులాగ
581 ఎద్దులవెంబడే తాళ్ళు
582 ఎద్దుమోసినంత గోనెపట్టినంత
583 ఎద్దులాగున్నావు తేలుమంత్రంరాదా
584 ఎద్దులుబండియు నేకమై కొండమీదికిపోవును
585 ఎద్దేమియెరుగురా అటుకులరుచి గాడ్దేమిఎరుగురా గంధపు
వాసన
586 ఎనుబోతుమీద వానకురిసినట్లు
587 ఎనుము యీనినది రెడ్డీఅంటే నీకేమికద్దేబొడ్డీఅన్నట్లు
588 ఎన్నడుఎరగనిరెడ్డి గుఱ్ఱముఎక్కితే వెనకముందాయెను
589 ఎన్నిబూతులైనా పిడికెడు కొర్రలుకావు

590 ఎన్నో వ్రణములు కోసినాను గాని నా వ్రణమంత తీపు లేదు

591 ఎప్పటిఅమ్మకు నిప్పు కోగతి

592 ఎప్పటిమేలు అప్పటికే

593 ఎరగనివూళ్ళో యెమ్మో చేస్తే దేముడు నీ మొగుడు
వడుకుతాడా

594 ఎముకలేనినాలుక ఎటుతిప్పినా తిరుగుతుంది

595 ఎరుకపిడికెడు ధనం

596 ఎరుకసత్యము కాదు వాక్కులోను కాదు

597 ఎరువులసొమ్ము యెరువులవారు ఎత్తుకపోతే పెండ్లికొడుకు
ముఖాన పేడనీళ్ళు చల్లినట్టవుతుంది

598 ఎరువులసొమ్ము బరువులచేటు తియ్యాపెట్టా తీపులచేటు
అందులో ఒకటిపోతే అప్పులచేటు

599 ఎఱ్ఱనుచూపి చేపను పట్టినట్లు

600 ఎలుక యేట్లోపోతేనేమి పిల్లి బోనులో పోతేనేమి

601 ఎలుక ఎంత ఏడ్చినా పిల్లి తనపట్టు వదలదు

602 ఎలుకకు పిల్లి పొంచువేసినట్లు

603 ఎలుకకు పిల్లి సాక్ష్యము

604 ఎలుకచావుకు పిల్లి మూర్ఛపోవునా

605 ఎలుకమీద కోపాన యిల్లు చిచ్చుబెట్టుకున్నట్లు

606 ఎల్లవారలమ్మల బ్రతుకు తెల్లవారితే తెలుస్తుంది

607 ఎలుగుబంటికి దంతసము తీసినట్లు

608 ఎల్లిశెట్టి ఎక్కయే లెక్క

609 ఎవరబ్బ సొమ్మురా యెక్కి యెక్కి ఏడ్చేవు

610 ఎవరికిపుట్టిన బిడ్డవురా యెక్కియెక్కి ఏడ్చేవు

611 ఎవరికి వారే యమునాతీరే

612 ఎవరికొంప తీయడానకు యీ జంగం వేషం వేసినావు

613 ఎవరిజానతో వారు యెనిమిది జానలే

614 ఎవరినీళ్ళలో వారే మునుగవలెను

615 ఎవరిప్రాణము వారికి తీపు

616 ఎవరి పైగుడ్డ వారికి బరువా ?

617 ఎవరివల్ల చెడ్డావోయి వీరన్నా అంటే నోటివల్ల చెడ్డానోయి కోటమరాజా అన్నాడట

618 ఎవరు ఏమిచేసినా యింటికి ఆలు అవుతుందా దొంతికి కడవ అవుతుందా

619 ఎవరుయిచ్చినది యీ మావ్రా అంటే నేనే యిచ్చుకొన్నాను అన్నాడట

620 ఎద్దున్నవానికి బుద్ధి ఉండదు, బుద్ధి ఉన్నవానికి ఎద్దుండదు

621 ఎద్దులేని సేద్యము చద్దిలేని పైనము

622 ఎనుము తప్పెనని గుఱ్ఱము వెదక దాగినట్లు

623 ఎవరిపుండు వారికి నొప్పి

624 ఎద్దువలెతిని మొద్దువలె నిద్రపోతాడు

# ఏ

625 ఏకముండం గృహచ్ఛిద్రం ద్విముండం గృహనాశనం త్రిముండం గ్రామనాశంచ చతుర్ముండంచ పట్టణం అథవా పంచముండంచ బ్రహ్మాపట్ల వినశ్యతి

626 ఏకాదశ బ్రాహ్మడా అంటే కాలేకొరివి యెగసన తోస్తావా అన్నాడట ద్వాదశ బ్రాహ్మడాఅంటే ఆపదలు కాపురాలు చేస్తవా అన్నాడట

627 ఏకాదశినాడు కాలుఅంటుకుంటావేమి అంటే అది నిత్య వ్రతము నేడే ఆరంభము అన్నాడట. మర్నాడు తల యెందుకు అంటుకోలేదు అంటే నిన్నటితో వ్రతసమాప్తి అన్నాడట

628 ఏకాలు జారినా పిల్లకే మోనము

629 ఏకులవంటి మెతుకులు పోసుకుని యెనుప పెరుగు నేను కొని యువరాలిని గనుక తింటున్నాను గాని దగ్గరకు రాకండి పిల్లల్లారా జడుసుకు నేరు

630 ఏకులు వుంచితే బుట్ట చినుగుతుందా

631 ఏగాలికి ఆ చాపయెత్తినట్లు

632 ఏటి ఆవలి ముత్యములు తాటికాయలంతేసి

633 ఏటికి యెప్పుడు పోయినావు, యిసుక యెప్పుడు తెచ్చి నావు అంటే ఆడువారు తలిస్తే అది యెంతసేపు అన్నదట. మగవారు తలిస్తే యిది యెంత సేపు అని నాలుగు బాదినాడట

634 ఏటిదరి మ్రానికి ఎప్పుడు చలనము
635 ఏటి యీతకు లంక మేతకు సరి
636 ఏటి వద్ద నక్క కాగానే పాటి రేవు ఎరుగునా
637 ఏటివొడ్డు చేను
638 ఏట్లో వంకాయలు కాస్తవా అంటే కాస్తవి అన్నట్లు
639 ఏట్లో వేసినా యెంచి వేయవలెను
640 ఏడిచేదాని మొగుడు వస్తే నా మొగుడు వస్తాడు
641 ఏడిచే బిడ్డకు అరటిపండు చూపినట్లు
642 ఏడుపులో ఏడుపు యెడమచెయ్యి బయట పెట్టమన్నట్లు
643 ఏడుస్తూ యేరువాక సాగితే కాడిమోకులు దొంగలెత్తుక పోయినారట
644 ఏదుకు పెడతల బుద్ధి
645 ఏతాంపాటకు యెదురుపాట లేదు
646 ఏకీకానివేళ గేదెయీనినట్లు
647 ఏట్లో పారేసినీళ్ళు యెవరుతాగితే యేమి
648 ఏట్లో ఉదకం ఉన్నది సూర్యదేవా
649 ఏట్లో కలిపిన చింతపండు
650 ఏట్లో పడ్డవానికి యెన్నో యెన్నికలు
651 ఏనుగంత తండ్రి యుండుటకంటె యేకంతతల్లి యుండుట మేలు
652 ఏనుగు యెత్తుపడితే దోమ దొబ్బసాగెనట
653 ఏనుగుకు కాలు విరగడమూ దోమకు రెక్క విరగడము సమము
654 ఏనుగకు ఒకసీమ, గుఱ్ఱానికి ఒకవూరు, బఱ్ఱెకు ఒక బానిస

655 ఏనుగకు వెలక్కాయ లోటలోట
656 ఏనుగ దాహమునకు చూరునీళ్లు
657 ఏనుగను చూచి కుక్క మొరిగినట్లు
658 ఏనుగను తెచ్చి యేకులబుట్టలో పెట్టి అది తన నెత్తిన బెట్టు
కొని తన్ను యెత్తుకో అంటాడు
659 ఏనుగు నెక్కినవారు కుక్కకూతకు జడియరు
660 ఏనుగు పడుకొన్నా గుఱ్ఱమంత యెత్తు
661 ఏనుగు మ్రింగిన వెలగపండు
662 ఏనుగుమీద పోయేవాణ్ణి సున్నమడిగినట్లు
663 ఏనుగులు తినేవాడికి పీనుగులు పిండివంటా
664 ఏనుగుమీద దోమ వాలితే యెంతబరువు
665 ఏనుగుమదిస్తే నెత్తినమన్ను వేసుకుంటుంది
666 ఏనుగుల పోట్లాటకు యెట్రింత రాయభారం
667 ఏపాటుతప్పినా సాపాటు తప్పదు
668 ఏపుట్టలో యేపామున్నదో
669 ఏమి అప్పాజీ అంటే కాలంకొద్ది రాయాజీ అన్నాడట
670 ఏమిచేసినా సమకాలంవారు మెచ్చరేకదా!
671 ఏమీ తోచకపోతే యెక్కిరించినాడట
672 ఏమిపోలిశెట్టి అంటే యెప్పటిమొత్తుకోళ్ళే అన్నాడట
673 ఏమీలేనమ్మకు యేమ్పులశృంగారం కలిగినమ్మకు కనుపుల
శృంగారం
674 ఏమీలేని ఆకులు యెగిరిపడితే అన్నీవున్న ఆకులు అణిగి
వుంటవి

675 ఏరు ఏడామడవుండగానే చీరవిప్పి చంకనబెట్టుకొని పోయినట్లు

676 ఏరుకొని తినే పక్షి ముక్కున ముల్లు విరిగినట్లు

677 ఏరు తీసినట్లు

678 ఏయెండ కా గొడుగు

679 ఏరు నిద్రపోయినట్లు

680 ఏరు మూరెడు తీస్తే కయ్య బారెడు తీస్తుంది,

681 ఏరెంత పారినా కుక్కకు గతుకు నీళ్ళే

682 ఏరెన్ని వంకలు పోయినా సముద్రములోకే

683 ఏరుదాటి తెప్ప కాల్చినట్లు

684 ఏరుముందా ? ఏరువాక పున్నమ ముందా !

685 ఏరైనా మూడు నేరాలు కాస్తుంది

686 ఏలినవారికి రేయుంబవలు లేదు

687 ఏరుకోవడానికి వ్రేళ్లు లేకపోతే ఎత్తుకు తినడానికి లేవా ?

688 ఏలేవాని యెద్దు పోతేనేమి, కాచేవాని కన్ను పోతేనేమి?

689 ఏవూరు యేతమా అంటే, దువ్వూరే దూలమా అందిట

690 ఏపాటూ చావకపోతే బాపట్లపంపండి

## ఐ

691 ఐశ్వర్యానికి అంతంలేదు

692 ఐసా పైసా

## ఒ

693 ఒక అబద్ధము కప్పడానికి వెయ్యి అబద్ధములు కావలెను

694 ఒంటికిలేని వ్యాధి కొనితెచ్చుకున్నట్లు

695 ఒంటికి ఓర్వలేనమ్మ రెంటికివోర్చు

696 ఒక కంచానతిని ఒకమంచాన పండుకొనేవారు

697 ఒకకంట సున్నము ఒకకంట వెన్నయు పెట్టుకొన్నట్లు

698 ఒక కిలకంటే తెల్లవారుతుందా

699 ఒకటేదెబ్బ రెండేముక్కలు

700 ఒకటొకటిగా నూరా ఒకేమాటు నూరా

701 ఒకనాటి భాగవతముతో మూతిమీసాలన్నీ తెగకాలినవి

702 ఒకనాడువిందు ఒకనాడు మందు

703 ఒకనాడు ధారణ ఒకనాడు పారణ

704 ఒకనికి ఇగురుకూరయిష్టము ఒకనికి పులుసుకూరయిష్టము

705 ఒకపూట తినేవాడు యోగి, రెండుపూటలా తినేవాడు భోగి, మూడుపూటలా తినేవాడు రోగి

706 ఒకచెయ్యి తట్టితే చప్పుడగునా

707 ఒకయొరలో రెండుకత్తు లిముడవు

708 ఒకబర్రె పూసుకొన్నది కాక అన్నిబర్రెలకూ పూసెను

709 ఒకరి కలిమికి యేడిస్తే ఒకకన్ను పోయినది, తనలేమికి యేడిస్తే రెండవకన్ను పోయింది

710 ఒకరిద్దరిని చంపితేగాని వైద్యుడుగాడు

711 ఒకవూరికి వెయ్యి దోవలు

712 ఒక్కకొడుకని ముద్దుగాచూస్తే మిద్దెయెక్కి వేళ్యలను చూచినాడట

713 ఒక్కకొడుకు కొడుకుకాడు ఒకకన్ను కన్నూకాదు

714 ఒక్కనాటి భాగవతమునకు ఉన్నమీసాలు గొరిగెనట

715 ఒక్కడి సంపాదన పదిమందిపాలు

716 ఒక్కొక్కరాయి తీస్తూవుంటే కొండలైనా తరుగుతవి

717 ఒళ్లువంగనమ్మ కాలిమట్టెలకు కందిపోయిందట

718 ఒళ్లువంగనివాఁడు దొంగలో కలిసినాడట

719 ఒళ్లువాచినరెడ్డీ, వళ్లు యేమిధరఅంటే అవిలేకనే నావొళ్లు వాచిందన్నాడట

720 ఒళ్లెరుగని శివము మనసెరుగని కల్ల వున్నదా?

721 ఒకఁడు తింటే మరిఒకఁడు వాంతిచేసుకున్నట్లు

722 ఒరగబెట్టి తాగేది చరచరాకంచవాఁడు

723 ఒక చెంప కొట్టితేపాలు ఒకచెంపకొట్టితే నీళ్లు

724 ఒకచేత పసుపు ఒకచేత ముసుగు

725 ఒక్కపొద్దుమాట కుక్కయెరుగునా

726 ఒళ్ళంతా తడిసినవెనుక వోవలేనివానికైనా చలిలేదు

## ఓ

727 ఓ కారం రానివాడు వడ్లు గుణించినట్లు

728 ఓడలు బండ్లనా వస్తవి, బండ్లు నోడలన వస్తవి

729 ఓడు ఓడంటే కంచమంతా నోను అన్నట్లు

730 ఓ పనివాఁడు కోరనిది ఒంటనివాఁడు ఆడనిది లేదు

731 ఓ పనివానికి వద్దన్నవారే తల్లి దండ్రులు

732 ఓచీ ఓచీ నీవు వడ్లుదంచు నేను పక్క లేగ గీస్తాను

733 ఓరిస్తే ఓరుగల్లు పట్నమౌతుంది

734 ఓరుగాలిలో దీపంపెట్టి దేముడా నీ మహాత్మ్యమన్నట్లు

735 ఓర్చలేనమ్మ వడిని నిప్పులు కట్టుకుంటే వడీ దడీ కూడా కాలింది.

736 ఓర్చలేనిరెడ్డి వుండీ చెరిచెను, చచ్చీ చెరిచెను

737 ఓలి తక్కువని గుడ్డిదానిని పెండ్లాడితే దొంతి కుండలన్నీ పగుల గొట్టినదట

738 ఓహో కనుక్కోలేక పోయినాను గదా! అన్నట్లు

739 ఓలో సగంచెప్పు నాయనా అన్నట్లు

740 ఓర్చిన పశువుకు తేటనీరు

741 ఓడపగిన కళాసు సామెత

## ఔ

742 ఔషధాలకు అపథ్యాలకు చెల్లు రోగము పై పెచ్చు

## క

743 కంకణాలచెయ్యి ఆడితే కడియాలచెయ్యి ఆడుతుంది

744 కంచంఅమ్మి మట్టెలు కొన్నట్లు

745 కంచిఅంత కాపురం గడ్డలు చేసినట్లు

746 కంచు మ్రోగినట్లు కనకంబు మ్రోగునా

747 కంటికి ఇంపైతే కడుపుకుయింపు

748 కంటికికన్నా పంటికిపల్లు

749 కంటికిరెప్ప కాలికిచెప్పు

750 కంఠగత ప్రాణం

751 కండ్లకు గంతకట్టి అడవిలో వదలినట్లు

752 కండ్లకుదూరమైతే చెవులకు దూరమా?

753 కంటికితగిలేపుల్ల కనిపెట్టవద్దా

754 కండ్లు చెరిపిన దేముడు మతియిచ్చినట్లు

755 కండ్లార్చినమ్మ యిండ్లార్చును

756 కండ్లుపోయినతర్వాత సూర్యనమస్కారములు

757 కండ్లుపుండగానే కాటుక

758 కండ్లుపోయినంత కాటుక

759 కందకు చేమకులేని దురద తోటకూరకా

760 కందకులేనిదురద బచ్చలికేమి

761 కండ్లు పోగొట్టిన దేముడు యిండ్లుచూపడా

762 కంసాలివాయ కంసాలికిగాని తెలియదు

763 కంసాలివద్ద వుండవలె కుంపట్లో వుండవలె

764 కంబళిలోతింటూ రోమములు లెక్కించినట్లు

765 కక్కిన కుక్కవద్దకు కనిన కుక్కవద్దకు కానివాణ్ణికూడా పంపకూడదు

766 కక్కినకూడు

767 కట్టినవానికి ఒకయిల్లు అయితే కట్టనివానికి వేయియిండ్లు

768 కట్టినవారొకరు కాపురంవుండేవారొకరు

769 కట్టినయింటికి పణుకులు చెప్పేవారు వేయిమంది

770 కట్టుకున్నఆమె పెట్టుకున్నఆమె వుండగా యెదురు వచ్చిన ఆమె యెండిపోయినదట

771 కట్టె పుచ్చిన చెడును మనుష్యుడు రంజిన చెడును

772 కట్టెయస్వాహా, కంపాయస్వాహా; నీకునాకు చెరిసగాయ స్వాహా

773 కొయ్యారా కొయ్యారా పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయలంత అన్నాడట

774 కట్టెవంకర పొయ్యి తీరుస్తుంది

775 కట్టెలేదు పుడకాలేదు కాచిపొయ్యి నీళ్లాలేవు వదనోయి అల్లుడా బావిగట్టుకు

776 కడగాబోయే శనైశ్చరుండా మా యింటిదాకా వచ్చి పొమ్మన్నట్లు

777 కడవంత గుమ్మడికాయైనా కత్తిపీటకు లోకువ

778 కడి అంటే నోరుతెరచి కళ్ళెము అంటే నోరుమూసినట్లు

779 కడి గండము గాచును

780 కడుపు కూటికి యేడిస్తే కొప్పు పూలకు ఏడ్చిందట

781 కడుపుతో వున్నమ్మ కనకమానునా, వండినమ్మ తినక మానునా

782 కడుపునిండా గారెలు తింటే వొంటి నిండ జ్వరము

783 కడుపునిండిన బేరము

784 కడుపునిండిన వానికి గారెలు చేదు

785 కడుపులోనిబిడ్డ కడుపులో వుండగా కొడుకు పేరు సోమలింగం

786 కడుపులోని మాటఅంటే వూరంతా అవుతుంది

787 కడుపులో లేనిది కావిలించుకుంటే వస్తుందా

788 కడుపువస్తే కనే తీరవలెను

789 కతలనూరి మొగుడు కమ్మలు చేయిస్తే, అప్పాలకూటి మొగుఁడు అమ్ముక తిన్నాడట

790 కతికితే అతకదు

791 కత్తితీసి కంపలోవేసి యేకుతీసి పొడుచుకుంటా నన్నట్లు

792 కత్తిపోటు తప్పినా కలంపోటు తప్పదు

793 కత్తి మొత్తన అత్త మంచి లేదు

794 కత్తి వాడియా కలం వాడియా

795 కత్తెరపోటుకు కదల పారుతుంది

796 కద్దు అనడానికి లేదు, అనడానకు దీనికే అధికారమా

797 కథకు కాళ్లులేవు ముంతకు చెవులు లేవు

798 కననిది బిడ్డకాదు, కట్టనిది బట్టకాదు

799 కని గ్రుడ్డి, విని చెవిటి

800 కనుక్కొని రారా అంటే కాల్చి వచ్చేవాఁడు

801 కనుమకాకర భోగి పొట్లకాయ

801 కన్నతల్లికైనా కనుమరుగుండవలె

802 కన్నతల్లిని కాళ్ళువట్టి ఋడ్చి పిన్నతల్లికి పెట్టరా పిండ ప్రదానం

804 కన్నుకు తగిలేవుల్ల కనిపెట్టవద్దా

805 కన్ను యెరుగకున్నా కడుపు యెరుగును

806 కన్ను మూస్తే కల

807 కన్నేలపోయెనోయీ కనకలింగమా అంటే చేసుకున్న ఖర్మమోయీ శంభులింగమా అన్నాడట

808 కప్పకుకాటు బ్రాహ్మణునకు పోటులేదు

809 కమ్మగట్టు గడపదాటదు

810 కమ్మని తమ్మని నమ్మరాదు

811 కమ్మనీచు కడిగినాపోదు

812 కమ్మరివీధిలో సూదులమ్మినట్లు

813 కరివేపాకు కోసేవాడు వాగినట్లు

814 కరువున కడుపుకాల్చిన అమ్మను యెన్నటికి మరువను

815 కరువులో బిడ్డనమ్ముకున్నట్లు

816 కర్ణప్రతాపం

817 కర్ణుడులేని భారతము, శాంతిలేని కషాయము

818 కర్మకు అంతమూ లేదు కాలమునకు నిశ్చయమూ లేదు

819 కర్మముగల మొగుణ్ణి కంబట్లోకట్టి బుజముమీద వేసుకొంటే జారి వీధిలో పడ్డట్లు

820 కర్రలేనివాణ్ణి గొర్రెఅయినా కరుస్తుంది

821 కర్రికికర్ర— కపిలగోవు

822 కలకాలపు దొంగ కానినాడు దొరుకుతాడు

823 కలబంద యెండు కోడలి కొత్తా లేదు

824 కలుగో పాలు తాగడానికి కంచుదైతేనేమి కనకపుదైతేనేమి

835 కలుగో భోగము

826 కలవారి ఆడబడుచుకు కాకరకాయ కానరాదు

827 కలహామున్న కొంపలో కట్టబట్టలుండవు

828 కలిగితే కాళ్ళుముయ్య లేకపోతే మోకాళ్ళుముయ్య

829 కలిగినయ్య గాదె తీసేటప్పటికి లేనివాని ప్రాణంపోయినదట

830 కలిగినయ్య కలిగినయ్యకేపెట్టును లేనయ్య కలిగినయ్యకే పెట్టును

831 కలిగినవారింటికి కడగొట్టుకోడలు అయ్యేకన్నా పేద వారింట పెద్దకోడలగుట మేలు

832 కవిలిపండ్లుపండితే కరువులు వచ్చును

833 కసవు తీయనిమడి దేవుడులేనిగుడి

834 కలిగినవారి కందరు చుట్టాలే

835 కలిసిపోసి కలిసికట్టినా వుట్టినవంకకే చూస్తాడ

836 కలిమికులాల మిండడు

837 కలిమిలేములు కావడికుండలు

838 కలియుగం రెండురోజులూ పోవాలి

839 కలియుగం రావణాసురుడు

840 కలియుగ భీముడు

841 కలిసివచ్చే కాలమున నడిచివచ్చే పిల్లలుపుట్టుదురు

842 కల్లుకుండవద్ద కయ్యము, జుట్టులాక్కుపోయే దెయ్యము

843 కల్పవృక్షంక్రింద గచ్చపొద మంచిగంధముచుట్టు నాగుబాము

844 కల్లపైడికి గరుకులు మెండు

845 కల్లపైడికి కాంతిమెండు

846 కష్టపడి యిల్లుకట్టుకొని కల్లుత్రాగి తగలబెట్టినట్లు

847 కష్టసుఖములు కావడికుండలు

## కా

848 కాకము గుడిమీదనున్న గరుడుండగునే

849 కాకి కరుచుంటే గుండె ఝల్లుమంటుంది

850 కాకికి కలిచల్లడు పిట్టకు పిడికెడేయడు

851 కాకి కండాగుండిగాని కోకిల పిరికి

852 కాంచన కేతకీ కుసుమగాత్రి

853 కాకిని తెచ్చి పంజరములో పెట్టితే చిలుకవలె పలుకునా?

854 కాకిపిల్ల కాకికిముద్దు

855 కాకి పుట్టినలుపే పెరిగినలుపే

856 కాకిముక్కున దొండపండు కట్టినట్లు

857 కాకులకు గాని నెమ్ములు పూస్తేనేమి కాస్తేనేమి

858 కాకులనుకొట్టి గద్దలకు వేసినట్లు

859 కాగలకార్యం గంధర్వులే తీరుస్తారు

860 కాగెడుజొన్నలుబుక్కిన కౌజు ముడికాయలు

861 కాచిన చెట్టుకు రాళ్ళదెబ్బలు

862 కాటికి కాళ్లుచాచుకొని తిండికిచెయ్యి చాచేవాడు

863 కాటికిపోయినా కరణాన్ని నమ్మరాదు

864 కాటిలోపండినవి కాకులుతిన్నవి

865 కాదుఅంటే కళతక్కువ ఔనుఅంటే ఆయుస్సుయెక్కువ

866 కాదు అంటే అరవ్వాడి చెవ్వి

867 కాదు కాదు అంటే నాదినాది అన్నాడట

868 కానకుండా కట్టెడిచ్చెను గాని విడవకుండా వీరణాలు వాయించెనా

869 కాననివాని పాయసము గంపలాది

870 కానికాలమునకు కర్రే పామవుతుంది

871 కానికాలమునకు పైబట్ట పక్షులు యెత్తుకపోయినవి

872 కానివాడు లేనివాడితో జత

873 కాసిమందం కోటి దుఃఖము

874 కానివాని కొంప కాచి చెరచవలెను

875 కాని వేళకు కందులు గుగ్గిళ్ళయినట్లు

876 కానున్నది కాకమానదు

877 కాపు నెనరు లేదు, కందికి చమురు లేదు

878 కాలంమారి కంచు పెంకు అయినట్లు

879 కాలమందు చేస్తే దేవతలకు ప్రీతి, అకాలమందు చేస్తే అసురులకు ప్రీతి యిద్దరివాత మన్నుకొట్టు తానన్నాడట

880 కాలముపోవును మాట నిలచును

881 కారణము లేనిదే కార్యముపట్టదు

882 కాపు వచ్చినయేడే కరవు వచ్చినది

883 కాలితో నడిస్తే కాశికి పోవచ్చును. తలతోనడిస్తే వాకిలైనా దాటరాదు

884 కార్తె ముందరవుడిమినా కార్యంముందు పడినా చెడుతుంది.

885 కార్యంగొప్పా వీర్యంగొప్పా

886 కాలమునాటి కందిగింజ పెద్దలనాటి పెసరగింజ

887 కాలనేమి జపము

888 కాలబెట్టి నేలరాచినట్లు

889 కాలమొక్కరీతి గడపవలయు

890 కాలానికి కడగండ్లు దేశానికి తిప్పలు తప్పవు

891 కార్యంనాటి పెండ్లికూతురు

892 కార్యాలకు కరామతులకు ఖర్చుపెట్టినానుగాని కంచం మార్చి మట్టెలు చేయించలేదు కాలం కలిసిరాకపోతే యేంచేస్తాడు

893 కాలికివేస్తే మెడకు మెడకువేస్తే కాలికి

894 కాలితోచూపితే తలతోచెయ్యాలి

895 కాలినమన్నా కాలనిమన్నా అంటవు

896 కాలీకాలని మొండి కట్టె

897 కాలుకడుగ కంచుముంతలేదుగాని, కల్లుకు కళాయిగిన్నె కావలెను

898 కాలుకాలిన పిల్లివలె తిరుగును

899 కాలుజారితే తీసుకోవచ్చునుగాని నోరు జారితే తీసుకోరాదు

900 కాలుజారి నేలపడి భూమి అచ్చివచ్చినది కాదన్నట్లు

901 కాలుపట్టుకొని లాగితే చూరుపట్టుకొని వ్రేలాడినట్లు

902 కాలువంగినదాని గంగానమ్మ అయినా పట్టదు

903 కాలువిరిగినయెద్దు గట్టెక్కితే కొమ్మువిరిగిన యెద్దెక్కడ

904 కాలేకడుపుకు మండేగంజి

905 కాళ్ళను చుట్టుకున్న పాము కరవక మానునా ?

906 కాళ్ళు కడుక్కొండయ్యా అని చావచేసినట్లు

907 కావడి యెన్నివంకలు తిరిగినా ఇల్లు జేరితేసరి

908 కాశికి పోగానే కర్రికుక్క గంగిగోవవునా

909 కాశికిపోయి కుక్కబొచ్చు తెచ్చినట్లు

910 కాశికిపోయి కొంగరెక్క తెచ్చినట్లు

911 కాశికిపోయి గాడిద గుడ్డు తెచ్చినట్లు

912 కాశికి పోయినవాఁడు, కాటికిపోయినవాఁడు సమము

913 కాశికి పోవడము ఒకటి కావడి తేవటము ఒకటి

914 కాసుకు గతిలేదు కోటికి కొడి యెత్తినాడట

915 కాసుకు త్రోవలేదు, నూటికి ఫరవాలేదు

916 కాసు గొడ్డుకు రూకబండె

## కి

917 కిం అంటే కం అనలేదు

918 కిమాలస్యం ? ఆలస్య. ఆరసస్య, పుంగస్య, పులియస్య, వేపస్య

## కీ

919 కీ వెరిగి కాటా, రే వెరిగి దాటా, జా గెరిగి బైటా

920 కీడెంచి మేలెంచవలెను

## కు

921 కుంచములో కదుళ్లు పోసినట్లు

922 కుంచెడు గింజలు కూలికిపోతే తూమెడుగింజలు దూడ తిన్నదట

923 కుంచెడు బియ్యం గుమ్మడికాయ

924 కుంటికులాసం యింటికి మోసం

925 కుంటి గాడ్దెకు జారిందే సాకు

926 కుంటెద్దు రానిది దూలం మెత్తరు

927 కుండలో కూడు కూడుగానే వుండాలి, పిల్లలుదుడ్డల్లె వుండాలి

928 కుండల్లో గుర్రాలు తోలేవాడు

929 కుందేటి కొమ్ము

930 కుంపట్లో తామర మొలచినట్లు

931 కుక్క అమేధ్యము తిన్నది

932 కుక్కఆశ గుండ్రాతితో తీరును

933 కుక్కకాటుకు చెప్పుదెబ్బ

934 కుక్కకు నెయ్యి యెక్కడైనా యిముడునా

935 కుక్కకువచ్చేవన్నీ గొగ్గివంట్లు

936 కుక్కతీసినకొయ్యా నక్కతీసిన కొయ్యా

937 కుక్క తెచ్చేవన్నీ బొమికెలు

938 కుక్క తోకపట్టుకొని గోదావరి యీదవచ్చునా

939 కుక్క దొరికితే కర్రదొరకదు కర్రదొరికితే కుక్క అందదు రెండుదొరికితే రాజుగారికుక్క

940 కుక్కను అందలములో కూర్చుండపెడితే అమేధ్యంచూచి దిగపురికినదట

941 కుక్కను ఎక్కితే సుఖమూలేదు కూలబడితే దుఃఖమూ లేదు

942 కుక్కనుగొట్ట బచ్చనకొయ్యాకావలెనా

943 కుక్కనుగొట్టితే యిల్లంతా పారుతుంది

944 కుక్కనుచంపిన పాపము గుడికట్టినా పోదు

945 కుక్కనుదెచ్చి అందలమునబెట్టగా కుచ్చులన్నిటిని తెగ కొరికినదట

946 కుక్కనుపెంచితే కూటికుండలకెల్లా చేటు

947 కుక్కముద్దెట్టుకుంటే మూతెల్లానాకుతోంది

948 కుక్క వేషమువేస్తే మొరగకుండా వల్లకాదు

949 కుక్కశ్య పచ్చిగోడశ్య దాటితే మళ్ళిదాటితే రెడ్డిశ్య రెడ్డిసానిశ్య సహామూలా వినశ్యతి

950 కుట్టితేతేలు కుట్టకపోతే కుమ్మరిపురుగు

951 కుట్టినతేలు గుణవంతురాలు కూశినమ్మ కుక్కముంత

952 కుడవబోవుచు కూరాకు రుచి అడిగినట్లు

953 కుడవమంటే పొడవవస్తాడు

954 కుడుములు వండలేని ఆడది కూనిరాగం తీయలేని మగ
వాడు లేరు
955 కుప్పకు ముందూ కుస్తీకి వెనక
956 కుప్పతగలబెట్టి పేలాలు వేయించుకు తినేవాడు
957 కుక్క సంతకుపోయి తునకోల దెబ్బలు తిన్నట్లు
958 కుప్పలో మాణిక్యం
959 కుమ్మరపురుగుకు మన్నంటదు
960 కుమ్మరవీధిలో కుండలమ్మినట్లు
961 కుమ్మరావములో గచ్చకాయలు వేసినట్లు
962 కుమ్మరికి ఒకయేడు గుదియకు ఒకపెట్టు
963 కుమ్మ చెప్పుకునేటందుకు గూడూరుపోతే యేదుకుమ్మ
లెదురుగా వచ్చినట్లు
964 కుమ్మరపూ వాటము
965 కుమ్మరివీధిలో కుండలమ్మినట్లు
966 కుమ్మరివారి పెండ్లికూతురు ఆవకట్టుకురాక ఎక్కడికి
పోతుంది
967 కురూపి యేమిచేస్తున్నాడంటే సురూపాలన్నీ వెక్కబెడు
తున్నాడు
968 కులమెరిగి చుట్టము స్థలమెరిగి వాసము
969 కులపింటి గోతియైనా మేలు
970 కులహీనమైనా వరహీనము కారాదు
971 కుళ్లికుళ్లి కాయనష్టి కాలికాలి కాయనష్టి

## కూ

972 కూచమ్మ కూడబెడితే మాచమ్మ మాయంచేసినది

973 కూటికి పేదయైతే కులానికి పేదా

974 కూటికివ్వలేని వేటకాని పోటెందుకు

975 కూడుఉడికిన వెనుక పొయ్యిమండుతుంది కులంచెడిన వెనుక బుద్ధివస్తుంది

976 కూనగుడ్డ అడుగకపోతే బిడ్డనుసాకినట్లు సాకుతాను

977 కూడైతే కద్దుగాని కులస్థులకు వెరచి వచ్చినాను

978 కూత కరణము

979 కూతలార్భాటమేగాని కుప్పలో గింజలేదు

980 కూతురని కుంచెడిస్తే తల్లి అని కంచెడు పెట్టినది

981 కూతురికి మంగళవారం, శుక్రవారం, కోడలుకుదియ్యాలు దియ్యాలు

982 కూతుళ్ళను గన్నమ్మకు కర్రపీటలు, కొడుకులనుగన్నమ్మకు గోడపంచలు

983 కూటికి గింజలేక కోరముట్లులేక సేద్యముచేసేది చెడ్డరోత

984 కూర్చుండి తింటూవుంటే కొండైనా సమసిపోతుంది

985 కూర్చుండి వడుకోవలెను

986 కూర్చుండి లేవలేడుగాని ఎగసి తాటికాయలుతన్నుతాడట

987 కూర్చుండి లేవలేడుగాని వంగుండి తీర్థంవెళ్లుతాడట

988 కూలికివచ్చి పాలికి మాట్లాడినట్లు

989 కూసే గాడిద వచ్చి మేసే గాడిదను చెరచినది

990 కృతఘ్నునికి చేసిన మేలు

## కే

991 కేశవా నారాయణా అవ్వా బువ్వా పెట్టు

## కొ

992 కొంగు తడిస్తే చలిగాలి కోకంతా తడిస్తే చలియేమిటి
993 కొండంత దూదికి కొండంత నిప్పు కావలెనా
994 కొండంత దేముణ్ణి కొండంత పత్రితో పూజిస్తారా
995 కొండంత మగడేపోగా గుప్పెడు బొచ్చు కేడ్చినట్లు
996 కొండంత రజ్జపోగా పిడికెడు బొచ్చు కేడ్చినట్లు
997 కొండకు ఒక వెంట్రుక ముడివేస్తే వస్తే కొండేవస్తుంది
పోతే వెంట్రుకే పోతుంది
998 కొండ తలక్రింద పెట్టుకొని రాళ్ళకొరకు వెతకినట్లు
999 కొండతవ్వి యెలుకను పట్టినట్లు
1000 కొండతో తగరు ఢీ కొన్నట్లు
1001 కొండనాల్కకు మందువేస్తే వున్ననాలిక వూడినట్లు
1002 కొండను చూచి కుక్కలు మొరిగినట్లు
1003 కొండముంగలి క్షవరము
1004 కొండమింగేవానికి గోపురమడ్డమా
1005 కొండమీాది గబగబ లేమంటే కోమటిరహస్యాలు
1006 కొండమీాదినుంచి పడ్డవానికి గాయములెన్ని
1007 కొండమీాదనుండి రాళ్ళు దొర్లించినట్లు
1008 కొండయెక్కేవాని మొలను కొడవలి చెక్కినట్లు
1009 కొండవలెవచ్చి మంచువలె తేలినట్లు

1010 కొండవీటి చేంతాడు

1011 కొంపతీస్తావా రామన్నా అంటే అందుకు సందేహమా అన్నట్లు

1012 కొట్టకముందే యేడుస్తావేమిరా అంటే ముందు కొట్టెద రేమో అని యేడ్చుచున్నా నన్నట్లు

1013 కొత్తకుండలో జోరీగ చొచ్చినట్లు

1014 కొత్తది గొర్రెలమడుగు పాతది దర్రెలమడుగు

1015 కొనబోతే కొరివి అమ్మబోతే అడివి

1016 కొత్తనీరువచ్చి పాతనీరు కొట్టుకుపోయినట్లు

1017 కొత్తనీళ్ళకు చేపలు యెదురీదినట్లు

1018 కొత్తబిచ్చగాడు పొద్దెరుగడు

1019 కొత్తవింత పాతరోత

1020 కొనగా తీరనిది కొసరగా తీరునా

1021 కొత్త అప్పుకుపోతే పాతఅప్పు పైనపడ్డది

1022 కొన్నది వంకాయ కొసిరేది గుమ్మడికాయ

1023 కొనజాలకు కొతిపుట్టితే, కులము వాళ్ళంతా కూడి కుక్క అని పేరు పెట్టినారట

1024 కొన్నవాడికన్న తిన్నవాడే మేలు

1025 కొన్నవాడే తిన్నవాడు

1026 కొబ్బరిచెట్టు ఎందుకు యెక్కుతావురా అంటే దూడ గడ్డి కోసం

1027 కొబ్బరిచెట్టుకు కడితి మృత్యువు

1028 కొన్నాళ్ళు చీకటి కొన్నాళ్లు వెలుతురు

1029 కొరివితో తల గోకుకున్నట్లు
1030 కొత్తకు నక్క కొర్ర
1031 కొలిచేవాడు గుడ్డివాడే, కొలిపించేవాడు గుడ్డివాడే
1032 కొల్లు మునిగిన కొన్నాళ్ళకు కోనాముడిగినది
1033 కొల్లేట్లోపండే పంటేగాని చచ్చేదున్నపోతులకు లెక్క లేదు
1034 కొసరిన కూరలో గాని వస లేదు
1035 కొల్లేటి బ్రహ్మహత్య మేపుమీదుగా పోయింది

## క్రో

1036 కోటి విద్యలు కూటి కొరకే
1037 కోడలికి బుద్ధిచెప్పి అత్త రంకున పోయినది
1038 కోడలు కొడుకును కంటానంటే వద్దనే అత్తగారుంటుందా
1039 కోడలు గృహప్రవేశం అత్త గంగా ప్రవేశం
1040 కోడలు నలుపైతే కులమంతా నలుపు
1041 కోటికి కులాసం లేదు, కోమటికి విశ్వాసం లేదు
1042 కోడికున్న కొర్కెలు పిల్లికేమి యెరుక
1043 కోడి గృడ్డంత బంగారం లేనివాడున్నాడా
1044 కోడిగుడ్డు పగులగొట్ట గుండ్రాయి కావలెనా
1045 కోడిని గద్ద తన్నుక పోయినట్లు
1046 కోడిపిల్లమీద పందిపిల్లపడ్డట్టు
1047 కోడిపోయి కొమ్మ యెక్కినట్లు
1048 కోతికి అద్దము చూపినట్లు

1049 కోతికి కొబ్బరికాయ దొరికినట్లు
1050 కోతికి జల్తారు కుళ్లాయి
1051 కోతిచావు కోమటిరంకు
1052 కోతిచేతి పామువలె
1053 కోతిచేతి పూలదండ
1054 కోతికిబెల్లం చూపరాదు కోమటికి ధనంచూపరాదు
1055 కోతిపిడికిలి
1056 కోతికి తేలుకుట్టినట్లు
1057 కోతిపుండు బ్రహ్మరాక్షసి
1058 కోతిగురువిందసామ్యం
1059 కొత్తగుడ్డకంటినట్లు రంగు పాతగుడ్డకంటదు
1060 కోనకావలి
1061 కోపము పాపకారణము
1062 కోమటి నిజము
1063 కోమటి పిరికి కొట్టితేపురికి
1064 కోమటి భక్తుడు కాడు తగరం కత్తికాదు
1065 కోమటియిల్లు కాలినట్లు
1066 కోమటి విశ్వాసం
1067 కోమటి సాక్ష్యం
1068 కోలలేనిపెట్టు తాడులేనికట్టు
1069 కోళ్ళకుకొక్కెలు తాళ్ళకు చళ్ళు వున్నట్లు
1070 కోళ్ళబేరానికివెళ్ళి కోటలో కబుర్లుఅడిగినట్లు
1071 కోవెలపోయి కొమ్మ యెక్కినట్లు

1072 కోమట్ల కొట్లాట గోచి ప్రాగులాట

1073 క్షేత్రమెరిగి విత్తనము పాత్రమెరిగి దానము

1074 ఖాజీని హాజీ హాజీని ఖాజీ చేసేవాడు

1075 కరువుమాన్ప వంట, మిడుతల మాన్ప మంట

1076 కోల ఆడితే కోతిఆడుతుంది

## గ

1077 గతిలేనివాడు గాడిదకాళ్ళు పట్టుకున్నట్లు

1078 గంగలో మునిగినా కాకి హంసౌతుందా?

1079 గంగయాత్రకు లంకమేతకుసరి

1080 గంతకు తగిన బొంత

1081 గంధపుపొడి మోసేగాడిద

1082 గంధపుపొడిలో బూరద్రాదినట్లు

1083 గంధము అమ్మినచోట కట్టెలుఅమ్ముట

1084 గంపసిడిగాదు గాలుపుసిడి

1085 గచ్చపొదమీద యిసుకవేసి కయ్యానికి రమ్మన్నట్లు

1086 గజకచ్ఛప పోరుచందము

1087 గట్టివాడేగాని కడుపుమాత్రము గుల్ల

1088 గట్టివిడిచి పొట్టుకు పోరాడినట్లు

1089 గట్టుచేరిన వెనుక పుట్టివానితో పోరాడినట్లు

1090 గడియపురుసత్తు లేదు గవ్వరాకడలేదు

1091 గడ్డం వపనముచ్యతే

1092 గడ్డంకాలి ఒకడు ఏడేస్తుంటే చుట్టకు నిప్పుయిమ్మని ఒకఁడు వెంటబడినట్లు

1093 గడ్డతిన్నా కంపే పాయతిన్నా కంపే

1094 గడ్డపారలు గాలికి కొట్టుకపోతుంటే ఫుల్లాకునాపని యేమిటి అన్నదట

1095 గడ్డపలుగుమింగి శొంఠికషాయము త్రాగినట్లు

1096 గడ్డింతలేక ముద్దంతయెండి వేంచేసెనే గుర్రము దేవలోకం

1097 గతకాలము మేలు వచ్చుకాలముకంటె

1098 గతిమాలినవానికి కుతిలావు

1099 గతిలేనిఅమ్మకు మతిలేనిమగడు

1100 గతిలేనిఅమ్మకు గంజేపానకము

1101 గబ్బిలము ఆకాశం పడకుండా పట్టుకుంటానన్నదట

1102 గయ్యాళి రచ్చకెక్కితే సంసారిపోయి దొంతులసందున దాగినట్లు

1103 గరుడాయిలెస్సా అంటే శేషయలెస్స అన్నట్లు

1104 గడిచి బ్రతికినానని గంతులు వేయరాదు

1105 గంగాధరుడు చచ్చినాడు అమ్మా

1106 గతుకులకు పోతే బతుకులుపోయినవి

1107 గరుత్మంతుణ్ణి చూచిన పామువలె

## గా

1108 గాండ్లవాని ఆశ గోతమైనా పట్టదు
1109 గాజులగుదికి రోకలి వ్రాసినట్లు
1110 గాజుపూసల గనిలో ఘనమైన మణి దొరకునా
1111 గాజుల బేరం భోజనాలకు సరి
1112 గాడిద గంపెడు వ్రాక తిన్నది అన్నట్లు
1113 గాడిద గత్తర
1114 గాడిద గాడిదే గుర్రము గుర్రమే
1115 గాడిద పుండుకు బూడిద మందు
1116 గాడిద పిల్ల కోమలము
1117 గాడుపుకు గడ్డపార కొట్టుకుపోతే ఉల్లిగడ్డపార నాగతేమి అన్నదట
1118 గాదె కింది యెలుక గాదె క్రిందనే బ్రతుకవలెను
1119 గాదెనిండా బియ్యంవుంటే కరువు కాలాన నా భార్యాను పిల్లలను రక్షిస్తానన్నట్లు
1120 గానుగరోట్లో చెయ్యిపెట్టి పెరుమాళ్లు నీకృప అన్నట్లు
1121 గానుగాపె గానుగాపె నీవు కూర్చున్న పనేగదా నూని పొయ్యాడం
1122 గాము సోకినట్లు
1123 గారాబం గారెలు కేడిస్తే వీపు దెబ్బల కేడ్చినట్లు
1124 గారాబాల బిడ్డ పుట్టితే గడ్డపారతో చెవులు కుట్టినట్లు
1125 గాలికి పుట్టి ధూళికి పెరిగినట్లు
1136 గాలికి పోయిన పేలపిండి భగవంతుని కర్పణము

1127 గాలిలో దీపంపెట్టి దేవుడా నీ మహిమ చూపు అన్నట్లు
1128 గాలివచ్చినప్పుడుగదా తూర్పార పట్టవలెను
1129 గాలివాన వస్తే కథే మానుతుంది

## గి

1130 గింజలు ముత్యము పిట్టలు వన్నిద్దము

## గు

1131 గుండేలు తీసిన బంటు
1132 గుండ్రాయి దాస్తే కూతురు పెళ్లి ఆగుతుందా
1133 గుండ్లు తేలి బెండ్లు మునిగినట్లు
1134 గుడినుండి గుళ్ళోరాళ్ళు తీసినట్లు
1135 గుడిపాము కరచినట్లు గంగిగోవు పొడిచినట్లు
1136 గుడిమ్రింగేవానికి గుళ్ళోలింగమెంత ?
1137 గుడిమ్రింగేవానికి గుళ్ళోలింగము వట్రవడియము
1138 గుడిమ్రింగేవానికి దలుపు లప్పడములు
1139 గుడిలో గంటపోతే నంబి కరవైనా పూడదు
1140 గుడివచ్చి మీద పడ్డట్లు
1141 గుడ్డికన్నా మెల్ల మేలు
1142 గుడ్డికన్ను తెరచినా ఒకటే మూసినా ఒకటే
1143 గుడ్డిగుర్రాలకు పండ్లు తోముతున్నాడు
1144 గుడ్డినక్క పూరిన పడ్డట్లు

1145 గుడ్డిపాము కరచినట్లు గంగిగోవు పొడిచినట్లు

1146 గుడ్డిమామగారా నమస్కారమయ్యా అంటే రంధికి మూలమా రంకుల కోడలా అన్నాడట

1147 గుడ్డియెద్దు చేలోపడ్డట్టు

1148 గుడ్డివాడికి గుడ్డివాడు దారిచూపితే ఇద్దరు గోతిలో పడతారు

1149 గుడ్డివాడు కన్ను రాగోరునా పోగోరునా

1150 గుడ్డువచ్చి పిల్లను వెక్కిరించినదట

1151 గుణము మానవే గుంటూలపోలీ అంటే నా మనువైనా మానుతానుగాని గుణము మాననందిట

1152 గుద్దులాడేయింట్లో గుప్పెడుగింజలు నిలువవు

1153 గుమ్మడికాయలు పోయేదారి యెరుగదుగాని ఆవగింజలు పోయేదారి అట్టె కనిపట్టుతాడు

1154 గుమ్మడికాయలు దొంగ అంటే బుజాలు తడిమిచూచుకొన్నట్లు

1155 గుమ్మడిపండు వాటంగా బట్టయెగదోపి

1156 గుమ్మళ్ళు కుళ్ళినవి ఆవాలు అల్లినవి

1157 గురికి జానెడెచ్చు తక్కువగా కాల్చేవాడు

1158 గురువింద తన యెరుపేగాని నలుపెరుగదు

1159 గురువుకుతగ్గ శిష్యుడు

1160 గురువుకు పంగనామాలు పెట్టినట్లు

1161 గురువుకు మించిన శిష్యుడు

1162 గురువుతో గుద్దులాటా

1163 గురువుమాట మీరరాదు గడ్డపారమింగరాదు

1164 గురువు నిలుచుండి తాగితే శిష్యుడు పరుగెత్తుతూ తాగుతాడు

1165 గుర్రంగుడ్డిదైనా దాణాతప్పదు

1166 గుర్రం చచ్చిందికాక గుంటత్రవ్వటకు నౌకరూక

1167 గుర్రపుచూపు గొర్రెతినుడు

1168 గుర్రపుశోకకు కళ్లెంపెట్టినట్లు

1169 గుర్రపుబండికి వొంటెద్దులబండి ఆదర్శంగా

1170 గుర్రంపేరు గోడఅయితే జీనుపేరు। మదురు. యింకఅంతా తెలుసును

1171 గుర్రంవలె కుక్కనుపెంచి రెడ్డి తానే మొరిగెనట

1172 గుర్రానికి కడుపుమాడితే ఆరిక కసరైనా తింటుంది

1173 గుర్రానికి గుగ్గిళ్ళు తిననేర్పవలెనా

1174 గుర్రమునుతిన్నకుక్క అదేమి బ్రతుకును

1175 గుర్రానికిశోకవుంటే అదే విసురుకుంటుంది కాని సావిట్లో గుర్రాలకన్నింటికి విసురుతుందా?

1176 గువ్వగూడెక్కె అవ్వమంచమెక్కె

1177 గుసగుసయోచనలు గుడికిచేటు

1178 గుళ్లోదేముడికి నైవేద్యంలేకుంటే బూజారి పులిహోరకు యేడ్చినాడట

1179 గుళ్లుమింగేవానికి గుడిలింగాలు లక్ష్యమా

## గూ

1180 గూట్లోదీపం కుక్షిలో ముద్ద
1181 గూట్లోదీపం నోట్లోముద్ద
1182 గూనికికోడు గుర్రపువాయువు
1183 గూనివాఁడు పడుకునేవీలు గూనివాఁడికే తెలుసు
1184 గృహప్రవేశానికి వెళ్లుతూ గుడ్లగూబను వెంటతీసుక పోయినట్లు

## గొ

1185 గొంతుకోసేవాఁడు కత్తియేమకునా
1186 గొంతెమ్మ కోరికలు
1187 గొడారివానివద్ద తోలుకొన్నట్లు
1188 గొడ్లగాచేవానిని కొట్టనివాఁడు గొర్రెలకాచేవాణ్ణి తిట్టనివాఁడు లేడు
1189 గొడ్రాలికేమి తెలుసు బిడ్డనొప్పులు
1190 గొడ్డుపోతేమొకుగురా బిడ్డచలి
1191 గొడ్డువాడు గొడ్డుకేడిస్తే గొడారివాఁడు తోలుకేడ్చినట్లు
1192 గొరగగా మిగిలినజుట్టు
1193 గొడ్డుపోతును బిడ్డను కనమంటే కంటుందా
1194 గొర్రె యేడిస్తే తోడేలుకు విచారమా
1195 గొర్రె కొవ్వితే గొల్లకే లాభం

1196 గొఱ్ఱె కోసేవాణ్ణిగాని నమ్మదు
1197 గొఱ్ఱె తోక బెత్తెడే
1198 గొఱ్ఱెను తినేవాఁడుపోతే బఱ్ఱెను తినేవాఁడు వచ్చును
1199 గొఱ్ఱెలలో తోడేలు చొరబడ్డట్లు
1200 గొల్లవాని సొమ్ము హెచ్చను హెచ్చదు, తగ్గను తగ్గదు
1201 గొల్లవారింటి పెండ్లి తెల్లవారింది

## గో

1202 గోంగూరలో చింతకాయ వేసినట్లు
1203 గోచికి పెద్ద, కోల్లాయికి చిన్న
1204 గోచిపాతరాయఁడు దొంగల మిండఁడు
1205 గోటమీటితే పోయేపనికి గొడ్డలి యెందుకు
1206 గోడకుకూడ చెవులున్నాయి
1207 గోడకు పెట్టిన సున్నం లంజకు పెట్టిన సొమ్ము
1208 గోడపెట్టూ, చెంపపెట్టూ
1209 గోడమీద పిల్లి
1210 గోడమీది సున్నము విడియము లోనికి వచ్చునా
1211 గోడవుంటే చిత్రం వ్రాయవచ్చు
1212 గోనెలకంటె గోతాలు మెండు
1213 గోరంత వుంటే కొండంత చేస్తాఁడు
1214 గోరీవద్ద నక్కవలె
1215 గోరుచుట్టుపై రోకటిపోటు

1216 గోరువాస్తే వేలంత, వేలువాస్తే కాలంత కాలువాస్తే రోలంత, రోలువాస్తే యెంత
1217 గోవులను కోసి చెప్పులు దానము చేసినట్లు
1218 గోవులేనివూళ్లో గొడ్డుటేది శ్రీ మహాలక్ష్మి
1219 గ్రామశాంతికి బోడితల
1220 గ్రాసములేని కొలువు
1221 ఘంటాకర్ణునికి అష్టాక్షరీ వుపదేశం చేయబోయినట్టు
1222 ఘోరకలి

## చ

1223 చంకపిల్ల జారిపడేటట్టు మూట్లాడుతాఁడు
1224 చంట్లో యెముకలు యేరినట్లు
1225 చందమామ రూపాయిబిళ్లవలె జూచుతున్నాడు
1226 చంద్రపరివేషము వర్షయోగము
1227 చంద్రుణ్ణిజూచి కుక్కలు మొరిగినట్లు
1228 చంద్రునకొక నూలుపోగు
1229 చక్కగా కూర్చోరా చాకలి నాయఁడాఅంటే, విన్నావటోయి యీడిగనాయఁడా మంగలినాయఁడి సరసము అన్నట్లు
1230 చక్కదనాలకు లొట్టిపిట్ట, సంగీతానికి గాడిద
1231 చక్కిలాలు తింటావా చద్దితింటావా అంటే చక్కిలాలూ తింటాను చద్దీతింటాను అయ్యగోటివేడి తింటానుఅన్నాట్ట
1232 చక్కెర పందిట్లో తేనె వానకురిసినట్లు

1233 చక్కెరపూత విషము

1234 చచ్చిన చారమేకపాలు పోయిన బోసిముంతేడు

1235 చచ్చినతర్వాత తెలుస్తుంది శెట్టిగారి బండారం

1236 చచ్చిన పామును గొట్టుట కందరుబంట్లే

1237 చచ్చినవా డేడ్చినను రాడు

1238 చచ్చినవానికండ్లు చారడేసి

1239 చచ్చినవాని తల తూర్పునుంటేనేమి పడమరనుంటేనేమి

1240 చచ్చినవాని పెండ్లికి వచ్చినంత కట్నము

1241 చచ్చినాపయికం తప్పదచ్చమ్మా యిక తిట్టకు

1242 చచ్చేటప్పుడు సంధిమంత్రం

1243 చచ్చేటప్పుడు శంభోశంకరా అనరాఅంటే వారింట్లో చెంబు యెత్తుకురా అన్నాడట

1244 చచ్చేదాకా బ్రతికివుంటే పెండ్లి చేస్తానన్నట్లు

1245 చచ్చేవానికి సముద్రం మోకాలిబంటు

1246 చదవనేరుస్తావా వ్రాయనేరుస్తావా అంటే, చదవనేరను వ్రాయనేరను చింపనేరుస్తా నన్నాడట

1247 చదవవేస్తే వున్నమతిపోయింది

1248 చదివిన వానికన్న చాకలినయం

1249 చదివేది రామాయణం పడగొట్టేవి దేవళములు

1250 చద్దికంటె వూరగాయ ఘనం

1251 చద్దన్నం తిన్నమ్మ మొగుడాక లెరుగదు

1252 చద్దితెచ్చుకున్న బ్రాహ్మణుడా భోజనంచెయ్యి

1253 చదువుమాయింటలేదు సంధ్య మావంశానలేదు

1254 చదువ నేర్చిన ఆడుదానితో వండ నేర్చిన మగవానితో నోపలేను

1255 చన్నీళ్ళయినా చల్లార్చుకు తాగవలెను

1256 చలిజ్వరము అన్నములో చెయ్యి తియ్యబుద్ధికాదు

1257 చలిపందిలి కుండలకు తూట్లుపొడిచినట్లు

1258 చలిపందిలి కుండలకు రాళ్లువేసినట్లు

1259 చదువులలో మర్మమెల్ల చదివినాను లేనోయి

1260 చదువూ లేదు సంధ్యా లేదు సంతానం మెండు

1261 చల్లకువచ్చి ముంతదాచినట్లు

1262 చవకైతే బజారుకు వస్తుంది

1263 చవకదూడర తిండికి కారణం

1264 చవియెరిగినకుక్క చావగొట్టినాపోదు

1265 చస్తానని చద్దిఅన్నంతింటే చల్లగా నిద్రవచ్చినదట

## చా

1266 చాలంటే తూఅన లేదు

1267 చాకలిఅత్త మంగలిమామ

1268 చాకలికట్టనిగుడ్డ సైసుయెక్కని గుఱ్ఱమూ లేదు

1269 చాకలివానిభార్యకు మంగలివాడువిడాకులిచ్చినట్లు

1270 చాపచిరిగితే చదరంతైనా వుండకపోదు

1271 చానులుచల్లి చేనువిడువవలెను

1272 చాటులో చామదున్నితే చేనుచేనుకే అవుతుంది

1273 చాలీచాలనందుకు చాకింటిగుడ్డలు చాలావున్నవి

1274 చావటిముందరికొంప కదపా పుల్లలకుసరి

1275 చావాచావానివ్వడు బ్రతుకా బ్రతుకనివ్వడు

1276 చావుకుపెట్టితేగాని లంఖణాలకు దిగదు

1277 చావుకుమళ్లీ చావు వస్తుందా

1278 చావుతప్పి కన్ను లొట్టపోయినట్లు

1279 చనువుచేసిన ఆలు చంక నెక్కును

## చి

1280 చింత చచ్చినా పులుపు చావదు

1281 చింత చిగిలింత యేవు

1282 చింత పండితే జీడి పండుతుంది

1283 చింతలేదు చింత లేకపోతే పులుసులేదు

1284 చిక్క చికిలించేకన్నా వెళ్ళి వెక్కిరించేదిమేలు

1285 చిగిరింత ఐశ్వర్యము

1286 చిచ్చాయె చిచ్చాయె అంటే సందాయె సందాయె నన్నట్లు

1287 చిత్తకార్తెకు ఉలవచేను చిత్తుచిత్తుగా పండుతుంది

1288 చిత్తకురిస్తే చింత పండును

1289 చిత్త చిత్తగించి స్వాతి దయచేసి విశాఖ విసిరికొట్ట కుండావుంటే వీసానికి పుట్టెడు పండుతానన్నదట

1290 చిత్త చిత్తము వచ్చినచోట పండును

1291 చిత్తజల్లు స్వాతివాన

1292 చిత్తము శివునిమీద భక్తి చెప్పులమీద

1293 చిత్తయెండ పిట్టతల పగులును
1294 చిత్తలో చల్లితే చిప్పెడు కావు
1295 చిత్తవాన యెచ్చట పడితే అచ్చటనే
1296 చిత్త స్వాతి సందుల చినుకులు చాలినంత వర్షమిచ్చును
1297 చిత్త స్వాతుల కురవకుంటే చీమకూడా నాంబ్రం
1298 చిత్తస్వాతులు కురవకుంటె చిగురుటాకులుమాడిపోవును
1299 చినుకులకు చెరువు నిండునా
1300 చినపేరి తాడు తెగితే పెదపేరితాడూ అప్పుడే తెగుతుంది
1301 చిన్నక్క చిలక పెద్దక్క గిలక చూస్తే చుక్క. రేగితే కక్క
1302 చిన్నక్కను పెద్దక్కను పెద్దక్కను చిన్నక్కనుచేసేవాఁడు
1303 చిన్ననాడూ లేదు పెద్దనాడూ లేదు చంద్రశేఖరుఁడినాడు చెవుల పోగులా
1304 చిన్న పునర్వసు కార్తెలో చిట్టెడువడ్లు చల్లితే పుట్టెడు వడ్లు పండును
1305 చిదిగి పొదిగి చిన్నవానిపెండ్లి చేసేవరకు పెద్దవాని పెండ్లాము పెద్దలలో కలసినది
1306 చిన్నయిల్లు కట్టుకొని పెద్దకాపురం వేయవలె
1307 చియ్యబువ్వ చీకులాట గొల్లవాఁడువస్తే గోకులాట
1308 చిన్నవాడితండ్రి విద్వాంసుఁడు చిన్నవాఁడు చెయ్యందుకుంటే అక్కరలోకి వస్తాఁడు
1309 చిన్నపామునైనా పెద్దకర్రతో కొట్టవలెను
1310 చిన్నమూ కావలె చిదరా కావలె మేలిమీ కావలె మెడ తిరగావలె

1311 చిలక తనముద్దేగాని ఎదటిముద్దు కోరదు
1312 చిలక ముక్కున దొండపండు
1313 చిలుము వదిలితే ఛిద్రం వదులుతుంది
1314 చిల్లర (శ్రీ) మహాలక్ష్మి
1315 చిల్లిపేరే తూటు

## చీ

1316 చీకటి కొన్నాళ్లు వెన్నెల కొన్నాళ్లు
1317 చీకట్లో జీవరత్నం
1318 చీపురు కట్టకు పట్టుకుచ్చు కట్టినట్లు
1319 చీపురుకు శిరవస్త్రే కోడియీక గొడుగు పట్టైనట
1320 చీమలు చెట్లెక్కితే భూములుపండును
1321 చీమలుపెట్టిన పుట్టలు పాము కిరువైనట్లు
1322 చీరకట్టినమ్మ శృంగారంచూడుగుడ్డకట్టినమ్మకులుకుచూడు
1323 చీరపిట్టకు దొమ్మతెగులు
1324 చీరసింగారించేటప్పటికి పట్నం కొల్లపోయినట్లు

## చు

1325 చుట్టమని చూడవస్తే యింటివారంతా దయ్యాలై పట్టుకున్నారట
1326 చుట్టూ చూడుమంగళం నడుమ జయమంగళం
1327 చుట్టుడు చాప విసురుడు తలుపు పెడసరపుపెండ్లాము.

## చూ

1328 చూచిందిపాము కరచింది దోమ
1329 చూచిందెల్లా సుంకము పాతిందెల్లా పంకము
1330 చూచిరమ్మంటే కాల్చివస్తాడు
1331 చూడగా చూడగా గుర్రం గాడిదయింది
1332 చూడచుంచెలుక గోడ(త్రవ్వ పందికొక్కు
1333 చూడచుట్టము మ్రొక్క దైవము లేదు
1334 చూడబోతే చుట్టాలు రమ్మంటే కోపాలు
1335 చూడవచ్చినవారికి శుక్రవారమేమిటి
1336 చూస్తే సుంకం చూడకుంటే బింకము
1337 చూడక తిరగక చూస్తూ చెయ్యవలసినది
1338 చూస్తే నీది చూడకుంటే నాది

## చె

1339 చెంబు కంచముపోతే మొఖంమీద కొట్టినట్లు ముంతా
మూకుడు తెచ్చుకో లేనా
1340 చెట్టుకొట్టి పైనవేసుకున్నట్లు
1341 చెట్టుచెడే కాలానకు కుక్కమూతి పిందెలు
1342 చెట్టు నీడకుపోతే కొమ్మవిరిగి మీదపడ్డట్టు
1343 చెట్టుముందా విత్తుముందా అన్నట్లు
1344 చెట్టు యెక్కించి నిచ్చెన తీసినట్లు
1345 చెట్టువేసినవాడు వొకడు ఫలమనుభవించే వాడొకడు
1346 చెట్టు యెక్కేవాణ్ణి యెంతవరకు త్రోయ్యవచ్చు

1347 చెడి చెన్నాపట్నం చేరు
1348 చెడిపోయిన బ్రాహ్మణునికి చచ్చిపోయిన ఆవుదానం
1349 చెడి స్నేహితుని యింటికి వెళ్ళవచ్చునుగాని చెల్లెలింటికి వెళ్ళకూడదు
1350 చెడేవాడు అబ్బడున్నాడు మరిపిడికెడు తేరా దానం చేస్తాను
1351 చెడ్డకాపరమునకు ముప్పేమిటి మొండికాలుకు చెప్పేమిటి
1352 చెడ్డచేనుకు మూడుమంచెలా
1353 చెడ్డచేనుకు యింటివద్దు పొంగలా
1354 చెడ్డావడ్డా చేబ్రోలే గతి
1355 చెప్పితే సిగ్గు దాస్తే దుఃఖము
1356 చెప్పినంత చేసేవారు శివునికన్న వేరే లేరు
1357 చెప్పినబుద్ధీ కట్టినబిద్దీ నిలువదు
1358 చెప్పుకింద తేలు
1359 చెప్పుడుమాటలకన్నా తప్పుడుమాటలు నయం
1?60 చెప్పులవానికి చేనంతా చెప్పులు కప్పినట్లగుపడుతుంది
1361 చెప్పులు చిన్నవని కాళ్లు తెగగోసుకున్నట్లు
1362 చెప్పేవాడికిసిగ్గులేకపోతే వినేవాడికి వివేకమైనావుండద్దా
1363 చెయ్యిచూపి అవలక్షణం అనిపించుకున్నట్లు
1364 చెఱకుంజేనోటికి చీమలు తామే చేరుతవి
1365 చెట్టులేనిచేను చుట్టములేనియూరు కష్టము
1366 చెల్లుమొండయితే చేరికలో వాన
1367 చెడగొట్టె శనగ ఆముదాలు

1368 చెడినచేను చెరకురాజనాలు పండునా

1369 చెప్పకపోయినా పిచ్చికొమ్ములయెద్దును కొనుము

1370 చెఱుకుతినడానికి కూలియివ్వవలెనా

1371 చెరుకుతీపిఅని వేళ్ళతో తినవచ్చునా

1372 చెరకా బెల్లముపెట్టమంటే పెట్టనా

1373 చెరుకుపండితే కొఱతలేదు

1374 చెరుకువంకపోతే తీపిచెడునా

1375 చెరుపకురా చెడేవు వురకకురా పడేవు

1376 చెరువుమీద కోపంవచ్చి ముడ్డికడుగమానినట్లు

1377 చెరువుకేడు ఊరుపాడు

1378 చెలిమిని చేదు తినిపించవచ్చును గాని, బలిమిని పాలు త్రాగింపలేము

1379 చెల్లీచెల్లడములకు శెట్టిగారున్నారు

1380 చెవిటిపెద్దమ్మా చాంతాడేదంటే చెవులపోగులు నా జన్మానా యెరుగనన్నదట

1381 చెవిటివానివద్ద శంఖమూదితే అదికొరకడానికి నీ తండ్రి తాతలతరం గాదన్నాడట

1382 చెవుడుచెవుడుఅంటే తవుడుతవుడన్నాడట

1383 చెవ్వాకుపోయినమ్మ కెంతవ్యసనమో, దొరికినమ్మకంత సంతోషం

1384 చెవిటికి శంఖూదినట్లు

1385 చెరువునిండితే కప్పలు చేరుతవి

1386 చెల్లనికాసు ఎన్నడూ చెల్లదువల్ల నిమగడుఎన్నడూవల్లడు

# చే

1387 చేతనైనమగవాఁడు చాలాప్రొద్దునలేచి మూడ్చుకొని నల్లుకొని మరియొకచోట పండుకున్నాడట

1388 చేతిలోలేనిది చేనులో యెలాగువస్తుంది

1389 చేతులు కాలినవెనుక ఆకులుపట్టుకున్నట్లు

1390 చేతులుచేయవు నోరుతినదు

1391 చేదుతింటారా చెట్టుకొట్టుతారా

1392 చేనికియెరువు మడికిమండ

1393 చేనికుదురు ఆలికుదురు వుండవలె

1394 చేనిపంట కొయ్యకాలే చెపుతుంది

1395 చేనిపంట చారెడైనాచాలు

1396 చేనిలోపుట్టినబీడు ఎక్కడికిపోను

1397 చెప్పవచ్చునుగాని రొప్పరాదు

1398 చేనుకు గట్టు ఊరికి కట్టు వుండవలెను

1399 చేనుచేసి చెడలేదు చెడ్డచేసి బ్రతకలేదు

1400 చేనులో చేనుకలసినా జాగాలో జాగాకలిసినా పోనివ్వ రాదు

1401 చేను కొడవలి నీచేతి కిచ్చినాను

1402 చేయని శృంగారం మాయని మడత

1403 చేపపిల్ల కీత నేర్పవలెనా

1404 చేలోపత్తి చేలోవుండగానె పోలికి మూడు మాళ్లు నాకు ఆరుమాళ్లు అన్నట్లు

1405 చేసిన చేష్ట లెవ రెరుగరు గాని కోసిన ముక్కు అందరూ చూచినారట

1406 చేసిన పాపము చెప్పితే తీరుతుంది

1407 చేసుకున్న వారికి చేసుకున్నంత మహాదేవ

1408 చేసేది బీద కాపురం వచ్చేవి రాచరోగాలు

1409 చేసేవి నాయకాలు, అడిగేవి తిరిపాలు, పెట్టకుంటే కోపాలు

1410 చేసేవి శివపూజలు దూరేవి దొమ్మరిగుడిసెలు

1411 ఛిద్రమునకు చీడపేలు దరిద్రమునకు తలపేలు

1412 జంగానికి బిడ్డలు పుట్టితే న్యూరికి వుపాధి

1413 చెట్టైవంగనిది మ్రానై వంగునా?

1414 చెడ్డ కాపరానికి ముప్పేమిటి చంద్రకాంతాలు వండే పెండ్లామా అంటే, ఐన అప్పుకి అంతమేమిటి అవేవండు తానురా మగడా అన్నదిట

1415 చెట్టు వేసినవాడు నీళ్ళు పొయ్యడా?

1416 చోద్యాల సోమిదేవమ్మకు వాధ్యారి మగడు

1417 చుక్కలూళ్లో చక్కిలాలు తేబోయినాడు

## జ

1418 జగమెరిగిన బ్రాహ్మణునకు జంధ్యమేల

1419 జడ్డిగములో మిడతపోటు

1420 జయంవుంటేవరకు భయంలేదు

1421 జరిగేమటుకు జయభేరి జరక్కపోతే రణభేరి

1422 జాతికొద్దిబుద్ధి కులముకొద్ది ఆచారము
1423 జనుములోపాముపోతే పాతికనష్టం
1424 జానెడుయింట్లో మూరెడు కఱ్ఱ

## జి

1425 జీతగాణ్ణి తెచ్చుకుంటే యింటికిమగడైనట్లు
1426 జిల్లేడుచెట్టునకు పారిజాతం పుట్టునా
1427 జీతములేనినౌకరు కోపంలేనిదొర
1428 జీతముభత్యములేకుండా తోడేలు మేకల కాస్తానన్నదట
1429 జీవన్మృతుఁడు మృతజీవుడు
1430 జెముడుకు కాయలున్నా నీడవున్నదా
1431 జోగీజోగీరాచుకుంటే బూడిద రాలినట్లు
1432 జ్ఞాతిగుఱ్ఱు అరటికఱ్ఱు వదలదు
1433 జ్వరజిహ్వకు పంచదార చేదైనట్లు
1434 జొన్న పెరిగి తేజాడు వరిపెరిగి తేవద్దు
1435 జీవరత్నము యిత్తడిని పొదిగితే రత్నానికేమిలోపము
1436 జంగానికిబిడ్డలు పుట్టితే వూరికివుపాధి

## డ

1437 డబ్బు పాపిష్టిది
1438 డబ్బు యివ్వనివాఁడు ముందు పడవెక్కినట్లు
1439 డబ్బులేనివాఁడు డుబ్బుకు కొరగాఁడు
1440 డబ్బులేనివానికి బోగముది తల్లివరస

1441 డబ్బు యిచ్చి తేలు కుట్టించుకున్నట్లు

1442 డబ్బు సభగట్టును, ముద్ద నోటినిగట్టును

1443 డబ్బూ యివ్వాను డబ్బుమీద దుమ్మూ యివ్వాను

1444 డబ్బుకు వచ్చిన చెయ్యి వరహాకు వస్తుంది.

1445 డబ్బులకు ప్రాణానికి లంకె

1446 ఢిల్లికి ఢిల్లి పల్లెకు పల్లి

1447 డొంకలోపరాపువున్నాడు నాణెములు చూపుకోవచ్చును

## త

1448 తంగేడు పూచినట్లు

1449 తంటాలమారి గుర్రానికి తాటిపట్ట గొరపం

1450 తండ్రి తవ్విన నుయ్యి అని అందులో దూకవచ్చునా

1451 తండ్రిని చంపిన పాపం అత్తవారింట అంబటికట్ట తెగితే పోతుంది

1452 తండ్రిసేద్యం కొడుకు వైద్యం, కూడుమధ్యం

1453 తంబళి అనుమానము

1454 తంబళి తన లోటలోటేగాని యెదుటివారి లోటలోట యెరుగడు

1455 తక్కువ నోమునోచి యెక్కువ ఫలము రమ్మంటేవస్తుందా

1456 తగవరి కూలికి విషము త్రాగడు

1457 తగవున నోడినను ముదిమిని చచ్చినను బంది లేదు

1458 తగిలినకాలే తగులుతుంది

1459 తగినట్లే కూర్చెరా తాళ్లమారి బ్రహ్మ

1460 తగుదాసరికే పొడపూసలకు, అమ్మకన్న కాన్పుకూ, అయ్య యిచ్చిన మనుముకూ సరి
1461 తడక లేని యింటిలోకి కుక్క దూరినట్లు
1462 తడిగుడ్డతో గొంతుక కోస్తాడు
1463 తడిసిగాని గుడిసె కట్టడు తాగిగాని మొగ్గడు
1464 తడిసిన కుక్క బిగిసినట్లు
1465 తడిసి ముప్పందుములు మోసినట్లు
1466 తణుకుకుపోయి మాచవరం వెళ్ళినట్లు
1467 తద్దినం కొని తెచ్చుకున్నట్లు
1468 తద్దినం నాటి జందెం
1469 తనకంపు తనకింపు పరులకంపు ఓకరింపు
1470 తనకలిమి యింద్రభోగము తనలేమి లోకదారిద్రము
1471 తనకాళ్ళకు బంధాలు తానే తెచ్చుకున్నట్లు
1472 తనకు అస తవ్వేదు వుంటే ఆకటివేళ ఆరగించ వచ్చును
1473 తనకు కానిది గూడులంజ
1474 తనకు కానిరాజ్యం పండితేనేమి పదటకలిస్తే నేమి
1475 తనకు చెప్ప తడికలచాటు ఒకరికి చెప్ప ఒప్పులకుప్ప
1476 తనకు బాసిన వెంట్రుకలు యే రేవులో పోతేనేమి
1477 తనకు మాలినధర్మం మొదలు చెడ్డబేరం
1478 తనకచ్చా తానుకట్టుకుని సానికొంపను తిరిగినా తప్పులేదు
1479 తీతువపిట్ట ఆకాశంలోగూడ కడతానన్నట్లు
1480 తనకొంగునవున్నరూక తనకు పుట్టినబిడ్డ పనికివస్తవి
1481 తన చెయ్యి కాలుతుందని సవతిబిడ్డచేతితో కలియబెట్టినట్లు

1482 తన తలుపుతీసి పొరుగింటికి బెట్టి రాత్రంతా కుక్కల తోలుతూ కూర్చున్నట్లు

1483 తనతల్లిచావుకన్నా పినతల్లిచావుమేలు

1484 తననీడే తనకుపిశాచం

1485 తనదాకావస్తేగాని తలనొప్పి బాధ తెలియదు

1486 తననీడ తనతోనే వుంటుంది

1487 తనదీపమని ముద్దుపెట్టుకుంటే మూతిమీసాలు కాలును

1488 తననుపొడిచిన గంగిగోవునైనాపొడిస్తే పాపంలేదు

1489 తనపిల్ల తవిటికేడిస్తే లంజపిల్ల రాగిరేకుకేడ్చినది

1490 తనపుట్టి పిచ్చగావుంటే పొరుగు సంఘం సరాకొలిచి నాడట

1491 తనబంగారం కాకపోతే వన్నె లేదు మెరుపులేదు

1492 తనబలిమికన్నా స్థానబలిమిమేలు

1493 తనముడ్డికాకపోతే కాశీదాకా దేకమన్నట్లు

1494 తనముడ్డి కాకపోతే గంగదాకా తాటిపట్టెకెదురు దేక మన్నట్లు

1495 తనలో తప్పులేకుంటే గురువుతో గుద్దులాడవచ్చునట

1496 తనయుని పుటక తల్లికి తెలుసు

1497 తనవారు లోతుకుతీతురు కానివారు కడకు తీతురు

1498 తనవాసితప్పితే ఒకవన్నె తగ్గును

1499 తనువులు సత్యములేదుగాని ఓలిపైకము ఖర్చుపెట్టకు అన్నట్లు

1500 తన్నుగట్టతాళ్లు తానే తెచ్చుకొనినట్లు

1501 తప్పతాగి కులంమరచినట్లు

1502 తప్పులు వెతికేవాఁడు తండ్రిఒప్పులు వెతికేవాఁడు ఓర్వ
లేనివాఁడు

1503 తప్పులు లేనివారు ధరణిలో లేరు

1504 తప్పులేనివాణ్ణి ఉప్పుగోవ్వూరెయ్య మన్నాడట

1505 తప్పూ ఒప్పూ దైవమెఱుగును పప్పూకూర బాపడెఱుగును

1506 తప్పెటకొట్టినవాఁడు దాసరి శంఖంవూదినవాఁడు జంగం

1507 తరిఅంటే నరిఅంటాను తరిఅంటే గొంతుకుఉరి

1508 తసూము లేకుంటే తవ్వెడైనా అడిగినట్లు

1509 తమ్ముడు తనవాఁడేగాని తప్పుతనదా

1510 తలక్రిందికొరవి

1511 తలంతబలగమేగాని తలకుపెట్టేవారులేరు

1512 తలకుమించిన ఆజ్ఞలేదు

1513 తలకోసుకపోగా పోగులకు యేడ్చినట్లు

1514 తలకోసి ముందరపెట్టితే గారడీవిద్యఅన్నట్లు

1515 తలగట్టి కదుపుగుల్ల

1516 తలచినప్పుడే తాళిపెళ్లి

1517 తలగడక్రింది పాము

1518 తలకాయలోకిడూర్చిన తాబేలువలె

1519 తలతడిపినమట్టుకు గొరిగే తీరవలెను

1520 తలతిరిగిపోయినా కబళం నోట్లోకే రావలెను

1521 తల్లప్రాణం తోకకువచ్చినది

1522 తలలు గొరుగుడులైనా తలుపులుబోడులా

1523 తలతోఁక లేని కథ ముక్కుముఖము లేనిపిల్ల
1524 తలారిపగ తలతో తీరుతుంది
1525 తలుపులు మింగేవానికి అప్పడాలు లొటలొట
1526 తల్లియైనా పిల్ల యేడనంది పెట్టదు
1527 తల్లిచేసింది తనయులకు
1528 తల్లిబంగారైనా కంసాలివాఁడు దొంగిలకమానడు
1529 తల్లికడుపుచూచును పెండ్లాము వీపుచూచును
1530 తల్లికడుపులో చొరకముందు దయ్యాలదేవత భూమిలో పుట్టినతర్వాత దయ్యాలదేవత
1531 తల్లికికానివాఁడు దాయాదికౌనా
1532 తల్లికికూడుపెట్టనివాఁడు తఁపదునమ్మా అనితీర్చవచ్చినట్లు
1533 తల్లికికొట్టరా వసంతం
1534 తల్లికితగినబిడ్డ యింటికితగిన పందిలి
1535 తల్లిగండము పిల్లగండము మంత్రసానిగండమున్నదా
1536 తల్లిచనిపోతే తండ్రి పినతండ్రితో సమానము
1537 తల్లిచస్తే కడుపుపెద్ద, తలమాస్తే కొప్పుపెద్ద
1538 తల్లిచాలు పిల్లలకు తప్పుతుందా
1539 తల్లిచెవులకన్నా పినతల్లిచెవులు మేలు
1540 తల్లిచెవుల మద్దికాయలు దండుగలకు పెండ్లాంమెళ్ళో పూసలు భోగాలవారికి
1541 తల్లిచెవులు తెంచినవానికి ముత్తవచెవులు వెంట్రుకమాత్రం
1542 తల్లిదే వలపక్షం ధరణిదే వలపక్షం

1543 తల్లిదైవము తండ్రిధనము
1544 తల్లిఁజూచి పిల్లనూ పాలనుచూచిబఱ్ఱెను కొనవలెను
1545 తల్లినినమ్మినవాఁడు ధరణిని నమ్మినవాఁడు చెడడు
1546 తల్లిపాలు దూడచెబుతుంది
1547 తల్లిపుట్టిల్లు మేనమామవద్ద పొగడినట్లు
1548 తల్లిరోసినపిల్లను దాదిరోయదా
1549 తల్లిలేనిపిల్ల పుల్లిలేనికూర
1550 తప్పుడుతింటూ వొయ్యారమూ
1551 తవ్వగాతవ్వగా తథ్యం తేలుతుంది
1552 తవ్వి మీదతోసుకున్నట్లు

## తా

1553 తాగనేరనిపిల్లి బోర్లదోసుకున్నట్లు
1554 తాగబోతే దప్పిగలేదు తలకోక అంటికలి
1555 తాగేది దమ్మిడీగంజాయి యిల్లంతా చెడువుమ్ములు
1556 తాగబోతూ బొల్లిమొద్దుకూకుడితి
1557 తా చెడ్డకోతి వనమెల్లా చెరచినది
1558 తాగేవాడే యిచ్చుకుంటాడు తాళ్ళపన్ను
1559 తాటాకుచప్పుళ్లకు కుందేళ్లు బెదురునా
1560 తాటాకు తినెదవా తలకొట్లుపడెదవా
1561 తాటిచెట్లలో ప్రొద్దుగూగినట్లు
1562 తాటిపట్టుకు యెదురుదేకినట్లు
1563 తానుచాలకపోతే నుయ్యిపూడిచినట్లు

1564 తల్లీబిడ్డానకలైనా నోరూ కడుపూ వేరు
1565 తవుడుకు వచ్చిన చెయ్యి డబ్బుకూ వస్తుంది
1566 తాగోటువాడికి దధ్యన్నము విశ్వాసికి వేణ్ణీలన్నము
1567 తాడనియెత్తి పారవేయనూగూడదు పామని దాటనూ గూడదు
1568 తాడెక్కేవానికి తలదన్నేవాడుండును
1569 తాడెక్కేవానిని యెంతవరకు యెగసనదోయవచ్చును
1570 తాతకు దగ్గులు నేర్పినట్లు
1571 తాతాచార్యుల ముద్ర భుజము తప్పినా వీపు తప్పదు
1572 తాతా పెండ్లాడుతావా అంటే నాకెవడిస్తాడురా అన్నట్లు
1573 తాతా సంక్రాంతి పట్టు పట్టు
1574 తాతా సంధ్యవచ్చునా అంటే యిప్పుడు చదువుకున్న నీకు రాకపోతే 60 యేండ్ల క్రిందట చదువుకున్న నాకు వస్తుందా అన్నట్లు
1575 తాదిన తవుడు లేదు వారాంగనకు వడియాలు
1576 తాననుభవించని అర్థం ధరణిపాలు
1577 తానుండేది దాలిగుంట తలచేది మేడమాళిగలు
1578 తానుచేసిన పాపం తనువుతో తల్లి చేసిన పాపం ధరణితో
1579 తానుపట్టిన కుందేటికి మూడే కాళ్ళు
1580 తానుపట్టిన కోడికి నాలుగు కాళ్ళు
1581 తాదూర కంతలేదు మెడకో డోలు
1582 తాను పతివ్రతయైతే భోగమింట కాపురముంటే నేమి
1583 తానుపెంచిన పొట్టేలు తన చేతనే చచ్చినట్లు

1584 తాఁబోతే మజ్జిగ లేదంటే పెరుగుకు చీటి వ్రాయమన్నాడట

1585 తాను బోను త్రోవలేదు మెడకొక డోలు

1586 తానుగాక పిల్లికూడానా

1587 తాను మింగేది తనను మింగేది చూడవలెను

1588 తానూ ఒకమనిషేనా తాడూ ఒక రొట్టేనా

1589 తానే తుమ్మి తానే శతాయుష్షు అనుకొన్నట్లు

1590 తానొకటి తలిస్తే దైవమొకటి తలచింది

1591 తానే మాగని కాయ తన్నితే మాగునా

1592 తాను నెవచ్చిన లక్ష్మిని కాలితోతన్ని త్రోయరాదు

1593 తాపులగొడ్డుకు తోలడ్డము

1594 తాఁబెట్టినది మూషిణి మొక్కఅయినా చేపట్టవలెను

1595 తాఁబోతూ బొల్లిఎద్దుకు కుడితి అన్నట్లు

1596 తామరాకులో నీళ్లు తల్లడించినట్లు

1597 తామసం తామసే

1598 తాలిమి తన్నూ కాచును యెదుట వానిని కాచును

1599 తాళ్ళకు తలనుచండ్లు మేకలకు మెడనుచండ్లు

1600 తాళ్ళపాక వారి కవిత్వము కొంత తనపైత్యము కొంత

1601 తావలచినది రంభ తానుమునిగినది గంగ

## తి

1602 తింటేకదలలేను తినకపోతే మెదలలేను

1603 తింటేగాని రుచి తెలియదు దిగితేగాని లోతు తెలియదు

1604 తిండికి చేటు నేలకు బరువు

1605 తిండికితిమ్మరాజు పనికిపోతురాజు

1606 తిండికివచ్చినావా తీర్థానికి వచ్చినావా

1607 తిట్టిచచ్చినవాడూ లేడు దీవించి బ్రతికినవాడూ లేడు

1608 తిట్టితే గాలికిపోతవి తింటే లోనికిపోతవి

1609 తిట్టుగాదురా తొత్తుకొడకా

1610 తినకపూర్వము రుచి దిగకపూర్వము లోతు తెలియవు

1611 తిట్టితే కోపం కొట్టితే నొప్పి

1612 తినమరగినకోడి యిల్లెక్కి కూసింది

1613 తినమరగినప్రాణం అల్లాడిచచ్చింది

1614 తిన్నకుక్క తినిపోతే కన్నకుక్కనుపట్టి కాళ్లువిరుగ గొట్టినట్టు

1615 తిన్నయింటివాసాలు లెక్కించుతావేమిరా అంటే పొరుగింటికిపోతే వూరుకుంటానా అన్నాడట

1616 తిన్నయింటి వాసాలెన్నేవాడు

1617 తిన్నయిల్లు గుద్దలిస్తావేమిరా అంటే తిననియిల్లు నేనే మెరుగుదును అన్నట్లు

1618 తిన్నవాడే మన్నవాడు మన్నవాడే మహారాజు

1619 తిమ్మన్నబంతికి తియ్యాచారూ అన్నము

1620 తిట్టేనోరు తిరిగేకాలు వూరకుండవు

1621 తిమ్మన్నబంతికి రమ్మంటారు గాబోలు

1622 తిమ్మన్నా తిమ్మన్నా నమస్కారంఅంటే నాపేరు నీకెట్లు తెలిసినదంటే నీముఖమే చెప్పుతుందన్నట్లు

1623 తిమ్మినిబ్రహ్మిని బ్రహ్మినితిమ్మి చేసేవాఁడు

1624 తియ్యగా తియ్యగా రాగము మూలగ్గామూలగ్గా రోగం

1625 తియ్యనిరోగాలు కమ్మనిమందులు

1626 తిరగమరగినకాలు తిట్టనురగిననోరు వూరుకుండవు

1627 తిరిగితే వరిపొలం తిరగకపోతే అడవిపొలం

1628 తిరపతికిపోగానే తురక దాసరి యగునా

1629 తిప్పలాడీ మాఅప్పనుచూచినావా, తీర్థలో మాబావను చూచినారా

1630 తిరిపెపు మజ్జిగకువచ్చి పాడిబఱ్ఱెను బేరమాడినట్లు

1631 తిరుపతి మంగలివాఁడి వత్తు

1632 తిలాఃపాపమాహాత్మ్యం తలోపిడికెడు పిడికెడు

1633 తీగపట్టుకుంటే డొంక అంతా కదిలినట్లు

1634 తీట పట్టినవాఁడు గోకుకుంటాడు

1635 తిరిపెమెత్తేవానికి పెరుగన్నముకు కరువా

1636 తిరునాళ్ళకా తిండికా

## తు

1637 తుంటిమీఁద కొట్టితే నోటిపళ్లు రాలినవట

1638 తుడుం తుడుం అంటే దురాయి దురాయి అన్నట్లు

1639 తుడుము కాడినుంచి దేవతార్చనదాకా వొకటేమాట

1640 తుపాకి కడుపున పిరంగి పుట్టినట్లు

1641 తుప్పర్ల పసేగాని మంత్రాల పస లేదు

1642 తుమ్మితే పోయేముక్కు యెన్నాళ్లుంటును

1643 తుమ్ము తమ్ముడై చెప్పును

1644 తురక దాసరి యాతి మజ్జిగ

1645 తురకలు గొట్టగా చుక్కెదురా

1646 తురకలు లేనివూళ్ళో దూదేకులవాండు సయ్యదుమియ్యా

1647 తురక వీధిలో సన్యాసి భిక్ష

1648 తులసికోటలో పుమ్మేసినావేమిరా అంటే యజ్ఞవేదిక అనుకున్నా నన్నాడట

1649 తులసివనంలో గంజాయి మొక్క మొలచినట్లు

1650 తువ్వనవేసిన యెరువు, బూడిదకు పోసిననెయ్యి

## తూ

1651 తూనీగలు ఆడితే తూమెడు వర్షం

1652 తూమెడువడ్లు తూర్పారబట్టేటప్పటికి యేడుమవడ్లు ఎలుకలు తిన్నవి

1653 తూర్పు కొర్రు వేస్తే దుక్కిటెద్దు రంకె వేయును

1654 తూర్పున యింద్రధనస్సు దూరాన వానవర్షం

1655 తూర్పున ఇంద్రధనస్సు వస్తే తుంగమడిలోను, పడమర ఇంద్రధనస్సువస్తే బండమీదను పశువులను కట్టవలెను

1656 తృణము మేరువ మేరువ తృణము

## తె

1657 తెంపులతాళ్ళు చిల్లుల కడవ

1658 తెగించి దానము చేస్తాను తేరా పిడికెడు ఆళ్ళు

1659 తెగించినవానికి తెడ్డే ఆయుధం

1660 తెగోడానికి తేలు కుట్టితే తెల్లవార్లూ కోడికూసిందట

1661 తెగినచేను తేమబిగ్బను

1662 తెగించి వెనుకకుపోయినంత తెలివితక్కువ లేదు

1663 తెచ్చుకుంటే భోంచేయి జగన్నాయకా లేకుంటే పూరకుందు జగన్నాయకా

1664 తెడ్డునకు పారగుణము తెలియునా

1665 తెడ్డునాకి వృపవాసాలు మానినట్లు

1666 తెడ్డుయేదీ అంటే కొయ్యయేదీ అన్నట్లు

1667 తెడ్డువుండగా చెయ్యికాల్చుకున్నట్లు

1668 తెలికెలవాడి ముడ్డికిందరాయి

1669 తెలివితక్కువ ఆకతెక్కువ

1670 తెలిసి తెలిసి బొందనుపడ్డట్లు

1671 తెలిసినవారికి ముందరేవున్నది మోక్షం

1672 తెలిసేవరకు బ్రహ్మవిద్య తెలిస్తే కూసువిద్య

1673 తెల్లపూలు పండితే తెల్లజొన్నలు బలుసుపండ్లు పండితే పచ్చజొన్నలు పండును

1674 తెలిసినవారి కంతలోవున్నది

1675 తెల్లగావుంటేపాలు నల్లగావుంటేనీళ్ళు

## తే

1676 తేనెతుట్టపున్నానికి పూత అమావాస్యకు ఆతగింపు
1677 తేనెవున్నచోట ఈగలు మూగవుతవి
1678 తేరగాడికి యేమిరా తెల్లజొన్ననూక
1679 తేరగావస్తే నూఅన్న యింకొకడున్నాను
1680 తేమానెం తెగబారెడు
1681 తేరసొమ్ము బీరపీచు
1682 తేలుకుపుట్టి చలిపురుగైనట్లు
1683 తేలుకుపెత్తనంయిస్తే తెల్లవాళ్ల తెగపొడిచినట్లు
1684 తేలుకు యెవరపకారం చేసినారు
1685 తేళ్ళల్లోకొండి పాముల్లోపడగ

## తొ

1686 తొంగున్న సుంకరీ తలమూట దింపు అన్నట్టు
1687 తొండకు తోటసాక్షి
1688 తొండముదిరి వూసరవెల్లి అయినట్లు
1689 తొంభైతొమ్మండుకుకు చేరి తొలుచిరగబొడిచినట్లు
1690 తొక్కలేనమ్మ తొక్కుల్లో పిల్లుపోసిందట
1691 తొత్తుకు సివమెత్తితే మొక్కకమానునా
1692 తొలకరిచెరువునిండినా తొలుచూలు కొడుకు పుట్టినా లాభము
1693 తొలకరివానలు మొలకలకు తల్లులు

1694 తొత్తువలెపాటుపడి దొరవలె తినవలెను
1695 తొలియేకాదశికి తొలితాటిపండు

## తో

1696 తోకవత్తువంట యెన్నుకోత నేస్తం
1697 తోకతొక్కిన పామువలె లేచినాడు
1698 తోచీతోచనమ్మ తోడుకోడలు చెల్లెలుపెళ్లికి వెళ్లిందట
1699 తోటకూరకు కడిగిపెట్టినయెసరే చాలును
1700 తోడేటిని గొర్రెలు కాయపెట్టినట్లు
1701 తోరణములేనిపెండ్లి పీరణములేనిరాజాయు నుండవు
1702 తోలుతియ్యకనే తొనలు మింగేవాడు
1703 త్రాగుటకు ముందు వ్రాతకు వెనుక
1704 తల్లినిబట్టి పిల్ల, విత్తునుబట్టి పంట
1705 తనకు తెలిసినవన్నీ తలగడ చెప్పేటట్టుంటే తగిన వాళ్లెందరో తలవంచుకోవలసి వస్తుంది
1706 తనటికివచ్చినచెయ్యే ధనమునకువస్తుంది
1707 తన్నేకాలుకు రోలుఅడ్డమైనట్లు
1708 తాదినతౌడు లేదు వానికిఒక పందిపిల్ల
1709 తీగకు కాయబరువా
1710 తుళ్లేయెద్దే గోన మోసేది
1711 తెగువ దేవేంద్రపదవి
1712 తేరగుఱ్ఱము తంగేడుబరికె
1713 తొండకు వెలుగుసాక్షి

1714 తంగేటిజున్ను

1715 తనవారిని యెరగని మొఖ్ఖెత్తు ఉన్నదా

1716 తాడుఅని యెత్తిపారవెయ్యనూ కూడదు పాము అని
దాటనూ కూడదు

1717 తిట్టేనోరు కొట్టినా [illegible]కుండదు

1718 తింతలు తూలినవే తూ[illegible] [illegible] తూటిక
తాతకత్తోనా దొందుదొందె

## ద

1719 దండమయ్యా భావనయ్యా అంటే మీ తండ్రినాటి పాత
బాకీ యిచ్చి పొమన్నాడట

1720 దండుగకు రూపాయలు తద్దినానికి కూరలు పోగుకా
కుండా పోవు

1721 దండుగ భాగవతము

1722 దంపినమ్మకు బొక్కినదే కూడు

1723 దంపుళ్ళ పాటకు దండుగ లేదు

1724 దండులోకి పోతే రెంటిలో ఒకటి

1725 దగ్గితే నిలవనియ్యకు తుమ్మితే నిలచునా

1726 దగ్గిరకు పిలిచి దాసరీ నీ కన్నులొట్ట

1727 దత్తతమీద ప్రేమా దాయాదిమీద ప్రేమా

1728 దత్తపుత్ర శోకము

1729 దమ్మిడీ గుర్రం దుమ్ము రేపినట్లు

1730 దయగల మొగుడు దండుకుపోతూ రోలుతీసి రొమ్మున వ్రేలవేసి పోయినట్లు
1731 దయగలోడు దండాలు పెట్టితే పడవేసి బందాలు పెట్టినట్లు
1732 దయ ద్రవమంటే నెత్తి చుర్రమంటుంది
1733 దయ్యపు కంటికి పేలగింజ వెంగెము
1734 దయ్యము కొట్టినా బిడ్డ బ్రతకనూనా
1735 దయ్యాలు మూందగ బిడ్డ బ్రతుకుతుందా
1736 దరిద్రుడు తల కడగబోతే వడగండ్ల వాన వెంబడే వచ్చినదట
1737 దరిద్రుని సంసారానికి భూమ్యాకాశాలే తాళపుచిప్పలు
1738 దయలేని స్త్రీకి దండం పెట్టినా తప్పే
1739 దర్భాసు కస కస
1740 దశదానాలకూ తోటకూరకట్ట
1741 దశాదశా రావే అంటే దరిద్రాన్ని పిలు అన్నదట

## దా

1742 దాగబోయిన చోట దయ్యాలు పట్టుకున్నట్లు
1743 దాస్యమైతే యివ్వలేను దండుగైతే పెట్టగలను
1744 దాయకట్టు యీపు పొడవక మానునా
1745 దారినపోయే వ్యాజ్యం కొనితెచ్చుకున్నట్లు
1746 దాసరిపాటకు ముష్టి ముజరా
1747 దాసరివాళ్ళు పెరుమాళ్ళ కెరుక
1748 దాసరివా జంగమవా అంటే ముందరివ్వారుకొద్దీ అన్నట్లు

1749 దాసీకొడుకైనా కాసుగలవాఁడు రాజు
1750 దా స్త్రిని వేసుంచు మొగుడా

## ది

1751 దివిటీ క్రింద దీపము
1752 దివ్వె తీసిన గూడు
1753 దిసమొల వాఁడా కాళ్ళకట్లవానికి కప్పమన్నట్లు
1754 దిసవెమొలవాఁడి దగ్గరికి దిగంబరుఁడు వచ్చి బట్ట అడిగినట్లు
1755 దినము మంచిదని తెల్లవార్లు దొంగిలించినట్లు
1756 దిన దిన గండము నూరేళ్ళ ఆయుస్సు
1757 దిక్కులేని దివాణం
1758 దిక్కులేని యింట్లో దెయ్యాలు కాపురముంటాయి
1759 దిగులుపడితే నెతలుతీసునా

## దీ

1760 దీపంపేరు చెప్పిన చీకటి పోవునా
1761 దీపంముద్దక్రింద చీకటి
1762 దీపంవుండగానే చక్కబెట్టుకో
1763 దీపముండగా నిప్పుకు దేవులాడనేల
1764 దీపాన వెలిగించినది దివిటీ
1765 దీపావళికి దీపమంత చలి
1766 దీపావళిశబ్దాలు ద్వీపాంతరం దాటును

## దు

1767 దుక్కి యెద్దు దేశాంతరం వెళ్లినట్లు
1768 దుక్కిచల వేచలవ తల్లి పాలేపాలు
1769 దుక్కికొద్దీ పంట బుద్ధికొద్దీ సుఖము
1770 దుక్కిదున్ని తే భూమికి శాంతము
1771 దుక్కిగల భూమికి దిక్కుగల మనుజుడు చెడడు
1772 దుక్కివుంటే దిక్కువుంటుంది
1773 దున్నక చల్లితే కొయ్యక పండింది
1774 దున్నక వేసిన అముదాలు మాదిగకు యిచ్చిన అప్పు తిరిగిరావు
1775 దున్న గలిగితే మన్ను ముట్టవలెను
1776 దున్నపోతుపై వర్షముకురిసినట్లు
1777 దున్నపోతు యీనిందంటే చెంబు తేరా పాలు పితుక్కుందాం అన్నట్లు
1!78 దున్నపోతు యీనిందంటే తూడను కట్టివేయ మన్నట్లు
1779 దున్నబోతే దూడల్లో, మెయ్యబోతే ఆవుల్లో
1780 దున్నేరోజులలో దేశంమీాదపోయి కోతరోజులో కొడవలి పట్టుకొచ్చినట్లు
1781 దున్నేవాళ్ళకు వేళచూపినట్లు
1782 దున్నలా కష్టపడి దొరలా తినవలెను
1783 దున్నినపొలానకూ తాగిన గంజికి సరి
1784 దున్నేవాడు లెక్కచూస్తే నాగలికూడా మిగలదు

1785 దుబ్బుకాగెడు వెన్న మూరెడు, దూసితే దోసెడు, వూదితె యేమీలేదు

1786 దుమ్ముపోసి అంబలి కాచినట్లు

1787 దురాశ దుఃఖముచేటు

1788 దుర్మార్గమునకు తండ్రి బద్ధకము

1789 దుష్టునికి దూరముగా వుండవలెను

## దూ

1790 దూడ కుడిచినట్లూ దుత్తలో పడ్డట్లూ

1791 దూడ కుడిస్తేగాని ఆవు చేపదు

1792 దూడ చస్తే కమ్మలం (దూడ లేని పశువుపాలు) గేదె చస్తే నిమ్మళం

1793 దూడపాలు దుత్తకాయె

1794 దూడలేని పాడి దుఃఖపుపాడి

1795 దూడ బఱ్ఱెవుండగా గుంజ అరచినట్లు

1796 దూబరతిండికి తూమెడు, మానవతికి మానెడు

1797 దూరపుకొండలు నునుపు

## దె

1798 దెబ్బకు దెయ్యంసహా వాడలుతుంది

## దే

1799 దేవుడిచ్చునేగాని తినిపించునా'

1800 దేవుడితోడు నామీద దయవుంచు

1801 దేవుడి పెండ్లికి అందరు పెద్దలే

1802 దేవుడిస్తాడుగాని వండివార్చి వాతబెట్టునా

1803 దేవుఁడు వరమిచ్చినా, పూజారి వరమివ్వఁడు

1804 దేహం నీటిబుగ్గ వంటిది

1805 దేహి అంటే నాస్తి అనరాదు

## దొ

1806 దొంగకు అందరిమీద అనుమానమే

1807 దొంగకు దొంగబుద్ధి దొరకు దొరబుద్ధి

1808 దొంగకు దొరికిందే చాలు

1809 దొంగగొడ్డకు గుదికఱ్ఱ వేసినట్లు

1810 దొంగ చిక్కనోయీ అంటే కరిచేనోయి అన్నట్లు

1811 దొంగ చెయ్యి దాచిపెట్టినా అమావాస్యనాఁడు అల్లల్లాడుతుంది

1812 దొంగతోఁకూడా దయ్యం వెంబడే వచ్చును

1813 దొంగను తేలు కుట్టినట్లు

1814 దొంగను దొంగ యెరుగును

1815 దొంగను పుట్టించినవాఁడు మతిభ్రష్టును పుట్టించక మానడు

1816 దొంగల తల్లికి యేడ్వ భయం

1817 దొంగలబడ్డ ఆరుమాసములకు కుక్కలు మొరిగినవి

1818 దొంగలుఁదోలిన గొడ్డు యే రేవున దాటినా ఒకటే

1819 దొంగవస్తాడని ముందు చెప్పివుంటే సాక్షులనైనా సంపా
దించుకుందును

1820 దొంగ వాకిట మంచం వేసినట్లు

1821 దొంగవాఁడి దృష్టి మూటమీఁదే

1822 దొంగవాఁడి పెండ్లాము యెప్పుడు ముండమోపే

1823 దొంగసొమ్ము దొరలపాలు

1824 దొంగా మనిషే

1825 దొంగిలబోతే మంగలం దొరకినట్లు

1826 దొంగిలించేటంత దొరతనం వుండగా అడిగేటంత అన్యా
యానికి పాలుపడతానా

1827 దొడ్డెడు గొడ్లను దొంగలు తోలుకొనిపోతే గొడ్డుగేదె
శ్రీ మహాలక్ష్మి అయినదట

1828 దొరను పేదనరాదు యెద్దును సాధనరాదు

1829 దొరలుయిచ్చిన పాలుకన్నా ధరణియిచ్చిన పాలుమేలు

1830 దొరలేని మూకలు

1831 దొరికిన సొమ్మును దొంగ అవుతాఁడా

1832 దోవలో కూర్చుండి దొబ్బులు తిన్నట్లు

1833 ద్రావిడానాం ఘృతంనాస్తి మిళ్లే మిళ్లే నిరంతరం

1834 ద్వారపూడి పచ్చపువాని యెత్తు

1835 దాష్టికానికి ధర్మంలేదు, గుడ్డికంటికి చూపులేదు

1836 దోమలు పండితే చామలు పండును

1837 దోమలేకుండా నోడియగట్టి ఒంటెను మింగువారు

1838 దాసరితప్పు దండముతోసరి

1839 దిక్కులేనివారికి దేముడే దిక్కు
1840 దొంగకు చేను పచ్చి లేదు
1841 దొంగకు తలుపుతీసి దొరను లేపినాడు
1842 దొంగబోయి తలారి యింట్లో దూరినాటడ

## ధ

1843 ధనము దాచినవానికే తెలియును లెక్క వ్రాసినవానికే తెలియును
1844 ధనవంతుడు భక్తిపరుడైతే సూదిబెజ్జములో ఒంటె దూరిందన్నమాట
1845 ధనియాల జాతి
1846 ధర్మం తలకాచును
1847 ధర్మంచేసేవాడు తన్ను మరుస్తాడా
1848 ధర్మపురిలో దొంగిలించబోతూ ధార్వాడనుంచి వంగుని పోయినట్లు
1849 ధర్మమే జయం దైవమేగతి
1850 ధర్మానికి దండుగలేదు వెట్టికి పైసలేదు
1851 ధీరుడైనా కావలె దీనుడైనా కావలె
1852 ధూపంవేస్తే పాపంపోతుంది
1853 ధైర్యములేనిరాజు యోచనలేనిమంత్రి
1854 ధ్వంసపారాయణం దంటు మంట
1855 ధార్ష్టికానికి ధర్మమూలేదు గుడ్డికంటికి చూపూలేదు

# న

1856 నంగి వంగలుమేస్తే నారికేళాలు దూడలు మేసిన వన్నట్లు

1857 నంగి నములక మ్రింగవేలంటే వుడికినచేపలు కరుస్త వన్నదట

1858 నందిఅంటే నంది పందిఅంటే పంది

1859 నంబిపెట్టినదే ప్రసాదం

1860 నంబి, దంబళీ, నాగుపాము చెవ్వులపిల్లి యెదురైతే చేటు

1861 నంబీనంబీ యేంసహాయం చేస్తావంటే నీపెండ్లి కెదురుగా రానులే అన్నాడట

1862 నక్కకూసి పిల్లలకు దారితెచ్చును

1863 నక్కకూసి నాశంతెచ్చును

1864 నక్కను చూచినవాఁడెల్ల వేటకాఁడే

1865 నక్కజిత్తులన్ని నావద్దవుండ నన్ను మోసముచేసె తాబేటిబుర్ర

1866 నక్కపోయిన వెనుక బొక్క కొట్టుకున్నట్లు

1867 నక్కయెక్కడ దేవలోకమెక్కడ

1868 నక్కరేలకాయ సామ్యం

1869 నక్కలెరుగని బొక్కలు నాగులెరుగని పుట్టలూవుండునా

1870 నక్కవాత మన్నుకొట్టినాఁడు

1871 నక్కానక్కా నానామం చూడు తిరిగిచూస్తే తిరుమణి నూడు

1872 నట్టేట పుట్టి మునిగినట్లు

1873 నడమంత్రపుచాసరి పొద్దుమానం యెరుగదు
1874 నడమంత్రపుశిరి నరాలమీద కురుపు
1875 నడవలేనమ్మకు నాలుగుపక్కలా సవారి
1876 నడిచేకొద్ది డొంక, పెట్టేకొద్దీ కుదురు
1877 నత్తగుల్లలన్నీ ఒకరేవున ముత్యపుచిప్పలన్నీ వొకరేవున
1878 నత్తగుల్లలన్నీ ఒకచోట నవరత్నాలన్నీ ఒకచోట
1879 నన్ను నేనే యెరుగను నిను నేనేమి యెరుగుదును
1880 నపుంసకునిచెంత నవలాసరసత్వము
1881 నమలగూడని నారికేళము
1882 నమాజు చెయ్యబోతే మసీదు మెడనుబడింది
1883 నమ్మితి తిమ్మన్నా అంటే నాఅంతవాణ్ణి చేస్తానన్నట్లు
1884 నమ్మి నడివీధిలో పోసినవారెవరు
1885 నమ్మి నానబోసితే పులిసి బుర్రటలాయెను
1886 నమ్మినాను రామన్నా అంటే నట్టేట ముంచుతాను లక్ష్మన్నా అన్నాడట
1887 నరములులేని నాలుక నాలుగు విధాలు
1888 నరునికంట నల్లరాయిపగులును
1889 నలభీమపాకం
1890 నలుగురితోపాటు నారాయణ కులందోపాటు గోవింద
1891 నల్లమొగులు వానకొట్టదు నవ్వుమొగమువాడు దానముచెయ్యాడు
1892 నల్లినలిగిపోయినది చెత్తకానము
1893 నల్లినిగూర్చి మంచానికిపెట్టు

1894 నల్లేరుమీద బండిపారినట్లు
1895 నవాబంత దరిద్రుఁడు పులిఅంత సాధువు
1896 నయం నష్టకారి భయం భాగ్యకారి
1897 నయానా భయానా
1898 నల్లపూసకు తెల్లపూసా లేదు తెల్లపూసకు నల్లపూసా లేదు
1899 నవగ్రహాలూ వక్రించియున్నవి
1900 నవాయత్ పొట్టా తమలపాకులకట్ట తడుపుతూవుండాలి
1901 నవిలేవానికన్న మింగేవాఁడు ఘనుఁడు
1902 నవ్వుతూ కోసినముక్కు యేడ్చినారాదు
1903 నవ్వజెప్పేవాఁడు చెడజెప్పును యేడవజెప్పేవాఁడు బ్రతికజెప్పును
1904 నవ్వుతూచేస్తే యేడుస్తూ అనుభవించవలెను
1905 నవ్వినా నాపచేనే పండుతుంది
1906 నవ్వుతూ తిట్టితివో నరకాన బడితివో
1907 నవ్వు నాల్గువిధాల నష్టకారి
1908 నవ్వే ఆడదాన్ని యేడిచే మగవాణ్ణి నమ్మరాదు

## నా

1909 నాం బడా దర్శన్ ఖోటా
1910 నాకూబెబ్బేనా అంటే నాకుబెబ్బే నీకుబెబ్బే అబ్బకు బెబ్బే అన్నాడట
1911 నాకాయుష్యం నాకారోగ్యం మీకురుణం మాకుధనం

1912 నాకు పరీక్షా నా రాగిచెంబుకు పరీక్షా

1913 నాకూ నాపిల్లకూ నూరేండ్లాయుస్సు నా పెనిమిటికి తోకంతోపాటు

1914 నాకు సిగ్గూలేదు నీకు యెగ్గూలేదు

1915 నాకుసిగ్గూలేదు రేపువచ్చే అమావాస్యకు యెగ్గూలేదు

1916 నా కోడీ కుంపటీ లేకపోతే యెలా తెల్లవారుతుంది

1917 నాకు సొగసెందుకు బాగుంటేచాలు

1918 నాగవల్లి తీర్చినట్లు

1919 నాగవల్లి నిష్ఠూరం

1920 నాగుబాము చిన్నదనవద్దు పాలివాఁడు సన్నమనవద్దు

1921 నాచెయ్యి నొస్తున్నది నీ చేతితో మొత్తుకోమన్నాడట

1922 నాచేతిమాత్ర వైకుంఠయాత్ర

1923 నాజూకు నక్కలు దేకితే నెరిసినగడ్డం కుక్కలు పీకినవి

1924 నాటకములు బూటకములు బోటితనములు నీటులు

1925 నాడుకట్టాలేదు, నేడుచించాలేదు

1926 నాడు నిలువబడలేదు, నేడు కూలబడలేదు

1927 నాడుతెంచేవారేగాని గోడు చూచేవారులేరు

1928 నాధుఁడు లేని రాజ్యం నానాదారులైనది

1929 నానాటికి తీసికట్టు నాగంభొట్లు

1930 నా ప్రతివ్రతాధర్మం నా మొదటి భర్తకు తెలుసు

1931 నా నెత్తురు నా నోట కొట్టు తాడు

1932 నా పప్పు కలిసినంత నేనే తింటాను

1933 నాపాదమేగతి అన్నట్లు

1934 నాభాగ్యం దేవర చిత్తం

1935 నాభిలో బలంకంటె, నవాబుతో జబాబిస్తాను

1936 నా ముందర బానెడు గంజా ?

1937 నాడు వుంటే నవాబు సాహెబు అన్నంవుంటే అమీరు సాహెబు బీదపడితే పకీరుసాహేబు, చస్తే పీరుసాహేబు

1938 నాడు వ్రాసినవాఁడు నేడు చెరిపి మళ్ళ వ్రాస్తాఁడు

1939 నా ముందర నీవేమి బ్రతక గలవు

1940 నాయింటికి నేనే పెద్దను పిల్లికి పెట్టరా వంగనామం

1941 నారిగాఁడు, నారఁడు, నారాయఁడు, నారాయ, నారయ్యా, నారాయణయ్యా, నారాయణరావు, నారాయణరావు పంతులు, నారాయణరావు పంతులుగారు

1942 నారుపోసినవాఁడు నీరుపొయ్యఁడా

1943 నాలికతీపు లోనవిషం

1944 నాలికా నాలికా వీపుకు దెబ్బలు తేకే

1945 నావేలు పుచ్చుకోని నాకన్నే పొడిచినావా

1946 నాసిరి కన్నా నా అక్కసిరి, నా అక్కసిరికన్నా నాసిరి ఘనం

1947 నాళ్ళల్లో కల్లా చిన్ననాడే మేలు

# ని

1948 నిండు కుండ తొణకదు

1949 నిజమాడితే నిష్ఠూరం

1950 నిత్యము చచ్చేవారికి యేడ్చేవారెవరు

1951 నిద్రపోయేవాణ్ణి లేపవచ్చునుగాని మేలుకున్నవాణ్ణెవరు లేపుతారు

1952 నిద్రపోయినవాడి కాళ్ళకు మ్రొక్కినట్లు

1953 నిద్ర సుఖమెరుగదు ఆకలి రుచియెరుగదు

1954 నిన్న కుప్పా యివ్వాళ ఆళ్లు

1955 నిన్నవున్నవారు నేడు లేరు

1956 నిప్పుకు చెదలంటునా

1957 నిప్పుకు నీళ్ళకూ వుండే స్నేహం

1958 నిప్పుకు నీళ్ళంటుకొనునా

1959 నిప్పుకొట్టితే నీళ్లవునుగాని నీళ్ళుకొట్టితే రెండవునా

1960 నిప్పునకాలదు నీళ్ళను తడవదు

1961 నిప్పుముట్టనిది చెయ్యికాలదు

1962 నిప్పులబుర్రకు నీళ్ళబుర్ర

1963 నిప్పులు వళ్ళోకట్టుకున్నట్లు

1964 నిమ్మకు నీరెత్తినట్లు

1965 నిర్భాగ్యునికి నిద్ర అభాగ్యునికి ఆకలి

1966 నిలకడలేనిమాట నీళ్ళమూట

1967 నిలవనీడ పట్టుకొమ్మా లేదు

1968 నిలుచుంటానికి జాగాదొరికితే కూర్చుంటానికి అప్పుడే దొరుకుతుంది

1969 నివురుకప్పిన నిప్పు

1970 నిశ్చితార్థమునాడు నీలగవలసినది నాగవల్లిదాకావుండడం నా అదృష్టమే కదా

1971 నిష్ఠ నీళ్ళపాలు మంత్రం మాలతిపాలు

## నీ

1972 నీ అరచేతికి వండ్లువస్తే చూస్తాము
1973 నీకురానిది నాకు యింపుగానిది పాడు
1974 నీకూనాకూకాదు రోలెత్తి తలంబ్రాలుపొయ్యి
1975 నీకు రానిది నేను విననిది పాడు
1976 నీకు వొకదణ్ణము నీబువ్వకు వొక దణ్ణము
1977 నీతికాని మాట రాతివేటు
1978 నీతిలేనివాఁడు కోతికంటె పాడు
1979 నీనొసటనే ప్రొద్దుపొడిచినదా
1980 నీకెక్కడ సంశయమో నాకక్కడ సందేహము
1981 నీపెండ్లాం ముండమోస్తే నీకెవరన్నం వండిపెడతారు
1982 నీపెండ్లి పాడైనట్లేవున్నది నాపెండ్లికి తాంబూలానికిరా
1983 నీపేరంటమే అక్కరలేదంటే కరకంచు చీరకట్టుకొని వస్తానన్నదట
1984 నీబ్రతికె నెవరుకాస్తారు చూతామంటే నాతిత్తిలో డబ్బే కాస్తుందన్నాడట
1985 నీముష్టి లేకపోతే మానెగాని నీకుక్కను కట్టివెయ్యి
1986 నీయెడమచెయ్యి తియ్యి నాపురచెయ్యి పెట్టుతాను
1987 నీరు నీటివంకనే పారుతుంది
1988 నీరు వల్ల మెరుగు నిజము దేముఁడెరుగు
1989 నీలి నీళ్ళకుపోతే బావి లోతుకుపోయిందట

1990 నీవుకాకపోతే నీఅబ్బ మరివాకఁడు

1991 నీవు చచ్చిన రోజులేదు నేను యేడ్వనిరోజూ లేదు

1992 నీవుచస్తే లోకమెల్లా యెముకలా

1993 నీవు తలచినప్పుడు బిడ్డను కనాలనా ?

1994 నీవు పెట్టకపోతే పెట్టేయిల్లు చూపించు

1995 నీవు వాకందుకు పోస్తే నేను మరివకందుక్కు తాగుతున్నా

1996 నీసాకులు చట్టుబండలుగాను నాలుగు బేకులు బేకు

1997 నీళ్లకంతాయి విద్మహే, కొలుకుతాయ ధీమహే, తన్నో గుడ్లూరు ప్రచోదయాత్

## ను

1998 నువ్వులకు తగిన నూనె

1999 నుంటెనిబాడిచి శెలగే అనేవాఁడు

2000 నుయ్యి తియ్యబోతే దయ్యం బయలువెళ్లింది

2001 నువ్వుకు నూరు రోగాలు

2002 నువ్వులూ నూనె ఒకటి, గానుగవాఁడు వేరు

2003 నీళ్ళమీద వ్రాసినమాట

## నూ

2004 నూటికిబెట్టి కోటికి గారిగించేవాఁడు

2005 నూటికి నూలిపోగు, కోటికి గోవృశోక

2006 నూతికప్పకు సముద్రం చేరువా?

2007 నూనె పోగొట్టుకున్నవాఁడూ ఏడ్చినాఁడు బొండావకాయ పోగొట్టుకున్నవాఁడు పార్లిపార్లి యేడ్చినాఁడు

2008 నూరయ్యేవరకు నన్ను కాపాడితే ఆతరువాత నిన్ను కాపాడుతాను

2009 నూరి భరించలేనమ్మ తానేమి భరిస్తుంది

2010 నూరు కల్లలాడైనా ఒకయిల్లు నిలపాలి

2011 నూరు కాకుల్లో ఒక కోయిల యేమి చేయగలదు

2012 నూరు కొరడా దెబ్బలకొక బొబ్బట్టు

2013 నూరు నోములు ఒక రంకుతో సరి

2014 నూరుమంది గ్రుడ్డివాళ్ళు పోగయి ఒక పాడు నూతిలో పడ్డారట

2015 నూరుమంది మొండి చేతులవాండ్లు పోగయి ఒక గొడ్డు గేదెకు పాలుపితుక లేక పోయినారు

2016 నూరుమాటలు ఒక వ్రాతకు సరికావు

2017 నూలి పోగు అతుకు

## నె

2018 నెత్తి మూటకు సుంకమడిగినట్లు

2019 నెత్తి కాలనిది జోలెకాలదు

2020 నెమలికంట నీరుకారితే వేటగానికి ముద్దా

2021 నెయ్యి అని తాగకూడదు, నూనె అని తలకు రాచుగో కూడదు

## నే

2022 నేర్పుగలమ్మ నేతితో అతిరసాలుచేస్తే, ఓర్పుగలమ్మ వాళ్ళో కట్టుక పోయిందట

2023 నేలకు మూడామడ బిళ్ళపెట్టుగా నడిచేవాఁడు

2024 నెల తక్కువైనా రాజు యింట పుట్టమన్నట్టు

2025 నెలబాలుఁడికి నూలుపోగు

2026 నేతగాని కేలరా కోతిపిల్ల

2027 నేతికుండ నేలబెట్టి వట్టికుండ వుట్టిమీద పెట్టేవాడు

2028 నేతిగూన చేతబూని నిచ్చెన యెక్కేవాఁడు

2029 నేతిబీరకాయ సామ్యము

2030 నేను పుట్టకపోతే నీకు పెండ్లాము లేకపోను, అంటే, నీవు పుట్టకపోతే మీ అమ్మకూతుర్ని పెండ్లాడి వుందు నన్నాడట

2031 నేలవిడిచి సాము చేసినట్లు

## నొ

2032 నొచ్చిపోయినవాఁడా నువ్వులు చల్లుము అన్నట్లు

2033 నొయ్యకుండా చేస్తే కోయకుండా పండును

2034 నొసట వ్రాసిన వ్రాలు తప్పదు

2035 నొసలు బత్తుడు నోరు తోడేలు

2036 నొసటన్ వ్రాసిన వ్రాలుకన్నగలదా నూరేండ్లు చింతించినన్

## నో

2037 నోటికి చేతికి అడ్డులేదు
2038 నోటికి చేతికి యెంగిలిలేదు
2039 నోటిముత్యాలు పోతవా
2040 నోట్లో ఆవగింజ! దాగదు
2041 నోటికివట్టం గంజికి పెడమంట
2042 నోరుఅంగాళపుపండు, చెయ్యి బలుసుముల్లు
2043 నోరుగలిగితే బ్రతుకువాఁడు
2044 నోరుంటే పోరుగెలుస్తాఁడు
2045 నోరుకొవ్వి నీళ్లుకారడం
2046 నోరు మంచిదైతే వూరుమంచి
2047 నోరున్న తలగాచును
2048 నోరు మాట్లాడుతూవుంటే నొసలు వెక్కిరిస్తుంటుంది
2049 నోరుమూస్తే మూగ నోరు తెరిస్తే రాగ
2050 న్యాయం తప్పనివాని కాచార్య కటాక్ష మెందుకు
2051 నేర్చుకున్నదాకా బ్రహ్మవిద్య నేర్చుకున్న తరువాత కోతివిద్య
2052 నిమ్మకర్మ నిత్యకర్మ నమ్మకర్మ నష్టకర్మ
2053 నిరతుర కుక్షి విరూపాక్ష దీక్షితులు వారి కిరవైయొక్క భత్యమొక లక్ష్యమా అన్నట్లు
2054 నేరేండ్లు పండితే నేలలు పండును
2055 నవాబు పాతుల్లాఖాన్ అవ్వనాటిది
2056 నిజం నిలకడమీద తెలుస్తుంది

2057 నీళ్లమూట కట్టినట్లు

2058 నమ్మితిరామన్నా అంటే నాఅంతవాణ్ణి చేస్తానన్నట్టు

2059 నానారుచులుపారి నాలికమీద కొరివిపెట్టుకున్నట్లున్నది

2060 నీపత్తుపణం పాడుగాను నావొత్తుపణం కుప్పలు కుప్పలు పెట్టు

2061 నీళ్ళలో నిమ్మలు బ్రతికినవి, అడవిలో తుమ్మలు బ్రతికినవి

2062 నేడుచస్తే రేపటికి రెండు

2063 నాభిలో పుట్టిన పురుగువంటివాడు

2064 నూటికిపొడిచి శెలగో అనేవాడు

## ప

2065 పంచ పాండవులు మంచంకోళ్లులా ముగ్గురంటూరేగాని యిద్దరేఅని ఒకటిచూపి సున్న చుట్టినట్లు

3066 పంచశుభం పంచాశుభం

2067 పంచాంగం పోతే నక్షత్రాలు పోతవా

2068 పంచాగ్ని మధ్యం

2069 పంజుకేలరా పత్రిధర

2070 పంట పెంటలోనే వున్నది, పాడి పూరిలోనే వున్నది

2071 పండగ తొల్నాడు గుడ్డలకరువు, పండగనాడు అన్నం కరువు, పండగమర్నాడు మజ్జిగకరువు

2072 పండగనాడు పాతమొగుడేనా అంటే, దొంగక్కపోతే నోంజేస్తాము అందిట

2073 పండనినేల పుట్టెడు దున్నటంకంటె, పండేనేల పందుం చాలును
2074 పండు జారి పాలల్లో పడింది
2075 పండే పంట పైరులోనే తెలుస్తుంది
2076 పందికి పెడతల బుద్ధి
2077 పంది కేలరా పన్నీరు బుడ్డి
2078 పందికొక్కును పాతర బెట్టితే వుంటుందా ?
2079 పందిని నందిని నందిని పందిని చేసేవాఁడు
2080 పందిలివడి చచ్చినవాఁడు యిల్లు విరిగి బ్రతికినవాఁడు లేరు
2081 పంది యెంతబలిసినా నంది అవునా
2082 పందుంతిన్నా పరగడుపే యేదుంతిన్నా ఏకాదశే
2083 పక్క వుండు పెంచుతావేమి !
2084 పక్కలో కత్తి
2085 పగటిమాటలు పనికి చేటు, రాత్రి మాటలు నిద్రచేటు
2086 పగలు చస్తే పాతకిలేదు, రాత్రిచస్తే దివాఁకిలేదు
2087 పగలు పక్క చూచి మాట్లాడు, రాత్రి అదిరద్దు
2088 పగలెల్లా బారెడు నేశావు, దీపంతేరా దిగనేస్తాను
2089 పగలు తల్లి రాత్రి భార్య
2090 పగవానింట పది చిచ్చాలు పోయినా పోయినీవే
2091 పచ్చిగడ్డివేస్తే భగ్గుమంటుంది
2092 పగలు రే జీకటి రాత్రి హూటా హుటి
2093 పచ్చివెలక్కాయ గొంతువ వడ్డట్టు
2094 పట్టపగలు కన్నంవేస్తావేమిరా అంటే నాకక్కర్తి నీకేమి

తెలుసునన్నట్లు
2095 పట్టణము పోయిన గాడిదె పల్లెకు పోయిన గాడిదను కరచినదట
2096 పట్టపగలు చుక్కలు పొడిపిస్తాడు
2097 పట్టినది చింతకొమ్మగాని ములగ కొమ్మకాదు
2098 పట్టినది బంగారం ముట్టినది ముత్యము
2099 పట్టినవాడు పరక పిల్లంత అంటె పట్టనివాడు మెట్ట పిల్ల అన్నట్టు
2100 పట్టెపట్టి పంగనామాలుదిద్దితే గోడచాటున గోకివేసెనట
2101 పట్టువిడచిన మండ మబ్బువిడచినయెండ మొగుడువిడచిన ముండ
2102 పట్టు క త్తిరించినట్లు మాట్లాడవలెను
2103 పడమట కొరుకు
2104 పడమట కొర్రుపట్టితే పదిళ్ళమీద రాజనాలు
2105 పడమట కొర్రుపట్టితే పాడియావు రంకివేయును
2106 పడమట మరసిన పదిగడియలకు వర్షం
2107 పడమట మెరిస్తే పందిరైనా నీళ్ళకు దిగదు
2108 పడమరకు ఫ్రాశేమపిట్టంత మేఘమునడిస్తే పాతాళం బ్రద్దలగునంత వర్షం కురుస్తుంది
2109 పడవ వొడ్డుచేరితే పడవవానిమీద ఒకసొడ్డు
2110 పడిశము పదిరోగాలుపెట్టు
2111 పడుకోవడము పాడుగోడల్లో కలవరింతలు మిద్దెయింతల్లో

2112 పడుచుల కాపురం చిటుకులమంట

2113 పడుచుల సేద్యం పాకానికి రాదు

2114 ప్రత్తికి పదిచాళ్లు ఆముదముకు ఆరుచాళ్లు జొన్నకు ఏడు చాళ్ళు

2115 ప్రత్తిగింజ తింటావా బసవన్నా అంటే ఆహాఅన్నట్లు గంత కట్టనా బసవన్నా అంటే ఊహూ అన్నట్లు

2116 పదిమంది గలవాడు పందయినా సేద్యం చేస్తాడు

2117 పదిమంది చేరినపని పాడుపాడు

2118 పదిమందిలో కోటిచావు పెండ్లితో సమానము

2119 పదిమందిలోపడ్డ పాము చావకపోదు (చావదు)

2120 పదిరాళ్ళువేస్తే ఒకటైనా తగలదా

2121 పదునుతప్పినా అదునుతప్పినా పన్ను దండుగ

2122 పనిఅంటే నావాళ్ళు భారకిస్తుంది భోజనమంటే నా వాళ్లు పొంగివస్తుంది

2123 పనిగల మగవాడు పందిరి వేస్తే కుక్కతోకతగిలి కూల బడెనట

2124 పనిగలవారియింట్లో పైసలపట్లాట పనిలేనివారియింట్లో పాపోసుల పట్లాట

2125 పరమేశ్వరుడు కన్నువిప్పితే కాలమేఘాలు కకావికలై పోతాయి

2126 పని చెయ్యనివాడు యింటిదొంగ పన్నియ్యనివాడు దివాణానికి దొంగ

2127 పనితక్కువ పాకులాట యెక్కువ

2128 పనిలేక పటేలింటికిపోతే పాతగోడకు పూతపెట్టమన్నాడట
2129 పనిలేని పావరాజేమి చేస్తున్నాడురా అంటే, కుండేటి కొమ్ముకు రేకులు తీస్తున్నాడు
2130 పనిలేని మంగలి పిల్లితల గొరికినట్లు
2131 పనిలేని మాచకమ్మ పిల్లిపాలు పితికిందిట
2132 పన్నెండామడలమధ్య బ్రాహ్మణుడు లేకపోతే యజ్ఞం చేయిస్తానన్నట్టు
2133 పప్పన్నంఅంటే పది ఆమడలైనా పరుగెత్తాలె
2134 పప్పుతో పది కబళాలూ తింటే పులుసెందుకు బుగ్గిలోకా
2135 పప్పులేని పెండ్లి వుప్పులేని కూరవున్నదా
2136 పరద్రవ్యాణి లోష్టవతు
2137 పరద్రవ్యాణి చెల్లంవత్
2138 పరాయి పిల్లలకు గాజులు పెట్టితే పైకాలుచేటు
2139 పరుగెత్తుతూ పాలుతాగేకన్నా నిలబడినీళ్లుతాగేదిమేలు
2140 పరుగెత్తేవాణ్ణి చూస్తే తరిమేవాడికి లోకువ
2141 పరులసొమ్ము పేలపిండి, తనసొమ్ము దేవుడిసొమ్ము
2142 పరువిచ్చి పరువుతెచ్చుకో
2143 పలుకనివాళ్ళతో పదివూళ్ళవాళ్లూ గెలువలేరు
2144 పలకమ్మ పున్నానికి (మార్గశిరము) పడమటి కొమ్మ పూస్తుంది
2145 పలుచని పంట వేడుక, బత్తు చూపు వేడుక
2146 పల్లం వుంటే నీళ్ళు నిలుస్తవి
2147 పల్లందున్నినవాడు పల్లకీ యెక్కినవాడు సమము

2148 పల్లికమ్మగడుస్తే (మార్గశిర పూర్ణిమ) తల్లితో కలుస్తాను
2149 పల్లె గమారు, పట్టణ దలారి
2150 పశువులకు పాలు నోటిలో వున్నవి, పాల్లు కాచేవాడు
పాటుకు అక్కరకురాడు
2151 పసుపుకొమ్ము యివ్వని కోమటి పసారమంతా కొల్ల
యిచ్చినాడు
2152 పసుపూ బొట్టూ పెట్టి పెండ్లికిపిలిస్తే పోక, పెంకుపట్టుకొని
పులుసుకు వెళ్లినట్లు
2153 పక్షిమీద గురిపెట్టి మృగాన్ని కొట్టినట్లు

## పా

2154 పాండవుల వారిసంపాద్యం, దుర్యోధనుల వారి పిండా
కుళ్లకు సరి
2155 పాపాలులేవు పుణ్యాలులేవు తరిమితే చెట్లపాలు గుట్లపాలు
2156 పాలకువచ్చి ముంత దాచినట్లు
2157 పాకలపాటివారి రణకొమ్ము
2158 పాగావంటి బంధువుడు అంగరకావంటిపారాంగాడులేడు
2159 పాటిమీద గంగానమ్మకు కూటిమీదే లోకం
2160 పాటిమీద వ్యవసాయం కూటికైనా రాదు
2161 పాటు గలిగితే కూటికి కొదవా
2162 పాటుపడితే భాగ్యం కలుగును
2163 పాడిందే పాడరా పాచిపళ్ళ దాసరి
2164 పాడితో వంట వోపదు

2165 పాడిఆవును దానంచేసి పాలు తానే పితుక్కున్నట్లు

2166 పాడివసరము, పసిబిడ్డ ఒక్కటి

2167 పాడువూరికి నక్క తలారి

2168 పాడూరికి మంచముగొయ్య పోతరాజు

2169 పాడువూళ్ళో పొగిడేవారు లేరు నాకు నేనే పొగుడుకుంటాను

2170 పాత దొంగ వొక్కరోజు పట్టుబడక మానఁడు

2171 పాతముండ కలవరిస్తే కొత్తముండకు దెయ్యం పట్టినట్లు

2172 పాతముండ లందరు పోగయి కొత్తముండ తాడు తెంచినట్లు

2173 పాసకములోని పుడక

2174 పాన్పు మంచిదిచూచి వసరము కొట్టవలెను

2175 పాపంవుంటే భయం, పల్లంవుంటేనీళ్లు

2176 పాపటకాయ కొరకనెంత యీకనెంత

2177 పాపనము పదిసేద్యాల పెట్టు

2178 పాపమని పాతబట్టయిస్తె గోడచాటుకుపోయి మూరవేసి గొనెనట

2179 పాపమని పల్లెడంబలిపోస్తే కారంలేదని కచ్చేరికెక్కెనట

2180 పాపిసొమ్ము పరులపాలు ద్రోహిసొమ్ము దొరలపాలు

2181 పాముకాళ్ళు పాముకెరుక

2182 పాముకు పాలుపోస్తే విషమైనట్లు

2183 పాముకు బడబెక చూపినట్లు

2184 పాము చిన్నదైనా వొకటే పెద్దదైనా వొకటే

2185 పాముచుట్టం పడిగ పగ
2186 పాముతో చెలిమి కత్తితో సాము
2187 పాముతో చెలిమి రాజుతో చెలిమి వొకటి
2188 పామునకు విషము పండ్లలో వుంటుంది
2189 పామును ముద్దుపెట్టుకున్నట్లు
2190 పాడైపోయిన కూరలు బావడికి
2191 పామునూ చావనివ్వడు, కర్రా విరగనివ్వడు
2192 పాములతో మెలగవచ్చునుగాని స్వాములతో మెలగ రాదు
2193 పాయసములో నెయ్యి వొలికినట్లు
2194 పారవేసుకున్న చోటనే వెతుక్కోవలసినది
2195 పారే చీమ చప్పుడు వినేవాఁడు
2196 పాలచుట్టితే మాత్రం మేలు గుణం వస్తుందా
2197 పాలల్లో పంచదార వొలికినట్లు
2198 పాలను చూడనా భాండాన్ని చూడనా
2199 పాలిచ్చే బర్రెనుపోగొట్టుకొని పైనెక్కే దున్నను తెచ్చుకున్నట్లు
2200 పాలుపోసి పెంచినా పాము కరవకమానదు
2201 పాలేకుడిచి రొమ్మే గుద్దినాఁడు
2202 పాలేరు దున్నినవాఁడు అప్పులపాలు
2203 పాలేరు వాని పశువుపోయినా, మారుతల్లి బిడ్డపోయినా బెంగలేదు
2204 పాశినకూడు పదునుకువస్తుంది

16]



2205 పాలుచిక్కనైతే వెన్న వెక్కసం
2206 పాలొల్లని పిల్లియున్నదా

## పి

2207 పిండిఎంతో విప్పటి (రొట్టె) అంతే
2208 పిండికిదగ్గ పిడచ
2209 పిండిప్రోలూ లేనిది పెండ్లి అగునా
2210 పిండిబొమ్మను చేసి పీటమీద కూర్చుండపెట్టితే ఆడబిడ్డ
తనాన అదిరి పడ్డదట
2211 పిందెలో పండిన పండు
2212 పిచ్చుకమీద బ్రహ్మాస్త్రమా
2213 పిచ్చికుదిరింది రోలు తలకుచుట్టమన్నట్లు
2214 పిచ్చుగుంటలవాని పెండ్లెంత వైభవమెంత
2215 పిచ్చివానికి లోకమంతయు పిచ్చగానే యుంటుంది
2216 పిట్టకొంచెము కూతఘనము
2217 పిట్ట పిట్టపోరు పిల్లి తీర్చినది
2218 పిఠాపురం వెళ్ళి పిడితెడు నీళ్ళు తెచ్చినట్లు
2219 పిసుకపొగకు సిగమూగితే గుగ్గిలంపొగ కెట్లాగవలె
2220 పిడుకలు తీసుకరారా సివ్వాయంటే నాపిక్కలు నొస్తున్నవి
అవ్వా అన్నాడట
2221 పిడుక్కూ బియ్యానికి వొకటేమంత్రం
2222 పిడుగుకు గొడుగడ్డమా
2223 పిడుగు పడడానకు వారనూలా

2224 పితికే బర్రెను యిచ్చి పొడిచే దున్నను తెచ్చుకున్నట్లు

2225 పినతండ్రి పెళ్ళాం పినతల్లి గాదు, మేనమామ పెళ్ళాము మేనత్తగాదు

2226 పిరికి బంటుకు తుమ్మ్యాస్త్ర

2227 పిరికి బంటుకు ఆయుధ మెందుకు

2228 పిలవని పేరంటం, చెప్పని ఒక్కపొద్దు

2229 పిలిస్తే బిగిస్తే సరిగాని వస్తే వాడబ్బతరమా

2230 పిల్లకాకేమెరుగును వుండేలు దెబ్బ

2231 పిల్లకాయలకు పీట కోళ్ళకు చలిలేదు

2232 పిల్ల బావిలో పడ్డదిరా అంటే వుడుకంబలి తాగివస్తానన్నాడట

2233 పిల్ల ముడ్డిగిల్లి వుయ్యాల వూఁపేవాఁడు

2234 పిల్లగలవాఁడు పిల్లకేడిస్తే కాటివాఁడు కానుకేడిచినట్లు

2235 పిల్లకు సొమ్ముబెట్టిచూడు గోడకు సున్నంపెట్టిచూడు

2236 పిల్ల కోసరం గడ్డి తింటాఁడు

2237 పిల్ల లేఁయింట తాత తడువు లాడినట్లు

2238 పిల్లి కండ్లు మూసుకొని పాలు త్రాగుతూ ఎవరున్నూ చూడలేదను కొన్నట్లు

2239 పిల్లి కండ్లు పోగోరును, కుక్క పిల్లలు కలుగ గోరును

2240 పిల్లికి చెలగాటము, ఎలుకకు ప్రాణ సంకటము

2241 పిల్లిశోక బర్రె త్రొక్కితే పిల్లి ఎలుక మీద మీసాలు దువ్వేసట

2242 పిల్లికి రొయ్యల మొలత్రాడు గట్టితే అనుంటాబోయి నోట్లో వేసుకున్నదట

2243 పిల్లికి యెలుక సాక్షి

2244 పిత్రార్జితం అంతా కరారావుడి చుట్టటం అయింది

2245 పిల్లిని చంక బెట్టుకొని పెండ్లికి వెళ్ళినట్లు

2246 పిల్లిని చంపిన పాపం నీది బెల్లం తిన్న పాపం నాది

2247 పిల్లి బ్రహ్మహత్య

2248 పిల్లి బ్రాహ్మణుడు, పీట ముత్తైదు

2249 పిల్లి శాపాలకు ఉట్లు తెగునా

1650 పీటకూ పిఱ్ఱకూ వైరం

2251 పిరికిఅంటూ రానేగూడదు కాని వచ్చిందంటే పిచ్చికుక్క కరచినట్లే

2252 పిల్చేవారుంటే బిగిసేవారు శానామంది

## పీ

2253 పీతాంబరం ఎరువిచ్చినమ్మ పీట వెంబడి పెట్టుకు తిరుగ వలసినది

2254 పీనుగకు చేసిన జాతర

2255 పీనుగు ఎక్కడో గద్దలక్కడ

## పు

2256 పుంగనూరు సంస్థానం

2257 పుంజం పెట్టినది బట్ట లంచం పెట్టినది మాట

2258 పుంటికూరలో పుడకరుచి మాంసములో బొక్కరుచి

2259 పుంటికూరఁతిన్న పుట్టినిల్లు పాశెముతిన్న పరాయిఇల్లు
2260 పుచ్చకాయల దొంగఅంటే బుజముతడవి చూచుకొన్నట్లు
2261 పుచ్చిన మిరియాలైనా జొన్నలకు సరితూగవు పోవు
2262 పుచ్చిన విత్తనాలు చచ్చినా మొలవవు
2263 పుట్టడం చావడం కొరకే
2264 పుట్టినబిడ్డకు పూసలు కట్టినట్లు
2265 పుట్టినబిడ్డకు పేరుపెట్టినట్లు
2266 పుట్టమన్ను వేసిన పుడమిపండుతుంది
2267 పుట్టమీఁద తేలుకుట్టినా నాగుమయ్య మహిమేనా
2268 పుట్టకు ధ్వనియెత్తితే పట్టెను మొగుడికి ద్వానెత్తితే పుట్టెను
2269 పుట్టించినవాఁడు పూరిమేపుతాఁడా
2270 పుట్టిన్నాటినుంచీ పుల్లిగాడే మొగుఁడా
2271 పుట్టిన్నాటిబుద్ధి పుడకలతోఁగాని పోదు
2272 పుట్టినపిల్లలు బువ్వకేడిస్తే అవ్వ మొగుఁడుకేడ్చినట్లు
2273 పుట్టినన్నాళ్ళకు పురుషుఁడు యజ్ఞముచేసెను
2274 పుట్టినవానికి తమ్ముఁడు పుట్టేవానికన్న
2275 పుట్టుఛాయె గాని పెట్టుఛాయవచ్చునా
2276 పుట్టువాసనా పుట్టుశాస్త్రిల్లా పెట్టుశాస్త్రిల్లా
2277 పుట్టెడాముదాము పట్టించుకొని దొర్లినా అంటదుశిరి
2278 పుణ్యం పుట్టెను పురుగులు తట్టెను
2279 పుణ్యానికి పుట్టెడిస్తె పిచ్చకుంచమన్నట్లు
2280 పుణ్యానికి పెట్టేఅమ్మా నీమొగుడితో సమానంగాపెట్టు

2281 పుణ్యానికిపోతే పాపమెదురైనది
2282 పుత్రుడై వేధింతునా శత్రుడై వేధింతునా పేరులేని దయ్యమునై వేధింతునా పెనిమిటినై వేధింతునా
2283 పుచ్చినవంకాయలు బాపనయ్యకు
2284 పెక్కుకేగుల్లో ఒకజిల్లేడు బ్రతుకునా
2285 పునర్వసు పుష్యమికార్తెలు వర్షిస్తే పూరేడుపిట్ట అడుగైనాతడియదు
2286 పునుగు చట్టం పిండినట్లు
2287 పుబ్బ ఉచ్చిచ్చి కురిసినా గుబ్బచ్చి చెట్టుక్రింద నానదు
2288 పుబ్బ కెరలితే భూతం కెరలినట్లు
2289 పుబ్బ రేగిగినా బూతురేగినా నిలువదు
2290 పుబ్బలో చల్లేదానికంటె దిబ్బలో చల్లేది మేలు
2291 పుబ్బలో పుట్టెడు చల్లేకంటె మఖలో మానెడు చల్లితే మేలు
2292 పుబ్బలో పుట్టెడు చల్లేకంటె ఆశ్లేషలో అడ్డెడుచల్లేదిమేలు
2293 పుబ్బలో పుట్టి మఖలో మాడిపోయింది
2294 పురిట్లోనే సందు కొట్టింది
2295 పుర్రు కాయుతూవుంటే పోతరాజు శివమాడినట్లు
2296 పురుగు గిరుగుంతిని పుట్టలో నుండక యూరివార్తలన్నియుడుము కేల
2297 పురుష సింహుడైతే పురుషుణ్ణే పెండ్లాడవలెగాని స్త్రీని పెండ్లాడడమెందుకు
2298 పుంగండిూదికి తెడ్డెడుపప్పు

2299 పులికడుపున చలిచీమలు పుట్టునా
2300 పులికాకలైతే గడ్డితింటుందా
2301 పులినాకి విడిచినట్లు
2302 పులినిచూచి నక్క వాతపెట్టుకున్నట్లు
2303 పులిపక్కను జోరిగవున్నట్లు
2304 పులిపిల్ల పులిపిల్లే మేకపిల్ల మేకపిల్లే
2305 పులిగాడికి గిలిగాడు
2306 పులిమీసాలువట్టుకు వుయ్యాలలూగినట్లు
2307 పువ్వువిప్పగానే పరిమళం
2308 పుష్యమాసమునందు పువ్వులుగుచ్చ పొద్దుండదు
2309 పుష్యమాసానికి పూసంతవేసంగి

## పూ

2310 పూజకొద్దీ పురుషుడు పుణ్యంకొద్దీ పుత్రుడు
2311 పూటకూళ్ళకు వచ్చినవాడికి పుట్లధర యెందుకు
2312 పూటకూళ్ళమ్మ పుణ్యమెరుగదు
2313 పూచినతంగేడు వేసినా కాచినవెంపలి వేసినా నేను పండుదును
2314 పూచినపూవెల్లా కాయఐతే భూమిపట్ట చోటుండదు
2315 పూతకుముందే పురుగుపట్టినది
2316 పూరా మణిగిన వానికి చలేమి, గాలేమి
2317 పూల చేరె త్రినట్లు
2318 పూలమ్మిన చోట పుడక లమ్మినట్లు

2319 పూస గూర్చినట్లు
2320 పూస పోగూ వుంటే బుజమెక్కవలెనా

## పె

2321 పెంట మీద పంట, మంట మీద వంట
2322 పెండ్లికి పోదాం అంటే వెళ్లిపోదాం అన్నట్లు
2323 పెండ్లినాటి సౌఖ్యం లంఖణాలనాడు తలచుకొన్నట్లు
2324 పెండ్లి మర్నాడు పెండ్లికొడుకు ముఖాన పెద్దమ్మ వ్రేలాడుతుంది
2325 పెండ్లివారు వచ్చి పెరట్లో దిగినారా
2326 పెండ్లిసందట్లో తాళిబొట్టు కట్ట మరచినట్లు
2327 పెట్ట కూస్తే పుంజు కేరుతున్నది
2328 పెట్టగల బచ్చలిపాదు కొనగల బర్రె మేసిపోయినది
2329 పెట్టనమ్మ పెట్టనే పెట్టదు పెట్టేముండ కేమి వచ్చినది పెద్దరోగం
2330 పెట్టితే తింటాను గాని తిట్టితే పడను
2331 పెట్టితే పెండ్లి పెట్టకపోతే శ్రార్థము
2332 పెట్టినమ్మకు ప్రాణహాని చెప్పినమ్మకు జన్మహాని
2333 పెట్టినమ్మకు పుట్టిన దేసాక్షి, పెట్టనమ్మకు పుట్టని దేసాక్షి
2334 పెట్టినవారికి తెలుసు నిక్షేపం
2335 పెట్టినదంతేయు పైరగునా? కన్నదంతేయు కాన్పగునా
2336 పెట్టి పోతలు లేని వట్టి కూతలేల
2337 పెట్టిపొయ్యి నమ్మ కొట్టి పొమ్మన్నదట

2338 పెట్టు చుట్టము పోగుడు భాగ్యము

2339 పెట్టు పోతలు శాశ్వతములా

2340 పెద్ద బావగారు ఆడంగులతో సమము

2341 పెద్దల మాటలు పెరుగన్నముతో సమానము

2342 పెదిమకు మించిన పళ్లు, ప్రమిదకు మించిన వత్తి

2343 పెదిమ దాటితే పెన్నదాటుతుంది

2344 పెద్దకొడుకు పెండ్లి అసుర భోజనము

2345 పెద్ద తలలేకపోతే గొర్రెతల తెమ్ముకోమన్నారు

2346 పెద్దపులి తరుముకు వచ్చినా పాషాణం ముందుకుపోరాదు

2347 పెద్దపులి యెదుటైనా పడవచ్చును గాని నగరివారియెదుట పడరాదు

2348 పెద్దయింటి బొట్టె అయినా కావలె పెద్ద చెరువు నీరు అయినా కావలె

2349 పెద్దలకు పెట్టరా పేచీలతలపాగ

2350 పెద్దలతో వాదు పితరులతో పోరు

2351 పెద్దలవుసురు పెనుబామై కరచును

2352 పెన్నదాటితే పెరుమాళ్ల సేవ

2353 పెన్న రావడం వెన్న కరిగేలోపల

2354 పెన్నలోమాన్యం చెప్పినట్లు

2355 పెరగగా పెరగగా పెదబావగారు పండుకోతయినట్లు

2356 పెరటిచెట్టు మందుకురాదు

2357 పెరుగుట విరుగుటకొరకే

2358 పెరుగుపెత్తనం చెరచును

2359 పెరుగూవడ్లా కలిపినట్లు
2360 పెసరకుపైరుగాలి పసరమునకు నోటిగాలి ప్రమాద
కరములు

## పే

2361 పేరుచుట్టమూ పెట్టుచుట్టమూ
2362 పేడపప్పును దృష్టిమాత్రమూ
2363 పేడలోపాదిగిన వుల్లిగడ్డ
2364 పేదల బిగువు
2365 పేదబ్రతుకు గోధుమరొట్టె అద్దుకతిన ఆవునెయ్యి మూతి
కడుగ నేతిబొట్టు
2366 పేదవానికోపము పెదవికిచేటు
2367 పేనుకుక్కినా కుక్కుతాడు చెవికరచినా కరుస్తాడు
2368 పేనుకుపెత్తనంయిస్తే తలంతా తెగకొరికినది
2369 పేరంటానికివచ్చి పెండ్లికొడుకు వరుసయేమి అన్నట్లు
2370 పేరుగంగానమ్మ తాగబోతే నీళ్ళులేవు
2371 పేరుగొప్ప వూరుదిబ్బ
2372 పేరు పల్లకీమీద కాలు నేలమీద
2373 పేరు పెనిమిటిది అనుభవం మామగారిది
2374 పేరు పైన్నమేసింది వేళ్లు నేలమోసింది

## పై

2375 పైన పటారం లోపల లొటారం

2376 పైకము భాగవతపువారికి తిట్లు చాకలి మంగలివారికి

2377 పైనపా రేపక్షి క్రిందపారే చీమ

2378 పైపెట్టుగా వర్షించిన పైకు పగవానిముఖమూచూడరాదు

2379 పైరుగాలికి ప్రత్తిచెట్టు ఫలించును

2380 పైరుకుముదురు పసరమునకు లేత

2381 పైరుపెట్టక చెడిపోవడముకంటె పైరుపెట్టి చెడిపోవడం మేలు

## పొ

2382 పొంగేదంతా పొయ్యిపాలు

2383 పొక్కుటిరాళ్ళకు పోట్లాడినట్లు

2384 పొట్లకంకులు తిన్నవారికి ప్రాచబియ్యం లేవు

2385 పొట్టకు పుట్టెడుతిని అట్లకు ఆదివారం

2386 పొట్టపైరుకు పుట్టెడు నీరు

2387 పొట్టిగట్టి పొడుగులొట్టి

2388 పొట్టి పోతరాజు కొలువు

2389 పొట్టివాడికి పుట్టెడు బుద్ధులు

2390 పొట్టివాని నెత్తి పొడుగువాడు కొట్టె పొడుగువాని నెత్తి దేముడు కొట్టె

2391 పొత్తులమగడు పుచ్చిచచ్చెను

2392 పొదుగుచింపిన పసరం పోతును యీనుతుంది

2393 పొదుగుకోసి పాలు త్రాగినట్లు

2394 పొయ్యిఅరిస్తే బంధువులు కుక్కఅరిస్తే కరువులు

2395 పొయ్యిలో పిల్లి లేవలేదు

2396 పొయ్యివూదమంటే కుండలు బ్రద్దలు కొట్టినాఁడు

2397 పొరుగింటచూడరా నాపెద్దచెయ్యి

2398 పొరుగింటి కలహము విన వేడుక

2399 పొరుగింటి పుల్లకూర రుచి

2400 పొరుగు పచ్చగావుంటే పొయ్యిలోనీళ్లు పోసుకున్నట్లు

2401 పొరుగూరి చాకిరం పొరుగూరి వ్యవసాయం తనను తినేవే గాని తాను తినేవిగావు

2402 పొల్లుదంచి బియ్యము చేసినట్లు

2403 ప్రొద్దుటిది పొట్టకు మాపటిది బట్టకు

2404 పొమ్మనలేక పొగపెట్టినట్లు

2405 పొయ్యి వూదినమ్మకు బుక్కెడైనా దక్కదా

2406 పొర్లించి పొర్లించి కొట్టుతూవుండగా మీసాలకు మన్నుతగుల లేదన్నట్లు

## పో

2407 పోకలకుండ చట్రాతిమీద పగులగొట్టినట్లు

2408 పోడుబాము సామెత

2409 పోగాపోగా పైగుడ్డ బరువవుతుంది

2410 పోతేపల్లివారికి వస్తే సంభావన

2411 పోయిన కంటికి మందువేస్తె వున్నకన్ను వూడ్చుకొని పోయింది

2412 పోయిందివర వుండేదికత్తి

2413 పోరానిచుట్టంవచ్చాడు బొడ్డువంచుకోయరా తమలపాకులు

2414 పోరానిచోట్లకుపోతే రారానిమాటలు వస్తవి

2415 పోరినపొరుగు రాసినకుండలూ మనవు

2416 పోరునష్టి పొత్తు లాభము

2417 పోరులేనిగంజి పోసినంతేచాలు

2418 పోలీపోలీ నీబోగం యెన్నాళ్ళంటే మాఅత్త మాలవాడకుండివచ్చేవరకు అన్నదట

2419 పోలిగాడిచెయ్యి బొక్కెనుపడ్డది

2420 పోల్నాటిలో పోకకుపుట్టెడు దొరికితే ఆపోకాదొరకక పోర్లిపోర్లి వడ్చిందట

## ప్ర

2421 ప్రతిష్ఠకు పెద్దినాయుడుచస్తే యీడవలేక యింటినాయుడు చచ్చినట్లు

2422 ప్రయాణంఅబద్ధం ప్రసాదం నిబద్ధి

2423 ప్రమూతివైరాగ్యం పురాణవైరాగ్యం శ్మశానవైరాగ్యం

## ప్రా

2424 ప్రాణాంతీపా జెల్లంతీపా

2425 ప్రాణంపోయినా మానండక్కించుకోవలెను

2426 ప్రాతపడ్డబావినీరు నేకలపాడి రోత

2427 ప్రాణంవుండేవరకు భయంలేదు

2428 ప్రాతస్సంధ్యావందన అర్ధహృదయపాఠ అర్ధపుస్తకపాఠ మధ్యాహ్నసంధ్యావందన నమ్మకు తెలియదు నమ్మఆచారి తెలియదు సాయంసంధ్యావందన యధోచితం

## ప్రీ

2429 ప్రీతితోపెట్టింది పిడికెడేచాలు

2430 ప్రీతిలేనకూడు పిండాకూడు

2431 వండించి పదిమందికిపెట్టవచ్చు మడిదున్నక బ్రతుకవచ్చు

2432 పెద్దలమాటలు పెరుగుచద్దులు

2433 పొలములో పొలము స్థలములో స్థలము

2434 పైపడ్డమాట మడిపడ్డనీళ్లా పోతవా

2435 వడమటకొరదువేస్తే పాడుగుంటలన్నీ నిండును

2436 పైకంలేనివాడు పరస్త్రీవర్జితుడు

## బ

2437 బంగారపు కత్తి

2438 బంగారపు పిచ్చుక

2439 బంగారపుపోల్లు వున్నదిగాని మనిషిపోల్లులేదు

2440 బంగారు ముచ్చెలైనా కాళ్ళనే తొడగవలెను
2441 బంగుతిన్న కోతివలె తిరుగుతాఁడు
2442 బండి దొంగిలికము
2443 బండియెద్దు అమ్మినవాని(బతుకు బంది
2444 బంధువుండవు సరేగాని పైరులో చెయ్యి పెట్టవద్దు
2445 బక్కవానికి బలసినవాఁడు బావ బలసినవానికి బక్క-
వాఁడు బావ
2446 బగబగ మనువాని పంచను వుండవచ్చునుగాని ముచ్చు
వాని పంచను వుండరాదు
2447 బట్టతలకు పేలుపట్టినట్లు
2448 బట్టతలకు మోకాళ్ళకు ముడివేసినట్లే వున్నది
2449 బట్టప్పు పొట్టప్పు నిలవదు
2450 బడాయిబచ్చె కూఁడులేక చచ్చె
2451 బడాయికి బావగారుచస్తే యీడవలేక యింటిల్లిపాతి
చచ్చిరి
2452 బడాయి బారెడు పొగచుట్ట మూరెడు
2453 బడాయికి బావగారారాఅంటే యేమే గుడ్డికంటి మరదలా
అన్నట్టు
2454 బడిలేనిచదువు వెంబడిలేని సేద్యము కూడదు
2455 బడేసాయిబు జోశ్యులూ తొలియేకాదశెన్నడు
2456 బడేసాయిబు గడ్డము బారెడైతేనేం మూరెడైతేనేమి
2457 బయటతన్ని యింట్లో కాళ్లుపట్టుకున్నట్లు
2458 బరిగపంట కడుపుమంట

2459 బ్ర్రెకొమ్ముఅంటే యిర్రికొమ్ము అంటాడు
2460 బఱ్ఱెచస్తే పాడిబయట పడుతుంది
2361 బఱ్ఱె దూడవద్దా పాతప్పాల వానివద్ద వుండరాదు
2462 బఱ్ఱెపాడెన్నాళ్లు భాగ్యమెన్నాళ్ళు
2463 బఱ్ఱెపెంటతింటే పాలుచెడుతున్నవా
2464 బలవంతాన పిల్లనిస్తానంటే కులమేమి గోత్రమేమి అని అడిగినట్లు
2465 బలవంత మాఘస్నాన.
2466 బలవంతుని సొమ్ముగాని బాపడిసొమ్ముగాదు
2467 బలిజె పుట్టుక పుట్టవలె బతాయి బుడ్డి కొట్టవలె
2468 బలుస పండితే వడ్లు పండును
2469 బలుస పండితే గొలుసులవలె నుండును

## బా

2470 బాపడికి వప్పాశ అత్తకు అల్లుడాశ
2471 బాపనవాఁడి కొలువు తెల్లగుఱ్ఱపుకొలువూ కూడదు
2472 బాపనవావి బడింతిప్పివావి
2473 బాపనసేద్యం బడుగులనష్టం కాపులచదువు కాసులనష్టం
2474 బాపనసేద్యం బాలవైధవ్యం ఒకటి
2475 బాపనసేద్యం భృత్యము చేటు
2476 బావలు తప్పినా వేవలు తప్పము
2477 బాపళ్ళ వ్యవసాయం కాపుల సమారాధనా
2478 బార కాడివలె పడ్డావు నీవెవరు రామా యింటి దేవుడికి మ్రొక్కను

2479 బాలనాయకం బహునాయకం స్త్రీ నాయకం

2480 బాలలేని యింట్లో వృద్ధు డంబాడెనట

2481 బావమరది బ్రతక గోరును దాయాది చావగోరును

2482 బావా నీభార్య ముండమోసిందోయి అంటె మొఱ్ఱోఅని యేడ్చెనట

2483 బావి తవ్వబోగా భూతము బయలు దేరెనట

2484 బావి లోతు చూడవచ్చును గాని మనసులోతు చూడ రాదు

2485 బాస తప్పినవాఁడు బడిందిరిగినవాఁడు ఒక్కటే

## బి

2486 బిచ్చపుకూటికి పేదరిక మా

2487 బిచ్చపుకూటికి శనైశ్వర మడ్డం వడ్డట్టు

2488 బిచ్చపువాణ్ణి చూస్తే బీదవానికి కోపము

2489 బిచ్చము వేయకున్నమానె కుక్కనువిడువకు మన్నట్లు

2490 బిచ్చానికిపోయినా బిగువుతప్పలేదు దుప్పటిపోయినా వల్లెవాటుతప్పలేదు

2491 బిడ్డనువేసి లోతుచూచినట్లు

2492 బిడ్డయెదిగితే కుండయెదుగుతుంది

2493 బిడ్డలేనిముద్దు వానలేనివరద

## బీ

2494 బీడులకు కురిసినవర్షం అడివిని కాచినవెన్నెల

2495 బీదవాఁడు బిచ్చపువానికి లోకువ

## బు

2496 బుట్టలో పామువలె మణిగినాఁడు

2497 బురదగుంటలో పందిసామెత

2498 బురదబుక్కడము వంటి వాఁడు

2499 బుర్రకు ఒక గుణము జిహ్వకు ఒక రుచి

2500 బుట్టమీద గొట్ట భుజగంబు చచ్చునా

2501 బులుపు తీరిన గాని వలపుతీరదు

2502 బురదలోపడ్డ పేడపురుగువలె

## బూ

2503 బూడిదలో నెయ్యి పోసినట్లు

2504 బూడిదలో చేసిన హోమము

2505 బూడిదలో పోసిన పన్నీరు

2506 బూరుగ పండుకు చిలుక కాచియున్నట్లు

## బె

2507 బెదిరించి బెదిరించి బెల్లపుకుండకు తూటు పొడిచినదట

2508 బెల్లపు పిళ్ళారికి ముడ్డిగిల్లి నైవేద్యము

2509 బెల్లం పారేసి ఆకు నాకినట్లు

2510 బెల్లంవుంటే యీగలు ముసురుతవి

2511 బుడ్డను నమ్మి మోటపడ్డట్టు

## బొ

2512 బొంకరా బొంకరా పోలిగా అంటే టంగుటూరు మిరియాలు తాటికాయలంత అన్నాడట

2513 బొంత కట్టుకున్నవాడు కప్పుకోలేడా

2514 బొగ్గులలో రామచిలుక

2515 బొక్క గారుకంగ భోగము లెక్కచెప్పంగ దుఃఖము

2516 బొచ్చు కాల్చితే బొగ్గులగునా

2517 బొజ్జను నమ్మి వేట పట్టు

2518 బొటనవేలు సున్నమైతే బొర్లపడుతాడు

2519 బొట్టు కట్టిశేగాని ముండ మొయ్యదు

## బో

2520 బోగం వలపు బొగ్గు తెలుపు లేదు

2521 బోడితలకు బొడ్డుమల్లెలు ముడిచినట్లు

2522 బోడితలకు మోకాటికి ముడి పెట్టినట్లు

2523 బోడినెత్తిన టెంకాయ కొట్టినట్లు

2524 బోడెద్దుకు పోటు నేర్పటం

2525 బోసినోటికి చకుకు ముక్క అందించినట్లు

2526 బోసినోటి వానికి పేలపిండి మీద ప్రీతి

# బ్ర

2527 బ్రతకని బిడ్డ బారెడు

2528 బ్రతకలేనివాఁడు భావిలోపడితే, తియ్యబోయినవాఁడు కయ్యలో పడ్డాడట.

2529 బ్రతుకెన్నాళ్లు? భాగ్యమెన్నాళ్ళు?

2530 బ్రతికి వుండగా పాలులేవుగాని చచ్చిన తరువాత గంగి గోవును దానం చేస్తానన్నాడట

2531 బ్రతికేబిడ్డ అయితే పాసినవాన యెందుకు వస్తుంది

2532 బ్రహ్మకూ పుట్టుతుంది రిమ్మ తెగులు

2533 బ్రహ్మచారి శతమర్కటం

2534 బ్రహ్మతలిస్తె ఆయుస్సుకు తక్కువా మొగుడు తలిస్తే దెబ్బలకు తక్కువా

2535 బ్రహ్మవ్రాత తిరుగునా

2536 బ్రహ్మాస్త్రానికి తిరుగులేదు

2537 బ్రాహ్మడిచెయ్యి యేనుగుతొండమూ వూరుకోండవు

2538 బ్రాహ్మడిమీద సంధ్యా కోమటిమీద అప్పు నిలవదు

2539 బ్రాహ్మణుఁడు ఒంటివూటవడ్డా వసరం ఒంటిపూట వడ్డా మానేడు

2540 బ్రాహ్మల్లో చిన్న జెస్తల్లో పెద్ద

2541 బ్రాహ్మల్లో నల్లవాణ్ణి బెస్తల్లో యెర్రవాణ్ణి నమ్మరాదు

2542 బాధకో కాలం భాగ్యానికో కాలం

2543 బలుపుతీరితే గాని వలపుతీరదు

2544 బంకారు పళ్లెరమునకైన గోడచేర్పు ఉండవలెను
2545 బిందేడుపచ్చి గోడలు కొత్తా లేదు
2546 బిడ్డచక్కిలమువలె యెండిపోయినాడంటే చక్కిలాలు యిమ్మని యేడ్చినాడట
2547 బూడిదగుంటలో కుక్కసామెత
2548 బహునాయకం బాలనాయకం స్త్రీనాయకం
2549 బాపనవావి బండవావి
2550 బ్రహ్మవ్రాసిన వ్రాలుకు యేడవనా రాగల సంకటికి యేడవనా

## భ

2551 భక్తి లేనిపూజ పత్రిచేటు
2552 భయ మెంతో అంతకోట కట్టవలెను
2553 భరణి కార్తెలో వేసిన నువ్వుచేను కాయకు చిప్పెడు పండును
2554 భరతుండి పట్నం రాముండి రాజ్యం
2555 భల్లూకపు పట్టు
2556 భరణి ఎండకు బండలు పగులును
2557 భక్తురాలు లేనిది బావాజీ ఉండదు

## భా

2558 భాగ్యంవుంటే బంగారం తింటారా
2559 భారము లేని బావచస్తే దూలముపడ్డా దుఃఖము లేదు
2560 భారీముద్ర భారీముద్రే కరుకు కరుకే

2561 భార్య చేతి పంచభక్ష్య పరమాన్నములు కన్న తల్లి చేతి తవిటిరొట్టె నయం

## భి

2562 భిక్షుగాని గుడిసె మాయక్క చూసి మురిసె
2563 భిక్షాధికారైనా కావలె భిక్షాధికారైనా కావలె

## భూ

2564 భూమికి రాజు న్యాయ్యం తప్పితే గ్రామస్తులేమి చేస్తారు
2565 భూమికి వానమేలా అంటే మేలే అన్నట్లు

## భో

2566 భోజనం చేసిన వారికి అన్నంపెట్ట వేడుక బోడితలవానికి తలంట వేడుక
2567 భోజనానికి మాబావుండు, నేను లెక్కచెప్ప నేనొక్కడనే యున్నాడట
2568 భోజనానికి ముందు స్నానానికి వెనుక
2569 భోజునివంటి రాజు గలిగితే కాళిదాసువంటి కవి అప్పుడే వుంటాడు

## మ

2570 మంగలివాడి గుంటపెల్లగిస్తే బొచ్చుబైటపడుతుంది
2571 మంగలినిజూచి యెద్దుకుంటుతుంది
2572 మంగలి పాత చాకలి కొత్త

2573 మంచికాలానికి మామిళ్లు చెడ్డకాలానికి చింతలు
2574 మంచికిపోగా చెడ్డ యెదురైనట్లు
2575 మంచిజేసిన ముంగికి మరణం సంభవించినట్లు
2576 మంచిప్రాణానికి మండలంవరకు భయంలేదు
2577 మంచిమంచిఅంటే మదురెక్కి నాట్యమాడెనట
3578 మంచివానికి మాట్లాడనిదే మందు
2579 మంచివానికి మరణమేసాక్షి
2580 మంచివానికేవచ్చినా మరణాకాగితం
2581 మంచివానికి మాటేమందు
2582 మంచివారికొక మాట మంచిగొడ్డుకొక దెబ్బ
2583 మంత్రంచెప్ప మల్లిభొట్లూ తినడానికి యెల్లిభొట్లు
2584 మంత్రములేని సంధ్యకు మరిచెంబెడునీళ్లు
2585 మంత్రము లోపములేకున్నా తుపర్లకు లోటులేదు
2586 మంత్రసానిముందర మర్మముదాచినట్లు
2587 మంత్రాలకు మామిడికాయలు రాలునా
2588 మందినిముంచి మసీదుకట్టినట్లు
2589 మందియెక్కువైతే మజ్జిగపల్చన
2590 మందుకుపోయినవాఁడు మాసికమునకు వచ్చెను
2591 మందూలేదు గుండూలేదు తుపాకిబెట్టికాల్చు
2592 మక్కాకుపోయి కుక్కమలం తెచ్చినట్లు
2593 మఖకు మానికంతచెట్టయితే కార్తీకమునకు కడవంత గుమ్మడికాయ కాసును
2594 మఖాపంచకం సదాపంచకం

2595 మఖ పుబ్బలు వరపైతే మహాత్తరమైన కాటకం

2596 మఖలోపుట్టి పుబ్బలోపోయినాడు

2597 మఖపురిమితే మదురుమీద కర్రయినాపండును

2598 మక్షికి మక్షి

2699 మగడువల్లనమ్మను మారీవల్లదు

2600 మగవాని బ్రతుకు చిప్పనిండ మెతుకు ఆడదాని బ్రతుకు గంజిలో ఒక మెతుకు

2601 మగ్గానికి ఒకరాయి మరవకుండా పట్టండి

2602 మజ్జిగకువచ్చి ముంతదాచినట్లు

2603 మట్టిగుఱ్ఱాన్ని నమ్మి ఏట్లో దిగినట్లు

2604 మట్టితిన్న పాము

2605 మట్టియెద్దయినా మాయెద్దే గెలవాలి

2606 మట్టిగడ్డలో కప్పకూస్తే ఒకఝాముకు వర్షము

2607 మట్టుమీరిన మాటకు మాగులేదు

2608 మడికి గట్టు యింటికి గుట్టు మంచిది

2609 మడిదున్ని మహారాజైనవాడు చేనుదున్ని చెడినవాడు లేడు

2610 మడిని పడ్డనీరు పైబడ్డ దెబ్బ పోనేరదు

2611 మడిబీద రైతుబీద

2612 మడ్డిముండకు మొగలిపూలిస్తే మడిచి ముడ్డిలోపెట్టుకుందిట

2613 మఱులుచెక్కిన సంకెళ్ళు

2614 మణి మణితో కొయ్యవలెను

2615 మతిమీంద మన్ను పోతు నివ్వుకుపోయి వుప్పు తెత్తు
2616 మతిలేనిమాట శృతిలేనిపాట
2617 మతులెన్ని చెప్పినా మంకుబుద్ధి మానదు
2618 మతులెన్ని చెప్పినా మామపక్క వీడదు
2619 మదుంవారి మడిమైనా కావలె మాటకారి మగడైనా కావలె
2620 మదురుమీంద పిల్లి
2621 మధుకరం వానింటికి ఉపదానం వాండు పోయినట్లు
2622 మనబంగారం మంచిదైన కంసాలి యేమిచేయును
2623 మనమడు నేర్చుకున్నట్లు అవ్వకు దురదతీరినట్లు
2624 మన మెరుగని చెవులకు మద్దికాయలా
2625 మనసు మహామేరువ దాటుచున్నది కాలుగడప దాట లేదు
2626 మనసులేని మనువు
2627 మనస్సుకు మనస్సే సాక్షి
2628 మనసెరుగని కల ఒడలెరుగని శివం గలదా
2629 మనస్సెరుగని అబద్దమున్నదా
2630 మనిషి కాటుకు మందులేదు
2631 మనిషికి రాక మానినుకువస్తుందా
2632 మనిషికి వున్న పుష్టి పసరానికి తిన్నపుష్టి
2633 మనిషి పేదైనా మాటపేదకాదు
2634 మనిషిపోచికోలు కాదు
2635 మనువును నమ్మి బొంత బొర్ల తీసుకున్నట్లు

2636 మనువు చెడి ముండ బుద్ధిమంతురాలైనది

2637 మనుష్యులు పోయినా మాటలు నిలచును

2638 మన్ను పట్టితే బంగారం, బంగారంపట్టితే మన్ను

2639 మన్ను మగ్గితే మూలనికైనా పైరగును

2640 మన్ను వెళ్ళకుండా దున్నితే వెన్ను నెళ్ళకుండా పండును

2641 మనోవ్యాధికి మందులేదు

2642 మరచిపోయి చచ్చినా ప్రాణమా రమ్మంటే వచ్చునా

2643 మన్మథుడే పురుషుడైనా మాయలాడి తన వంకబుద్ధి మానదు

2644 మరిచిపోయి మాగుబొట్టులో మజ్జిగబొట్టు వేసింది

2645 మర్యాద రామన్న మాన తప్పినా వ్రేటుతప్పదు

2646 మలపసన్యాసికి మాసకమ్మకూ జత

2647 మలయాళములో చెవులు కుట్టుతారని మాలూావరం నుంచి చెవులు మానుకొని పోయినట్లు

2648 మలుగులు క్రుంగితే మావటికి యీనుతుంది

2649 మసిపూసి నేరేడుకాయ చేసినట్లు

2650 ,మసిముఖంవాడు చమురు కాళ్ళవాడు పోగయినట్లు

2651 మహా మహావాళ్ళు మనుళ్ళక్రింద వుంటే గోడచాటు వారికి శరణము

2652 మహాలక్ష్మి పరదేశం పోయినట్లు

## మా

2653 మాంసం తింటామని ఎముకలు దండ వేసు కుంటారా
2654 మాంసం మాంసమును పెంచును
2655 మాటకు మాట తెగులు నీటికి నాచు తెగులు
2656 మాటకు మాట శృంగారం పేటకు కోట శృంగారం
2657 మాటఘనం మానికపిచ్చ
2658 మాట తప్పినవాడు మాలవాఁడు
2659 మాటలకు పేదరికం లేదు
2660 మాటలకు పనులకు చాలా దూరం
2661 మాటలకు మల్లి, పనికి ఎల్లి
2662 మాటలు కోటలు దాటుతవి, కాలుగడపదాటదు
2663 మాటలు తేటలు మాయింట, మాపటి భోజనం మీ యింట
2664 మాగిలి దున్నితే మాఁకైనా పండును
2665 మాటలు నేర్చిన కుక్కను వేటకు బంపితే వుజ్జో అంటే వుజ్జో అన్నదట
2666 మాటలు తల్లి పెట్టు మారు తల్లి
2667 మాట లెన్ని చెప్పినా మామగారి పొత్తు వదలనందిట
2668 మాఘ మాసపు వాన మొగుఁడు లేని చాన
2669 మాఘ మాసపు చలి మంటలో పడ్డా తీరదు
2670 మాఘమాసంలో మ్రాకులుసైతం వణకును
2671 మాదిగ మంచానకు తలవైపూ కాళ్ళవైపూ వొకటే
2672 మాదిగ మల్లి కంసాలి ఎల్లి

2673 మాదిగ వాఁడి భార్యైనా మండేకాలికి చెప్పులేదు

2674 మాధవభొట్లకు పడిశం యేటా రెండుసార్లు రావటం, వచ్చినప్పుడల్లా 6 మాసాలు వుండటం

2675 మానంపోయిన వెనుక ప్రాణమెందుకు

2676 మానని రోగానికి మందు వద్దు ఈనిన కుక్క వున్నది మాయింట

2677 మానిపోయిన పుండు మళ్లీ రేపినట్లు

2678 మానును చూచేవా మానును పట్టిన భూతాన్ని చూచేవా

2679 మాను పండ్లు మాను క్రిందనే రాలుతవి

2680 మానుపిల్లి అయినా మట్టి పిల్లి అయినా ఎలుకను పట్టేదే పిల్లి

2681 మ్రాను పేరు చెప్పి పండ్లమ్ముకోవచ్చు

2682 మానెడు పిండవచ్చును గాని చిట్టె డెక్కించరాదు

2683 మా పిల్లవానికి ముప్పదిరెండు గుణములున్నవి గాని రెండు తక్కువ

2684 మామతో కూడా మంచం అల్లి, తాతతో దడికట్ట వచ్చిందట

2685 మామిడి మెగ్గితే సజ్జలు పండును

2686 మామిళ్లకు మంచు చెరువు

2687 మామిళ్లు కాస్తే మశూచికములు మెండు

2688 మాలకూటికి లోబడ్డా, పప్పుబద్ద దొరకదు

2689 మాలపల్లెలో మంగళాష్టకాలు

2690 మాలమాట నీళ్ళమాట

2691 మాలలకు మంచాలు బ్రాహ్మణులకు పీటలు

2692 మాలాయ గారికి కోలాయ గారు గురువు

2693 మాశిపెద్ద మాశివుండావు బుద్ధి గాడ్దే బుద్ధి వుండావు

2694 మారికి వారశూల

2695 మార్గశిరములో మ ట్టాడటానికి పొద్దువుండదు

2696 మార్గశిరములో మహత్తయిన చలి

2697 మాశిమీద మాశియెక్కి కూర్చుంటే మోసిమోసి చచ్చినానన్నాడట

2698 మాసెనభోమణి నక్కలు కూసెన్

2699 మాసొమ్ము మాకిచ్చుట మడిమాన్యము లిచ్చుట

## మిం

2700 మింగమెతుకు లేదు మీసాలకు సంపంగినూనె

2701 మింగ రాని కడి

2702 మింటికన్నా పొడుగు నగిరికన్నా ధాష్టీకం లేదు

2703 మిండలను మరగిన అమ్మ మీగడతిన్న అమ్మ వూరకుండదు

2704 మిండడి యీవియెంతో లంజమక్కువ అంతే

2705 మిగిలిన సున్నాన్ని నొగిలినరాజును వదలకూడదు

2706 మిడతంబొట్లు జోశ్యము

2707 మితముదప్పితే అమృతమైనా విషమే

2708 మిథునంలో మొక్క మీసకట్టున పుట్టినకొడుకు

2709 మిద్దెమీదపరుగు
2710 మిన్నువిరిగి మీదపడ్డట్టు

## మీ

2711 మీకుమాట మాకుమాట
2712 మీగాలిమీద మెతుకుపడితే మిట్టిమిట్టి పడ్డాడు
2713 మీ గాళ్లు వాచినమ్మా మీయింట్లోపెళ్ళి యెప్పుడంటే
మోకాళ్లువాచినమ్మా మొన్ననే అయిపోయినదందిట
2714 మీగురువులు మాశిష్యులవద్దనే నేర్చుకున్నారు
2715 మీ గొడ్డుకింత తవుడంటే మీఅబ్బాయికిన్ని పాలు
2716 మీదాకులు రాలంగ క్రిందాకులునవ్వినట్లు
2717 మీయింటికివస్తాను నాకేమిపెడతావు మాయింటికి
వస్తావు నాకేమి తెస్తావు
2718 మీసాలుతట్టిపోసి వాసాలుతట్ట పోసికొనుము
2719 మీరుకొలుచునట్లు మీకుకొలువబడును

## ము

2720 ముంజేతి కంకణాలకు అద్దముకావలెనా
2721 ముంజెయిఆడిన మోచేయిఆడును
2722 ముండకొడుకు కేకొడుకు రాజుకొడుకు కేకొడుకు
2723 ముండ పెంచినబిడ్డ ముకుతాడులేని యెద్దు
2724 ముండ ముప్పావుకు చెడ్డాడు నరకుడు పావుకు చెడ్డాడు
2725 ముండ మొయ్యవచ్చునుగాని నింద మొయ్యరాదు

2726 ముండా కాదు ముత్తైదువా కాదు

2727 ముండ్లమీదపడ్డ గుడ్డ మెల్లగా తీసుకోవలెను

2728 ముంతెడు నీళ్లకే జడిస్తే బానెడు నీళ్లెవరు పోసుకుంటారు

2729 ముంతెడుపాలకు ముత్యమంత చేమిరి (తోడు)

2730 ముందటివానికి ముంతంబలి వెనుకటివానికి తెడ్డంబలి

2731 ముందరపల్లం వెనుకమిర్రు

2732 ముందరికాళ్ళకు బందాలువేసి ముండలతాళ్లు తెంపేవాడు

2733 ముందరున్నది ముసళ్ళపండుగ

2734 ముందునుయ్యి వెనుకగొయ్యి

2735 ముందుజూస్తే అయ్యవారిగుఱ్ఱం వెనుకచూస్తే సాయిబు గుఱ్ఱం

2736 ముందుపొయ్యే ముతరాచవాణ్ణి వెనుకవచ్చే బోయవాణ్ణి పక్కవచ్చే పటాతివాణ్ణి నమ్మరాదు

2737 ముందు నీకంటిలోని దూలము తొలగించుకొని తరువాత నీపొరుగువాని కంటిలో నలుసును తీయుము

2738 ముందువచ్చినందుకు మున్నూరు వరహాలు దండుగ మళ్ళీ మేలవచ్చినావే మాయదారితొత్తా

2739 ముందువచ్చిన చెవులకన్న వెనుక వచ్చిన కొమ్ములు వాడి

2740 ముందువచ్చినది ముత్తైదువ వెనుకవచ్చినది వెధవ

2741 ముక్కిడికితోడు పడిశెము

2742 ముక్కుజొచ్చి కంట్లో ప్రవేశించేవాఁడు

2743 ముక్కుకోసినా ముందు మొగుడే మేలు

2744 ముక్కుపట్టని ముత్యము

2745 ముక్కుపట్టుకుంటే ప్రాణముపోదా

2746 ముక్కులో యేవేలు పెట్టినా వాటే

2747 ముక్కులో వెంట్రుకలు కొప్పులోకొచ్చి మూగవాఁడు అమ్మా అన్నాడు చూదాము

2748 ముక్కువుండేవరకు పడిశెంవుంటుంది

2749 ముఖం చూస్తే కనపడదా మీగాళ్ళవాపు

2750 ముఖం తేట ముడ్డికితీట

2751 ముఖం బాగాలేక అద్దము పగులగొట్టినట్లు

2752 ముఖం మాడుపుదీపం యింటికి కొరగాదు, రంకుబోతు పెండ్లాం మొగుడికి కొరగాదు ఏడ్పుగొట్టు బిడ్డ చంకకు కొరగాదు

2753 ముగ్గురిని కూర్చెను ముండ దయ్యము

2754 ముగ్గురి మధ్య ముంత దాగింది

2755 ముడి మూరెడు సాగదు

2756 ముడ్డిక్రిందికి నీళ్ళువస్తే లేవక మానరు

2757 ముడ్డిమీదకొట్టితే మూతిపండ్లు రాలినట్లు

2758 ముడ్డి మొఖంలేనిబిడ్డ తుది మొదలు లేని పాట

2759 ముదికొమ్మ వంగదు

2760 ముదిమ్రాను చేవ

2761 ముదిమి తప్పితే మూడు వర్ణాలు

2762 ముది ముప్పున అంగిట ముల్లు
2763 ముదిరి చచ్చినా యెండి విరిచినా వగపులేదు
2764 ముదురున వేసినపైరు ముదిమినపుట్టినకొడుకు
2765 ముద్దుచేసి కుక్క మూతికరచెను
2766 ముద్దున పేరుచెడె మురిపాన నడుపుచెడె
2767 ముద్దుముఖము గరుడసేవ
2768 ముద్దులుగులకరా ముదిపెండ్లికొడకా అంటే పెండ్లి కొచ్చిన పేరంటాండ్రందరు నాపెద్దపెండ్లాలే అన్నాడట
2769 మున్నూటికులానకు ముప్పూలేదు మొండికాలికి చెప్పూలేదు
2770 మున్నూరుసిఖలైనా కూడవచ్చునుగాని మూడుకొప్పులు కూడరాదు
2771 ముప్పదియేండ్ల ఆడుది మూడేండ్లమగవాడు ఒకటి
3772 ముప్పదియేండ్లు కష్టమనుభవించినవాడు లేడు
2773 ముప్పైమూడుకోట్ల దేవతలు ముక్కుపట్టించగలరుగాని నారాయణా అని అనిపించగలరా
2774 మురదన్న సందేహం నిస్సందేహం
2775 మురిపెము తిరిపెముచేటు ముసలిమగడు ప్రాణమునకు చేటు
2776 మురిపెమునకు మూడునల్లపూసలు కొలికకు ఒక తిరుగట్టాయి
2777 ములకకాయకు తగినముల్లెప్పుడున్నదో కాకరకాయకు తగినగరుకు లప్పుడేవున్నవి

2778 ముల్లాలు తిండిలేక మొత్తుకుంటుంటే పీర్లకు పంచదార
2779 ముల్లువచ్చి కొ్రడచి నట్లు
2780 ముల్లుముంట తీస్తే పోయేదానికి దబ్బనాన తీసినట్లు
2781 ముష్టికి మూడు సంచులా ?
2782 ముసలమ్మా బుజ్జు వణికిస్తావేమంటే వూరకుండి నేనేమి
చేస్తా నన్నదట
2783 ముసలమ్మ సుద్దులు
2784 ముసలి దానికి ముండముద్దు
2785 ముసుకులో గుద్దులాట

## మూ

2786 మూగవాని ముందర ముక్కు గోకు కున్నట్లు
2787 మూటికీ ముడి వేస్తే యేమీలేదు
2788 మూడు జన్మలసంగతి చెప్పగలను, పూర్వజన్మమునందు
యిచ్చి పెట్టుకోలేను గనుక యీజన్మమునందు దేవుఁడు
నాకు యివ్వలేదు, ఈ జన్మకు వొకరికి యివ్వలేనుగనుక
ముందు జన్మకు నాకు యేమియులేదు
2789 మూడు దినాల ముత్తైదువ తనాసికి ఆరు జోళ్లు లక్కా
కులు
2790 మూడు నెలలు సాము చేసి మూలనున్న ముసిలిదాన్ని
పొడిచినాఁడు
2791 మూడు భాగాలు సిద్ధమైనవి, దివ్వెకట్ట ముడికి వచ్చివది
దారవారు సువారాసికి రావచ్చు

2792 మూడు మూరా వొకచుట్టే ముప్పైమూరా వొకచుట్టే
2793 మూడు రోజులుంటే మురికి చుట్టం
2794 మూడేండ్ల నాటి గుణము నూరేండ్ల వరకు
2795 మూర్తి కొంచెమైనా కీర్తి విస్తారం
2796 మూరెడు పోనేల బారెడు కుంగనేల
2797 మూరెడింట్లో బారెడు కఱ్ర
2798 మూల కార్తెకు వరి మూలకు చేరుతుంది
2799 మూల కురిస్తే ముంగారు పాడు
2800 మూల పున్నమ ముందర మాదిగైనా చల్లడు
2801 మూలము అంటే నిర్మూలమంటాడు
2802 మూలలో చల్లిన ఉలవలు మూడుకాయలు ఆరుపువ్వులుగ పండును
2803 మూలవర్షం ముంచును జ్యేష్ఠవర్షం తేల్చును
2804 మూలవిగ్రహాలు ముష్టియెత్తుకుంటుంటే ఉత్సవవిగ్రహాలకు ధధ్యోజనాలు
2805 మూలవున్నదాన్ని ముంగిట్లోకి తెచ్చినట్లు
2806 మూలిగే నక్కమీద తాటికాయ పడ్డట్టు
2807 మూలుగు ముందటివలెనే తిండి యెప్పటివలెనే
2808 మూసిపెట్టితే పాసిపోయింది

## మృ

2809 మృగశిరకు ముంగిళ్లు చల్లబడును
2810 మృగశిరకురస్తే ముసలియెద్దు రంకెవేయును
2811 మృగశిరలో పైరు మీసకట్టున పుట్టిన కొడుకు
2812 మెచ్చి మేకతోలూ కోరి గొర్రెతోలు కప్పుతారు

## మె

2813 మెట్టను మాత పల్లాన భార్య
2814 మెట్టనువున్నా యేనుగే పల్లానవున్నా యేనుగే
2815 మెతుకులు చల్లితే కాకులుతక్కువా
2816 మెడతడవడము పూసలకొరకే
2817 మెత్తనాళ్ళుపోయి చెత్తనాళ్లు వచ్చినవి
2818 మెడకుపడినపాము కరవకమానదు
2819 మెత్తనివానిని చూస్తే మొత్తబుద్ధి
2820 మెరుగు వెయ్యకగాని మృదువు కాదన్నం

## మే

2821 మేక మెడచన్ను
2822 మేకలుతప్పితే తుమ్మలు మాటలతప్పితే యాదులు
2823 మేకవన్నె పులి
2824 మేకుబీకిన కోతి
2825 మేడికాయపై మిసిమి

2826 మేత కరణము

2827 మేలుమేలంటే మెడవిరగబడ్డట్టు

## మొ

2828 మొండికి తగ్గ మిండడు

2829 మొండికి సిగ్గూ లేదు మొరడుకు గాలీ లేదు

2830 మొండికి బండకీ నూరేండ్లాయుస్సు

2831 మొండికెక్కినదాన్ని మొగుడేమిచేయును రచ్చకెక్కిన దాన్ని రాజేమిచేయును

2832 మొండిచేతితోటి మొత్తుకున్నట్లు

2833 మొండి ముక్కున ముక్కెర వున్నట్లు

2834 మొండివాడు రాజు కన్నా బలవంతుడు

2835 మొక్కబోయిన దేవర ఎదురుగా వచ్చినట్లు

2836 మొక్కబోయిన దేవళము విరిగి మీదపడ్డట్టు

2837 మొక్కుబడే లేదంటే ఒక్క దాసరికైనా పెట్టుమన్నట్లు

2838 మొక్కేవారికి వెరవనా మొట్టేవారికి వెరవనా

2839 మొగము వాడ్పులది మగనికి చేటు యీడ్పు కాళ్ళది యింటికి చేటు

2840 మొగుడి తలమీద మిరియాలు నూరినట్లు

2841 మొగుడు కొట్టినందుకు కాదు గాని తోడికోడలు వెక్కిరించి నందుకు విచారం

2842 మొగుడు కొట్టితే ముక్కు చీమిడే పోతుంది

2843 మొగుఁడు చచ్చి మొఱ్రో అంటుంటే మిండ మొగుఁడు వచ్చి బిడ్డలు పుట్టిస్తాలే అన్నాడట
2844 మొగుఁడు చచ్చిన వెనుక ముండకు బుద్ధివచ్చింది
2845 మొగుణ్ణి కొట్టి మొగసాల కెక్కింది
2846 మొత్తుకోళ్ళోయి ముత్తం శెట్టి
2847 మొగుడు లేని దానికి మంత్రసానెందుకు
2848 మొదట మానెడు దూడ చస్తే దుత్తెడు
2849 మొదట మోదుగ పూస్తే, కొససంపంగి పూసును
2850 మొదటికి మోసం, లాభానికి గుద్దులాట
2851 మొదలు దుర్భరం అందులో గర్భిణి
2852 మొదలు మన్ను కరువువస్తే గడ్డలు
2853 మొప్పలేనివాఁడే మొదటి సుజ్ఞాని
2854 మొప్పెకు మూరెడు నోరు
2855 మొయిలును నమ్మి చెరువు కట్ట తెగగొట్టినట్లు
2856 మొయిలు విడచిన యెండ, మొగుఁడు విడచినముండ, పట్టివిడచినమండ, ఎత్తి విడచిన కుండ తీక్షము
2857 మొరకునకు శివమెక్కిన మొక్కక తప్పదు
2858 మొరిగేకుక్క కరవదు
2859 మొఱ్రో వద్దనగా లింగం కట్టేరు గాని మొక్క చేతులు తేగలరా ?
2860 మొల మట్టు దుఃఖములో మోకాలు మట్టు సంతోషం
2861 మొసలిభావా కడింవేర్గాయిగాని కాలయినాయింతేకధా

# మో

2862 మోకాట్లో మెడనరంపట్టింది

2863 మోకాలు మణిగిందని ముక్కు ముంచుకుంటారా

2864 మోచేయాడితే మూంజేయాడుతుంది

2866 మోటుకు కోపం ముక్కుమీద

2866 మోటకు మొదటిచోటకంపు వన్నెగాఁడికి వళ్ళంతాకంపు

2867 మోటుగాలికి నెరవఁడు

2868 మోసేవానికి తెలుసు కావటిబరువు

2869 మోక్షానికిపోతే మొసలియెత్తుకపోయింది

2870 మోహం లేకపోతే మోదం లేదు

2871 మెత్తనివారిని మొత్తబుద్ధి

2872 మాటాడితే మల్లెలు కాటాడితే కందిరీగలు పోలుతుతవి

2873 ముప్పైఎత్తుల పేడమోసేపోలికి మూడుపుంజాల దండ బరువా

2874 ముల్లుతీసి కొర్రడచినట్లు

2875 మూడునాళ్ళ ముత్తైదువతనానికి ఆనుజోళ్ళ లక్క ఆకులు

2876 మొండిచేతివానికి నువ్వులు తిన నేర్పినట్లు

2877 మంచివానికి వకమాట మూర్ఖునికి వకచేట

2878 ముగ్గురాడవారుకూడితే పట్టపగలు చుక్కలుపొడుచును

## య

2879 యజ్ఞానికి యేమి యత్నమంటె కత్తులూ కఠార్లూ
2880 యదార్థానికేడు చుట్లెందుకు
2881 యుగాలనాటి యుధిష్ఠిరుఁడు
2882 యోగికి భోగికి రోగికి నిద్రలేదు

## ర

2883 రంకాడనేర్చినమ్మ బొంకాడనేరదా
2884 రంభ చెక్కిలిగొట్టి రాట్నందెచ్చినట్లు
2885 రత్నాలన్నీ ఒకచోట నత్తగుల్లలన్నీ ఒక్కచోట
2886 రత్నాలుతినే పక్షికి రత్నాలు, రాళ్లుతినేపక్షికి రాళ్లు
2887 రక్షించినవాణ్ణి భక్షించనా
2888 రత్నమురుప్పి గాజునుకోరినట్లు

## రా

2889 రాగంరానివాఁడు రోగంలేనివాఁడు లేడు
2890 రాగలశని రామేశ్వరంపోయినా తప్పదు
2891 రాగానకునేను అందానకు నాఅప్ప
2892 యాచనదుఃఖ హేతువు
2893 యధాయధలందరు వెల్లువనుపోఁగా ఫుల్లాకు నావనియేమి అన్నదట
2894 రాచపీనుగు తోడులేకుండా చావదు
2895 రాజాంకాయ పిచ్చికొండ యామున్నగార్కి సభాకంపం

2896 రాజా టెంకాయపుచ్చుకోండి మాఅన్నగారికిసభాకంపం

2897 రాజుకూతురైనా ఒకనికి ఆలే

2898 రాజీకా సౌదా

2899 రాజు చేసిన కార్యాలకు రాముఁడుచేసిన కార్యాలకు యెన్నిక లేదు

2900 రాజునకుకంటను పామునకుపంటను విషముండును

2901 రాజుననుసరించి ప్రజయుందురు

2902 రాజును జూచిన కంట మొగుణ్ణిచూస్తే మొట్ట బుద్ధి అయినది

2903 రాజుభార్య మేడయెక్కితే కుమ్మరివాని కోడలు గుడిసె యెక్కింది

2904 రాజు మెచ్చిందిమాట మొగుఁడు మెచ్చింది రంభ

2905 రాజు యింట్లో ధర్మమంతే

2906 రాజు రాకడ లేదు త్రోవనూకుడూ లేదు

2907 రాజులసొమ్ము రాళ్ళపాలు

2908 రాజు లేని వూళ్ళు పూజ లేనిగుళ్లు

2909 రాజ్యాలు చెడ్డా లక్షణాలు చెడలేదు

2910 రాటంవచ్చె బండితీయి దారిలో

2911 రాతనార తీసినట్లు

2912 రాతికుండకు యినుప తెడ్డు

2913 రాతివిగ్రహమునకు జక్కిలింత పెట్టినట్లు

2914 రాత్రిపడ్డ గోతులో పగలుకూడా పడనా

2915 రానివానిమీద రాయి

2916 రామరాజ్యం

2917 రామాయణమంటే యేమోఅనుకున్నాను గాని మనిషి బరువుందన్నాడట

2918 రామాయణమంతా విని రాముడికి సీతయేమి కావా లన్నట్లు

2919 రామునితోక

2920 రామాయణం రంకు, భారతం బంకు, భాగవతం బొంకు

2921 రామాయణంలో పిడకల వేట్లాట

2922 రామునివంటి రాజువుంటే హనుమంతునివంటి బంటు వుంటాడు

2923 రామేశ్వరంపోతే శనేశ్వరం యెదురుగుండా వచ్చినది

2924 రామో లక్ష్మణ మబ్రవీత్

2925 రాయడితలది చాకలి మొలది

2926 రాయిగుద్ద నేల చెయ్యినొవ్వనేల

2927 రాలరువ్వ తగినవానిని పూలరువ్వరు

2928 రాళ్ళచేనికి గుంటక తోలినట్లు

2929 రాళ్ళు దొర్లించినట్లు మాట్లాడుతాడు

2930 రాష్ట్రందాగినా రంకు దాగదు

## రూ

2931 రూక లేనివాడు పోకచేయడు

2932 రూపాయబిళ్ళ చంద్రబింబంలాగ చెయిజారినట్లు

## రె

2933 రెండావులపాడి తాగినదూడ

2934 రెండుకండ్లుండి నరకంలో ప్రవేశించేకంటె ఒక్కకన్నుండి
స్వర్గంలో ప్రవేసించేది మేలు

2935 రెండుకండ్లూ పోయెను నోటిలో మన్నుపడె నన్నట్లు

2936 రెండేండ్లయెండు మూడేండ్ల మురుగు

2937 రెడ్డివచ్చె మొదలాడుమన్నట్లు

## రే

2938 రేగిచెట్టుక్రింద చెవిటి, గ్రుడ్డివాసివత్తు

2939 రేగుచెట్టుక్రింద ముసలమ్మ

2940 రేపల్లెవాడ చందము

2941 రేపుఅనే రోజు ఉన్నదా

2942 రేల పూచినట్లు

2943 రేవులోని తాడి అడ్డుచేటు

## రొ

2944 రొట్టెకు రేవు లేదు

2945 రొట్టె తగువు కోతి తీర్చినది

2946 రొట్టెల వానికంటె తునకలవాఁడు ఘనుఁడు

2947 రొట్టె లేదు గాని నెయ్యివుంటే అద్దుకుతిందును

2948 రొట్టె విరిగి నేత బడ్డట్లు

## రో

2949 రోకటికి చిగురు పట్టినట్లు

2950 రోకలి మూఁడు మూఁడలు

2951 రోగము వొకటి మందు వొకటి

2952 రోగి పాలేకోరినాఁడు వైద్యుఁడూ పాలే కోరినాఁడు

2953 రోట్లో బుర్రపెట్టి రోకలి దెబ్బకు వెరచినట్లు

2954 రోలు కరు వెరుగదు

2955 రోలు వెళ్లి మద్దెలతో మొరపెట్టుకున్నట్లు

2956 రోషములేని బంటుకు మోసము లేదు

2957 రోషానకు రోలు మెడకు కట్టుకున్నట్లు

## రౌ

2958 రౌతు కొద్దీ గుఱ్ఱము

2959 రౌతు మెత్తనైతే గుఱ్ఱము మూఁడు కాళ్ళతో నడచును

2960 రేవతి వర్షం, సర్వ సస్యములకు రమణీయము

2961 రోహిణి యెండకు ఱోళ్ళు పగులును

2962 రైతుబీద అయితే పొలంబీద

2963 రెంటికిం చెడ్డ రేవసివలె

2964 రెక్కలు విరిగిన వక్షివలె ఉన్నాడు

## ల

2965 లంక కాల్చినవాఁడు హనుమంతుఁడు

2966 లంక మేతకు యేటియీతకు సరి

2967 లంకలో పుట్టిన వారెల్లా రాక్షసులే

2968 లంచము పెట్టినదిమాట పుంజము పెట్టినది బట్ట

2969 లంజకు పిల్ల తగలాటం

2670 లంజకొడుకు తండ్రికి తద్దినం పెట్టినట్లు

2971 లంజచెడి యిల్లాలైనది

2972 లంజ పితాళ్ళకుపెట్టి ఆకాశం చూచినట్లు

2973 లంజబిడ్డకు తండ్రియెవకు

2974 లంజలు లేకపోతే గుడేరంజిల్లును ప్రజల మనన్సూ రంజిల్లును

2975 లక్క పాపోసులు తొడుకొని లటలట పోతావుగాని వాకిలి యెవడు నూకుతాడోయి వన్నెకాడ

2976 లక్షణాలుగల బావగారికి రాగిమీసాలు అవలక్షణాలు గల బావగారికి అవీలేవు

2977 లక్ష నక్షత్రాలైనా ఒకచంద్రుడు కాడు

2978 లడాయిఅంటే వెనుకకుపోతాడు అన్నమంటే ముందుకు పోతాడు

2979 లక్షణం చెడితే అవలక్షణం

2980 లడాయి వచ్చినప్పుడా కత్తులు చేసుకోవడం

## లా

2981 లాభము గూబల్లోకి వచ్చినది

2982 లాభములేనిది సెట్టి యేటపడడు

## లి

2983 లింగంమీద యెలుక

## లు

2984 లుచ్ఛాలకు లక్షలుదొరుకును సజ్జనులకు సొక్కానీ దొరకదు

## లే

2985 లేక లేక లోకాయ పుట్టితే లోకాయకన్ను లొట్ట

2986 లేకుండాచూచి పోకుండా రాబట్టు

2987 లేడికి లేచిందే ప్రయాణం

2988 లేనిదానికి పోగా ఉన్నదూడినట్లు

2989 లేనిఉదారికంటె కలిగిన మొండిమేలు

2990 లేనిబావకంటె గుడ్డిబావమేలు

2991 లేవలేని అత్తకు వోవలేనికోడలు

2992 లేస్తే కొరగాను భాయీ

2993 లేనివాడు పుడమిలేనివాఁడు

## లో

2994 లోగుట్టు పెరుమాళ్ళ కెరుక

2995 లోభికి నాలుగందాలనష్టం

2996 లోభికి యిబ్బడివ్యయం

2997 లోభికి రెంటనష్టి

2998 లోకమంతాసంపాదించి ప్రాణంపోగొట్టుకుంటే యేమి లాభం

2999 లోభిని చంపవలెనంటే డబ్బులడిగి తేసరి

3000 లోభిసొమ్ము దొంగలపాలు

3001 లోవి ముయ్యగలగుగాని లోకంముయ్యగలరా

3002 లోపాలులేనిపాలన వంకరలేని కుక్కతోక ఆదర్శ మంత్రాలు

3003 లోనవికారము బైట శృంగారము

3004 లబ్ధుడికి పనినిండా, లుబ్ధుడికి ఖర్చునిండా

## వ

3005 వంకర టింకర కాయలు యేమిటంటే చిన్ననాడమ్మిన చింతకాయలు

3006 వంకలేనమ్మ డొంకపట్టుకు వేళ్ళాడినదట

3007 వంకాయ రుచి కోటనాంజెరుగును, అరటికాయ రుచి రాజెరుగును

3008 వంగతోటలో వానికి కనిగుడ్డి, అకుతోటలోవానికి విని చెవుడు

3009 వంగసములో పుట్టినది పొంగలి పెట్టితే పోతుందా

3010 వంటంతా అయిందిగాని వడ్లు వొక పొలువు యెండ వలసింది

3011 వంటింటి కుందేటిని చంపినట్లు

3012 వండని అన్నం వడకని బట్ట
3013 వండ లేనమ్మకు వప్పాలు మెండు తే లేనయ్యకు తిండి మెండు
3014 వండవే పెండ్లికూతురా అంటే కుండ తీసుకొని నీళ్ళకు వెళ్లుతానందిట
3015 వండిన కుండలో దొరక మెతుకే పట్టి చూడటం
3016 వండుతూవుండగా వాంతి వస్తున్నదంటే వుండి భోజనం చేసి పొమ్మనదట
3017 వంశ మెరిగి వనితను వన్నె యెరిగి పశువును కొనవలెను
3018 వంశ మో వాడాలి తోకో
3019 వగచినట్టూ వుండవలె వాత బెట్టినట్టూ వుండవలె
3020 వగల్ చేసేదెందుకు డబ్బు దొబ్బే టందుకు
3021 వగల మారి వంకాయ శగ లేకనే సగమయింది
3022 వగ్గు కోతికి సివము వచ్చినట్లు
3023 వచ్చిన ఖర్మం వద్దంటే పోతుందా
3024 వచ్చిన దోవనే పోతుంది
3025 వచ్చిన వాడు చచ్చినా పోడు
3026 వచ్చిన వారికి వరమిస్తాను రానివారికి రాయివేస్తాను
3027 వచ్చీ రానీ మాటలు వూరీ వూరని వూరగాయ రుచి
3028 వచ్చు కీడును వాక్కే చెప్పును
2029 వచ్చే కాలం కన్నా వచ్చిన కాలం మేలు
3030 వచ్చేదల్లా రానీ పోయేదెల్లా పోనీ
3031 వచ్చేవారికి స్వాగతం, పోయేవారికి ఆశామాంతం
3032 వట్టింటికి పోచిళ్లు చల్లినట్లు

3033 వట్టి గొడ్డుకు అరపులు మెండు వరపు చేటికి మెరపులు మెండు

3034 వట్టి చెయ్యి మూరవేస్తే యేమి ఫలము

3035 వట్టి నిందలు చెప్పితే గట్టి నిందలు వచ్చును

3036 వట్టిమాటల వల్ల పొట్టలు నిండుతవా

3037 వడ్డించేవాడు తనవాడైతేకడపంక్తిని కూర్చున్నావొక్కటే

3038 వడ్డిఆశ మొదలు చెరచును. గుడ్డిది ఆవైతే కుండలు చెరచును

3039 వడ్లగాదెలో పందికొక్కును పెట్టినట్లు

3040 వడ్లలో కూడా దాగర యెండ వలసింది

3041 వడ్లరాశి వదరబోయినా వానతో సేగి లేదు

3042 వడ్లు గొడ్లు వున్నవానిదే వ్యవసాయం

3043 వడ్లగింజలో బియ్యపుగింజ

3044 వడ్లుమిత్తుం పిచ్చికలాద్దుం

3045 వడ్లు వానకు నపోతేనేమి గడ్డి గాలికిపోతేనేమి

3046 వనవాసం చేయాలేరు వంగివంగి తిరగాలేరు

3047 వన్నెకాని గంజి యీగలపాలు

3048 వన్నెచీర కట్టుకున్న సంభ్రమమేకాని వెరికుక్క కరచిం దెరుగదు

3049 వయసుతప్పినా వయ్యారం తప్పలేదు

3050 వరపుకు మెరపులు వట్టిగొడ్డు కాన్పులు మెండు

3051 వరహాకన్న వడ్డిముద్దు కుమారుడికన్న మనుమడుముద్దు

3052 వరికివాత దొరకుమూత అవుసరం

3053 వరికి వొకవాన వూదకు వొకవాన
3054 వలచివస్తే మేనమామకూతురు వరసకాదన్నట్లు
3055 వసిష్ఠునివాక్కున విశ్వామిత్రుఁడు బ్రహ్మఋషి అనిపించు కోవలె
3056 వస్తావు వస్తావు నాకొరకు వచ్చికూచున్నాడు నీకొరకు-

## వా

3057 వాండ్లుపొక్కటిరాళ్ళ రీతివున్నారు
3058 వాకిలిదాటి వారణాశి యెంతదూరమన్నట్టు
3059 వాగుదాటేదాకా వోడమల్లయ్యా వాగుదాటింతర్వాత బోడిమల్లయ్యా
3060 వాచినమ్మకు పాసినకూడుబెట్టితే మాఅత్త పరమాన్నం బెట్టిందని యిరుగు పొరుగింట చెప్పుకున్నట్లు
3061 వాడమీాదవుండేవరకు వోడమల్లయ్యా దిగగానే బోడి మల్లప్ప
3062 వాడలో నాపోకచక్క సగంవుంది భాయి
3068 వాడవదినకేల వావివర్తనములు
3064 వాడితండ్రి మాతండ్రి సయాం మగవాళ్లు
3065 వాడిపని గూట్లోకి వచ్చింది
3066 వాడిపని తెల్లవారింది
3067 వాడిమాట పిండికీ అవుతుంది పిసుకూ అవుతుంది
3068 వాడిలో నాపోకచెక్క సగంవున్నది భాయీ
3069 వాడాడినది ఆట పాడినది పాట

3070 వాఁడు చెడ్డాడు తాగుబోతు నాకు వొకముంతెడు కల్లు పొయ్యి అన్నాడట

3071 వాఁడు చెప్పింది వసిష్టవాక్యం

3072 వాఁడు వెక్కిరిస్తే నీకెక్కడ తొర్రిపోయినది

3073 వాఁడు పట్టినది చింతకొమ్మగాని ములగకొమ్మగాదు

3074 వానతో సేగి మొగుడితో రాగిలేదు

3075 వానరాకడ ప్రాణంపోకడ తెలియదు

3076 వానలకు మఖకార్తె శ్వానములకు చిత్తకార్తె

3077 వానరంకోడి వాలంవలె

3078 వానలుకురిస్తే వాతలు మానునా బిడ్డలను కంటే రంకులుమానునా

3079 వానలు కురుస్తుంటవి కప్పలు అరుస్తుంటవి

3080 వానలేని వట్టిపిడుగు

3081 వానవుంటే కరువు పెనిమిటివుంటే పేదరికము లేదు

3082 వానికి తెల్లనివి పాలు నల్లనివి నీళ్లు

3083 వానిపని యేకాధ్వర్య మాధుకరం

3084 వానియింట్లో యిలిభిక్షం బలిభిక్షం పుట్టదు

3085 వామాక్షి చెప్పుచున్నది

3086 వాయసమును బాలలోముంచిన హంసయగునా

3087 వారిద్దరికి నిప్పు నీళ్లుగా నున్నది

3088 వాసానికితగ్గ కూసం

3089 వాసిరెడ్డి వెంకటాద్రినాయుఁడు తులాభారం తూగితే కరెడ్ల కామక్క వంకాయలభారం తూగింది

# వి

3090 వింటే భారతం వినవలె తింటేగారెలు తినవలె

3091 వింతలేని ఆవులింత పుట్టదు

3092 విందూమందూ మూడుపూటలు

3093 విందు మర్నాడు మందు

3094 విందులేనికూడు మందు

3095 వికారమువాండు దుకాణము పెట్టితే వచ్చినగిరాకి అట్టే మరలిపోయెనట

3096 విక్రమార్కునివంటి రాజు వుంటే భట్టివంటి మంత్రి వుంటాడు

3097 విగ్రహాపుష్టి నైవేద్యనష్టి

3098 విఘ్నేశ్వరుండి పెండ్లికి వేయివిఘ్నాలు

3099 విడిబడితే గుఱ్ఱం గాడిదతో సమానం

3100 విడువుమంటే పాముకుకోపం కరువుమంటే కప్పకుకోపము

3101 విత్తనం వొకటివేస్తే చెట్టు వేరు మొలచునా

3102 విత్తనాలకు పోయిన రెడ్డి వోడెలెత్తుక వచ్చినాడు

3103 విత్తము కొద్దీ వైభవము, విద్య కొద్దీ వినయము

3104 విత్తుకన్నా క్షేత్రం మెరుగు

3105 విత్తుముందా చెట్టు ముందా

3106 విదియనాడు కవపడని చంద్రుడు తదియనాడు తానె కనుపించుతాండు

3107 విధివస్తే పొదలడ్డమా

3108 వినయము లోకవస్యము, విద్య రాజవశ్యము

3109 వినాయకుడి మీద భక్తా వుండ్రాళ్ళమీద భక్తా
3110 విని రమ్మంటే తిని వచ్చినట్లు
3111 విన్నమ్మ వీపుగాలింది కన్నమ్మ కడుపు కాలింది
3112 విన్నవన్నీ విశ్వసించవద్దు, విశ్వసించిన వన్నీ వెలిబుచ్చవద్దు
3113 విరామము లేని పనికి వూరట లావు
3114 విస్తారి మఱ్ఱిక్రింద నిధివున్నది
3115 విశ్వమేలే నపుంసకుడు అశ్వసిత్తకుండే నాడు
3116 విశాఖ వర్షం దున్నలకు మాదిగలకు, ఆముదాలకు బలము
3117 విశిరినమ్మకు బొక్కినదే కూలి
3118 విశ్వాసం వున్నవాళ్ళకు చత్వారం వుంటుంది
3119 విషపాలపు విత్తు నేపాళపు గింజ
3120 విషపుంజము
3121 విషములో పుట్టిన పుంజుకు విషము ఆహారము
3122 విస్తరి యెత్తమంటే భోంచేసిందెందుకు అన్నట్లు
3123 విస్తరి కొదువా సంసారం కొదువా తీర్చేవారు లేరు
3124 విస్సన్న చెప్పినది వేదం

## వీ

3125 వీసంగల రెడ్డికి విడప ముడవా సరి
3126 వీసం యిచ్చి వాసానికి పొడ్డే వాడు
3127 వీసానికి వాసన్నర అయితే దూలన్నర యెంత

## వ్రా

3128 వ్రారుకోలేక వురిపోసు కున్నట్లు

## వె

3129 వెంట రావద్దంటే యెత్తేకోమని యేడ్చినాడట
3130 వెంట్రుకలుంటే యే కొప్పయినా పెట్టవచ్చు
3131 వెట్టికి కనివెలుగులో పారవేశారా
3132 వెట్టికిపుట్టినబిడ్డ నెత్తికిలేక యేడ్చిందిట
3133 వెట్టిగదరా పోలా అంటే యేడవకతప్పదే అయ్యా అన్నాడట
3134 వెతచెప్పబోతే కథచెప్పినట్లు
3135 వున్న శాంతం వ్రాద్చుకపోయిందిగాని కోపమేలేదు
3136 వెదుకబోయినతీగె కాళ్ళకు తగిలినట్లు
3137 వెధవకు దణ్ణంపెట్టితే నన్నుబోలె నూరేండ్లు బ్రతక మన్నదట
3138 వెధవముండా వేరుండుమన్నట్లు
3139 వెనకకువెళ్లితే తన్ను ముందుకువస్తే పోటు
3140 వెనకచింతించుట వెర్రితనము
3141 వెనకాముందూ చూచిమాట్లాడు
3142 వెన్న దగ్గరుంచుకొని నేతికి తడువులాడినట్లు
3143 వెన్నపుచ్చుకొని వేసినవారిని రాయిపుచ్చుకొనివేతురా
3144 వెన్నపెడితే మింగలేడు వేలుపెట్టితే కొరకలేడు
3145 వెన్నలో వెంట్రుకతీసినట్లు

3146 వెయ్యిఆవులు గలవానికి ఒకటి తన్నుకొని పోతేయేమి

3147 వెయ్యికాళ్ళ జెర్రి

3148 వెయ్యిపుట్ల వడ్లకు ఒక్క చిలకపురుగుచాలు

3149 వెయ్యిరూపాయిలుకావలెనా వెధవకోబుట్టువుకావలెనా

3150 వెయ్యివరహాలుపెట్టి యేనుగును కొనుక్కొని అరవీశెడు అంకుశానకు పాలుమాలనా

3151 వెర్రిముండ వేడుకచూడబోతే వెతకనిద్దరు యేడ్వనిద్దరు

3152 వెర్రిమొద్దులకేల వేదశాస్త్రిలు

3153 వెర్రివాడిచేతి రాయి

3154 వెర్రివాడిపెండ్లాము వాడవదిన

3155 వెర్రివానివిందు పెట్టేవరకు నిశ్చయంలేదు

3156 వెర్రి వెయ్యివిధాలు పైత్యం పదివేలవిధాలు

3157 వెలగల జీవరత్నం వొక్కటేచాలు

3158 వెలమవారిపెండ్లికొడుకు నూరడగనేరడు వున్నదంతా వూడ్చిపెట్టి

3159 వెలలేని మాణిక్యం

3160 వెలసులభం ఫలమధికం

3161 వెలిపొలమును వెధవపిల్లను విడువరాదు

3162 వెలుగునీడ గ్రామంతోడు

3163 వెల్లకిలా పరుండి వుమ్మువూస్తే ముఖానపడుతుంది

3164 వెల్లకిలావేసి పొడిస్తే వొక్కదెబ్బకే చస్తుంది సన్యాసులమైన మేమెందుకు చెప్పాలె

3165 వెల్లటూరాకులో యెద్దును పరుచూరాకులో పడుచును యివ్వరాదు

3166 వెళ్ళిపొమ్మంటే చూరుపట్టుకొని వేళ్లాడినట్లు

# వే

3167 వేటుకు వేటు మాటకుమాట వుండవలెను
3168 వేడుకకు వెలలేదు
3169 వేడినీళ్ళకు చన్నీళ్ళు చనీళ్ళకు వేడినీళ్లు
3170 వేణ్ణీళ్ళ కోర్వలేనమ్మ సహాగమనం చేస్తానన్నదట
3171 వేణ్ణీళ్ళకు వేసంగికి యెంతచలవో నీకూనాకూ అంతచలవ
3172 వేణ్ణీళ్ళపోస్తే యిండ్లుకాలునా
3273 వేప చాలాకాస్తె మశూచికములు మెండు
3174 వేపపిండి యెరువుకు సమానము
3175 వేగుతవ్వి వేడినీళ్లు పోసినట్లు. వేలంవెర్రి
3176 వేలుమీద గోరుమొలిచింది వేరుపోదాంరారా వెర్రి మొగుడా
3177 వేలుకు వేలెడము
3178 వేలుకోసుకున్నా సున్నంపెట్టడు
3179 వేళ్లతో వెంపలి కాయలతో కానుగలు వేస్తే పండును
3180 వేలుచూపి ఉత్తరదనిపించు కున్నట్లు
3181 వేలువంకబెట్టింది వెన్నయినారాదు
3182 వేసిందే వాకగంతు విరిగిందే కాలు
3183 వేసినట్లే వేస్తే వెర్రివాడైనా గెలుస్తాడు
3184 వేసిన వెదుళ్ళల్లారా కాలినయిండ్లకు పొండి
3185 వేశ్యామోహం
3186 వేపాలమారికి వేవిళ్ళువస్తే వున్నచోటు కదలనన్నదట

3187 వేషాలెల్లా గోసాలకే

3188 వేస్తివిరా కన్నం అంటే చేస్తివే కాపురం అన్నట్టు

## వై

3189 వైదికునిచేతి విడియంబు వనితబ్రతుకు

3190 వైద్యం నేరనివాఁడూ, వానకు తడియనివాఁడూ, రాగం తీయనివాఁడూ లేఁడు

3191 వైద్యుడా నిన్ను నీవే స్వస్థపరచుకో

3192 వైద్యుఁడా నీ సంచిలో వేడినీళ్ళున్నవా!

3193 వైరికిగాని వడ్లు మెదగవు

3194 వైద్యుని పేరు చెప్పితే రోగములు పోవునా

3195 వేమగాని అడుగులు వేట కొస్తయ్యా

3196 వ్యాధికి మందుగాని విధికి మందుందా

3197 వ్యాసప్రోక్తమా పరాశరప్రోక్తమా

3198 వ్రతంచెడ్డా సుఖం దక్కాలి

3199 వ్రాత కరణం

3200 వ్రాతగదే కూతురా అంటే కోతి మొగుఁడే అమ్మా అందిట

3201 వ్రాయుగా వ్రాయుగా కరణం దగ్గగా దగ్గగా మరణం

3202 వ్రాతరాజ్యమేమనుంటే గ్రహచారం గాడిదల మేపమనున్నదట

3203 వ్రాసేవాణ్ణి, కోసేవాణ్ణి, గీసేవాణ్ణి నమ్మరాదు

3204 వైదికవుపిల్లి వ్రతిపలక వేఅంటే వ్రాముఅందిట

3205 వాముపోచ పట్టేచోటేవుంటె ఇంకోభక్ష్యమే పట్టింతు నన్నట్లు
3206 విత్తముకొద్దీ విభవము విద్యకొద్ది వినయము
3207 వేషగాని అడుగులు వేట్లాటకు పనికివచ్చునా

## శ

3208 శంఖంలో పోస్తేగాని తీర్థంకాదు
3209 శంఖులో పోస్తే తీర్థము పెంకలో పోస్తే నీళ్లు
3210 శతడబ్బు సహస్రడబ్బు
3211 శనగలు తిని చేయి కడుకున్నట్లు
3212 శనివారపు వాన శనివారమే పోతుంది
3213 శని విరగడ పని వొబ్బిడి
3214 శరణార్థిని లింగప్పా అంటే కందులు మూడు మాడ లన్నాడట, చిన్నా పెద్దా బాగున్నారా అంటే పప్పు లక్కవలె వుడుకుతుం దన్నాడట
3215 శల్య సారథ్యం
3216 శవానికి చేసిన అలంకారం

## శా

3217 శాస్త్రుల్ల వారింట బుట్టి, సోమయాజుల వారింట జొచ్చి లవణమంటె దూడ రేణువని యెరగనా

## శి

3218 శింగన్న అద్దంకి పోనూపోయి రానూ వచ్చాఁడు
3219 శింగినాదం జీలకఱ్ఱ
3220 శింగి బిడ్డను కంటే శింగఁడు కారం తిన్నట్టు
3221 శిగ్గు అనగా తోటకూర వంటిది
3222 శిగ్గు చెడ్డా బొజ్జ పెడితే చాలు
3223 శిగ్గులచేటు పెద్దల పెండ్లి
3224 శిగ్గులేని ముఖానకు నవ్వే అలంకారం
3225 శితకంఠ వాచస్పతి క్రేంకారం
3226 శిరకొద్దీ చిన్నెలు మగని కొద్దీ వన్నెలు
3227 శిరిపోయినా చిన్నెలు పోలేదు
3228 శిలాభోగం, స్థలాభోగం, నరభోగం కానరావు
3229 శిలా శాసనం ఫలా పాదకం
3230 శివరాత్రి జీడిపిండెలు, ఉగాదికి వూరగాయ
3231 శివరాత్రికి శివ శివా అని చలిపోతుంది
3232 శివునాజ్ఞ లేక చీమైనాకుట్టదు

## శు

3233 శుభం పలకరా పెండ్లికొడకా అంటే పెండ్లి కూతురు ముండ యెక్కడున్న దన్నాడట
3234 శుభాలు ముంచి దీపాలు ఆర్పేవాఁడు

3235 శుభం పలకరా పెండ్లికొడకా అంటే యెవడి ఆలితాడు తెగితే నాకేమి నాకు వేసే పిండాకూడు నాకువేస్తే అవి తిని రేణికుండలకాడ చచ్చినట్టే తొంగుంటాను అన్నాడట

3236 శుష్క ప్రియాలు శూన్యహస్తాలు

## శె

3237 శెట్టిశృంగారించేలోగా పట్నం కొల్లబోయింది

3238 శెట్టి శేరులింగం అరవీసెడు

3239 శనగలుతింటూ వులవలనిచెప్పి పత్తివిత్తులు చేతిలో పెట్టినట్లు

## శే

3240 శేరుకు సవాసేరు

3241 శేకుభాయీకి గోకులాష్టమి వొకటా

3242 శేరు దొరకు మణుగు బంటుకు

3243 శొంఠిలేని కషాయం లేదు

3244 శ్మశానమునకు పోయినశవము తిరుగునా

3245 శ్రీరామ రక్ష

3246 శ్వాసవుండేవరకు ఆశవుంటుంది

3247 షండుని కేలరా పత్నీ ధారణ

3248 శేరునల్లి నెత్తురులో శెండులాలు లాలు కలుపుకిరకిర కలిపి మర్దనచేసి పుచ్చుకొన్నట్లు

3249 శంఖుభాయీకి గోకులాష్టమి వొకటా

# స

3250 సంగీతానికి చింతకాయలు రాలునా

3251 సంజయ రాయబారం

3252 సంతకుదొంగనైతే చీళ్లు యెక్కడఅమ్ముకోను

3253 సంతపాకతొత్తు సన్యాసినెరుగునా

3254 సంతమెరుగు సానిమెరుగు

3255 సంతలోకొట్టితే సాక్షులెవరు

3256 సంతోషం సగంబలం

3257 సంపన్నగృహస్థువస్తున్నాడు తప్పేలాలు ముంతలూతీసి యింట్లో వెయ్యండి

3258 సంధ్యావందనంచేస్తే పుణ్యంలేదుగాని చెయ్యకపోతేపావం

3259 సంబరపు చలిగాలికి యెదురువాకిలి

3260 సంసారంగుట్టు వ్యాధిరట్టు

3261 సంసారి తిరిగిచెడును సన్యాసి తిరగక చెడును

3262 సంసారిబీద భూమిబీద

3263 సకల గుణాభిరాముడు

3264 సత్యమునావద్ద చాలావున్నది చెప్పాలుతేరా మగడా నిప్పులో దూకుతాను

3265 సత్యములు పొత్తుగుకుచునా బాసలు కలిసివచ్చునా

3266 సత్యహరిశ్చంద్రుడయ్యా

3267 సభలో నమస్కారం

3268 సభామధ్య సాలెచాకలి పండితులమధ్య పాగదాసరి

3269 సభా అంటే ఆరు నెలలు

3270 సన్ననూలు వడుకుతున్నాడు

3271 సన్యాసం చివరకష్టం, సంసారం మధ్యకష్టం

3272 సన్యాసి పెండ్లికి జుట్టుకాడినుంచి యెరువే

3273 సమయానికి లేనిబాకా చచ్చిన వెనకటికా

3274 సమ్ముఖానికివచ్చి రాయబారమా

3275 సముద్ర మీదవచ్చును గాని సంసారమీదరాదు

3276 సముద్రానికి చెల్లెలికట్ట హద్దు

3277 సముద్రానికి ఏతము వేసినట్లు

3278 సరసము విరసముకొరకే

3279 సర్వాంకష ప్రజ్ఞగలవాడు

3280 సముద్రపుఅలలు నిలిచేదెప్పుడు స్నానమాడేదెప్పుడు

3281 సత్తెరాజవారింటికి నీవెక్కడితో త్తవే

3282 సవరణ సంతకుపోతే ఏకులబుట్ట ఎదురుగావచ్చినదట

3383 స్థూలమకనుగుడ్డు సూక్ష్మము కనుపాప

3284 సంధ్యావందన హృదయపాఠ వాయుస్తుతి పుస్తకపాఠ

3285 సత్రపు కూటికి సర్కారు శలవెందుకు

## సా

3286 సాకులు చెప్పినవానికి కాసుగాని యిల్లు కప్పిన వానికి దుగ్గాని

3287 సాక్షి కాళ్ళు పట్టుకునేకన్న వాది కాళ్ళు పట్టుట మేలు

3288 సాగితే విధవపాలె జారితే వడపాలె

3289 సాతానికి జంగానికీ సంధి కుదురుతుంది

3290 సాతానిజుట్టుకు సన్యాసి జంద్యానికి ముడిపెట్టు

3291 సాతాని పీకులాట

3292 సామజము చెరుకు మేస్తే దోమలు యెన్నైనా తోల గలవా

3293 సాయిబుకు యెంతదౌలతు వచ్చినా బీబీకి కుట్టుపోగులే

3294 సాయిబూ చిక్కిపోయినా వేమంటే యింకా చిక్కుతాం, మరీ చిక్కుతాం, మనసువస్తే చచ్చిపోతాం నీకేమన్నాడట.

3295 సాలెకు జంగానికి సంధికుదరదు

3296 సాలె జాంద్ర సభామధ్యే సాతానిః పండితోత్తమః వల్లీవన సమూహేషు జోరీః కోకిలాయతే

3297 సాలెసభకు సాతాని పెద్ద, వుల్లివనానికి జోరీగ కోకిల

## సి

3298 సింహము యేనుగును చంపునేగాని చచ్చిన కుక్కను తినునా

3299 సిగ్గు చిన్ననాడేపోయింది ముత్తెమంతుంటే ముహూర్తంనాడే పోయింది

3300 సిగ్గులేని అత్తకు మోర్తోపల్లుడు అన్నట్లు

3301 సిద్దన్నా కవులూరు అన్నట్లు

3302 సిలార్ ! పిల్లలు నేను తయార్

## సీ

3303 సీతకు వ్రాసినది సీమకు వ్రాయవలెనా
3304 సీతపుట్టుక లంకచేటుకే

## సు

3305 సుకుమారి దేహానికి మెత్తటి చెప్పులు
3306 సుఖము కష్టము నకే
3307 సుఖవాసి దేహము మెత్తని చెప్పుతో కొట్టవలెను
3308 సుగ్రీవాజ్ఞ
3309 సుత్తెయుండా కారుముండా
3310 సున్నంపుట్టని వూళ్ళో అన్నం పుట్టునా
2311 సున్నంలోవున్నది సూక్ష్మం సూక్ష్మంలోవున్నది మోక్షం
3312 సుపుత్రా కొంప చెరపకురా
3313 సుబ్బి అంటే గోకంటి పోటు
3314 సర్పసంతానమా ! గో సంతానమా

## సూ

3315 సూదికిగాను సోదికిగాను పోతే పాతరంకులు బైలు పడ్డాయి
3316 సూదిగొంతు బానకడుపు
3317 సూదివలెవచ్చి దబ్బనంవలె తేలినట్లు
3318 సూటేటివాణ్ణి, సుత్తేటువాణ్ణి, కండేటువాణ్ణి నమ్మరాదు

3319 సూటిగలబంటు రోటివద్ద మాటుపెట్టెనట
3320 సూరన్న సుఖవాసి, పేరన్న పెద్దవాఁడు అయ్యకెత్తరా
కోళ్ళ గంప
3321 సూర్యోదయాన కూచ్చుండి శుక్రోదయాన లేచినట్లు
3322 సూర్యోదయాన మాంగల్యధారణ సుక్రోదయాన
మాంగల్య విసర్జన

## సై

3323 సైంధవుడడ్డ పడ్డట్లు
3324 సైలేనివాఁడు చెయ్యినాకినట్లు
3325 సై సారములేనివాఁడు సంచకాఁకి పోతే ముసలినక్క
లన్నీ గుసగుస లాడెనట

## సొ

3326 సొగసుకు సోమవారం పోతే మగడు యాయువారం
పోయినాడట
3327 సొమ్ముపోయి దిమ్మపట్టినది
3328 సొమ్మొమిశాశ్వతం మనిషేమి పావనం
3329 సోకులాడి జొన్న చేను కోసులాడి నక్కలాడి పిస్కల్లు
బుక్కలాడి
3330 సోమార్లకు స్వయంపాకం చేసిపెట్టి పందలకు వక్కవేసి
నట్లు
3331 స్తనకల్య పరీక్ష

## స

3332 స్వకార్య దురంధరుఁడు స్వామి కార్యవంచకుఁడు

3333 స్వపక్ష పరపక్ష నిర్ధూమ ధాముఁడు

3334 స్వప్నదృష్ట సౌధములు జాగ్రత్తులో యెక్కవచ్చునా

3335 సాములు కాని స్వాములకు వచ్చెగడ్డి ప్రసాదమూ యె

3336 స్వతంత్రము స్వర్గలోకము పరతంత్రము ప్రాణసంకటము

3337 స్వర్గానికి బెత్తెడేడం

3338 స్వర్గానికి పోయినా వడేకులు తప్పవు

3339 స్వర్గారోహణపర్వం చదువుకున్నాఁడు

## స్వా

3340 స్థాన బలిమిగాని తన బలిమిగాదు

3341 స్వాతి కొంగలమీదికి సాళువం పోయినట్లు

3342 స్వాతివానకు ముత్యపుచిప్ప లెదురుచూచినట్లు

3343 స్వాతి వానకురిస్తే భీతి కలుగును

## హ

3344 హరిశ్చంద్రుఁడి నోట అబద్ధము నానోట నిజమురాదు

3345 హరిశ్చంద్రుని లెంపకాయకొట్టి పుట్టినాఁడు

3346 హాస్యగాణ్ణి తేలుకుట్టినట్లు

3347 హనుమంతు నెదుట కుప్పిగంతులా